


ESTD: 1999 www.voodayam.com

# వుదయం

ఆదిలాబాద్ | 20-04-2026 సోమవారం | సంపుటి : 13 | సంచిక : 334 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal Follow us on




# బాణా సంచా పేలుడు : 18 మంది బలి

## తమిళనాడులో ఘోర విషాదం

**ఆదివారం మధ్నాహ్నం విరుధ్‌నగర్ జిల్లా కట్టనార్**

**పట్టిలోని బాణా సంచా పరిశ్రమలో సంభవించిన ప్రమాదం**

**పెక్కుమందికి గాయాలు, ఘటన సమయంలో ఫ్యాక్టరీలో 50 మంది**



**వుదయం డెస్క్, ఏప్రిల్ 19 :** తమిళనాడులో ఆదివారం మధ్యాహ్నం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. విరుద్‌నగర్ జిల్లా కట్టనార్‌పట్టి గ్రామంలో ఉన్న ఓ బాణసంచా పరిశ్రమలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా పలువురు గాయపడినట్లు తెలిసింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి పరిశ్రమ ధ్వంసం కాగా, పరిసర ప్రాంతాలు కంపించినట్లు సమాచారం. వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వచకరపట్టి పోలీసుల ప్రకారం, మరణించినవారిని, గాయపడ్డ వారిని ఇంకా గుర్తించవలసి ఉంది. గాయపడిన వారిని విరుధ్ నగర్ మెడికల్ కాలేజీకి తరలించారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఈ ఘటన జరిగిన సమయంలో సుమారు 50మంది కార్మికులు ఈ ప్రాంగణంలో ఉన్నారని పోలీసులు తెలిపారు. కాగా, ఒక రసాయన చర్య కారణంగా ఈ పేలుడు సంభవించిందని భావిస్తున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ట్రంప్ ఊగిసలాట

**నేడు మళ్లీ పాక్‌లో చర్చలు జరుగనున్నట్టు ప్రకటన**



**వుదయం డెస్క్, ఏప్రిల్ 19 :** పశ్చిమాసియా యుద్ధంలో ప్రతిష్టంభన నడుమ యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం నాడు ఒకే వాక్యంలో విరుద్ధ స్వరాలను పలికించారు. ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి ఒక్క వంతెనను కూల్చివేస్తామని బెదిరిస్తూనే, సోమవారం పాకిస్తాన్‌లో జరిగే రెండో విడత చర్చలకు చాలా న్యా యమైన, సహేతుకమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నానన్నారు. హోర్ముజ్ జల సంధిలో బుల్లెట్లను పేల్చడానికి శనివారం ఇరాన్ నిర్ణయించు కుంది. ఇది కాల్పుల వ్యతిరేక ఒప్పందాన్ని పూర్తి ఉల్లంఘన. అందులో అనేక బుల్లెట్లను యునైటెడ్ కింగ్డమ్ నుంచి వస్తున్న ఒక సరుకు రవాణా నౌక, మరొక ఫ్రెంచి నౌకలపై ఉపయోగించార న్నారు. అది మంచిది కాదు, కదూ?" అని ట్రంప్ సామాజిక వేదిక ట్రూత్ సోషల్‌పై పోస్ట్ చేశారు. నా ప్రతినిధులు పాకిస్తాన్‌లోని ఇస్లామా బాద్‌కు వెళ్తున్నారు. చర్చల కోసం వారు రేపు సాయంత్రం అక్కడ ఉంటారు, అనే వాక్యం ఉంది.

మిగతా 2లో

**భారత నౌకల మీద దాడిపై**

# ఇరాన్‌కు హెచ్చరిక

**వుదయం డెస్క్, ఏప్రిల్ 19 :** రెండు భారతీయ ముడి చమురు నౌకలపై ఇరాన్ నౌకాదళం జరిపిన కాల్పులలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు ఆదివారం ధృవీకరించారు. అయితే, ఈ ఘటనలో ఆ నౌకల్లోని ఒక క్యాబిన్ అద్దం పగిలిపోయిందని వారు తెలిపారు; అంతే కాక, ఇటువంటి చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని భారత అధికారులు టెహ్రాన్‌కు స్పష్టం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి, భారతదేశంలోని ఇరాన్ దౌత్య కార్యాలయం, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) వైఖరుల మధ్య తీవ్ర వ్యత్యాసాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌లతో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో, హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే అన్ని నౌకలపైనా సుంకం విధించాలని ఐఆర్‌జిసి భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలి పాయి. అయితే, ఇటువంటి డిమాం డ్లకు తలొగ్గడానికి భారత అధికారులు ఏమాత్రం సుముఖంగా లేరు. భారతదేశం నుండి ఆశ్రయం పొందిన ఇరాన్

మిగతా 2లో

# సైబర్+బ్యాంకర్

**బ్యాంకు అధికారుల అండతో రూ. 150 కోట్ల సైబర్ మోసాలు • 9 రాష్ట్రాల్లో 52 మంది అరెస్టు హైదరాబాద్ పోలీస్ ఆక్టోపస్ 2.0 ఆపరేషన్**



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ సైబర్ మోసాల నెట్వర్కు హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్-2.0' పేరుతో నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్లో మొత్తం 9 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి, బ్యాంకు అధికారులు సహా 52 మంది నిందితులను అరెస్టు చేశారు. పెట్టుబడి స్కాములు, ట్రేడింగ్ మోసాలు, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో అమాయకులను బెదిరించి భారీగా సొమ్ము దోచుకుంటున్న ముఠాలకు అండగా నిలుస్తున్న బ్యాంకు అధికారులే లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగింది. నిందితుల్లో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు. సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కైన కొందరు బ్యాంకు అధికారులు. వారి కోసం అక్రమంగా బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్స్) తెరిచి ఇస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు, ఏసీపీ ఆర్.జి. శివ మారుతి నేతృత్వంలో 16 ప్రత్యేక బృందాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నాయి. మొత్తం 7 రోజుల పాటు తొమ్మిది రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి నెట్వర్కు ఛేదించాయి. ఫిబ్రవరి లో నిర్వహించిన 'ఆపరేషన్ అక్టోపస్-1లో 16 రాష్ట్రాల నుంచి 117 మందిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ ఆపరేషన్లో వెలుగు చూసిన అంశాల ఆధారంగా ఇప్పుడు రెండో విడతగా 'ఆపరేషన్ అక్టోపస్-2' చేపట్టారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ జరిపిన లోతైన దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. బాధితుల సొమ్మును దారి మళ్లించేందుకు నేరగాళ్లు ఏకంగా 350 బ్యాంకు ఖాతాలను వినియోగించారు. ఈ ఖాతాలకు దేశవ్యాప్తంగా నమోదైన సుమారు 850 సైబర్ కేసులతో సంబంధం ఉంది. వీటి ద్వారా దాదాపు రూ.150 కోట్ల మేర మోసాలు దర్యాప్తులో తేలింది. బ్యాంకు అధికారులు మోసగాళ్లతో చేతులు కలిపి నిబంధనలకు విరుద్ధంగా ఖాతాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని**

# విద్యార్థులతో ప్రమాణం

**• విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించండి**

**• సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచన**



**హైదరాబాద్, ఏప్రిల్19 (వుదయం ప్రతినిధి) :** విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సీఎం రేవంత్ రెడ్డి కు సూచించారు. అందుకోసం విద్యార్థులతో ప్రమాణం చేయించేలా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణపత్రం తీసుకోవాలన్నారు. గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉదయం లోక్ భవన్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఫైల్ గురించి చర్చించినట్లు సమాచారం. రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. చట్టసభ సభ్యుడు కాని వ్యక్తి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే ఆరు నెలల లోపు అసెంబ్లీ లేదా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈ నెల 30వ తేదీతో ఆరు నెలల గడువు ముగియనుంది. ప్రస్తుతం మరో పది రోజుల్లోపు ఆయన ఎమ్మెల్సీగా నియమితులు కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.

మిగతా 2లో

**భవన నిర్మాణ**

# కార్మికులకూ పెన్షన్లు

**ప్రతి జిల్లాలో కార్మిక భవనాలు**

**త్వరలోనే 'లేబర్ బోర్డు'**

**పునరుద్ధరణ : మంత్రి వివేక్**

**సిద్ధిపేట, ఏప్రిల్19 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో త్వరలోనే 'లేబర్ బోర్డు'ను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ ప్రకటించారు, లేబర్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, ప్రమాద బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఆదివారం సిద్దిపేట డీసీసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో ఆయన హామీలు ఇచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మికుల చిరకాల వాంఛ పెన్షన్ల అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీరికి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలో కార్మిక సంఘాల కోసం ప్రత్యేక సంఘ భవనాలను నిర్మిస్తామని వెల్లడించారు.

మిగతా 2లో

# ఐదు రోజులు జాగ్రత్త

**• పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు,**

**• ఈదురు గాలులతో వర్షాలు,**

**• గంటకు 40 కిలో మీటర్ల వేగంతో గాలులు**

**• జన జీవనాన్ని అస్తవ్యస్తం చేసే ప్రమాదం : వాతావరణ శాఖ హెచ్చరిక**



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఎఎంస్) :** భానుడి భగభగలు, అకాల వర్షాలతో రాష్ట్ర ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీంతో రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రస్తుతం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. సాయంత్రం వాతావరణం పూర్తిగా చల్లబడి, ఒక్కసారిగా ఈదురుగాలులు, వడగళ్ల వానలు ముంచెత్తుతున్నాయి. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే గాలులు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్ అలెర్ట్' జారీ చేశారు. కొమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు 'ఎల్లో అలెర్ట్' జారీ చేశారు.

**మరోవైపు ఎండల తీవ్రత**

వర్ష సూచన ఉన్నప్పటికీ, పగటిపూట ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జోగులాంబ గద్వాల్,

మిగతా 2లో

# బిజెపిని ఎన్నుకోండి

**పశ్చిమ బెంగాల్ ప్రజలను కోరిన ప్రధాని మోడీ**



**కోల్‌కతా, ఫిబ్రవరి 19 (వుదయం) :** కొద్ది రోజులలోనే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం నాడు బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఓటర్లకు నేరుగా విజ్ఞప్తి చేశారు. రైతులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే 'డబుల్-ఇంజిన్' పరిపాలనను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు తమ ఉత్పత్తులకు సరసమైన ధరలు పొందేలా చర్యలు తీసుకుంటామని, అధికార టీఎంసీ దళారులను కూడా బెంగాల్ మార్కెట్ల నుండి తరిమివేస్తామని ఆయన అన్నారు. మేదినీపూర్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ చర్యలకు జవాబుదారీతనం ఉంటుందని ప్రధాన్నమంత్రి హామీ ఇచ్చారు. అలాగే బీజేపీ ముఖ్యమంత్రి నాయకత్వంలో అభివృద్ధి, భద్రతతో కూడిన భవిష్యత్తును ఆయన వివరించారు. తమ ప్రభుత్వం కింద రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమ చేస్తామని హామీ ఇస్తూ, వ్యవసాయ మార్కెట్లలో మధ్యవర్తులను తొలగిస్తామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇక్కడ బీజేపీని ముఖ్యమంత్రిని చేయండి, అప్పుడు ప్రధాని, ముఖ్యమంత్రి కలిసి కిసాన్ సమ్మాన్ నిధి నుంచి రూ.9,000 ప్రతి రైతు ఖాతాలో నేరుగా జమ చేస్తారు. టీఎంసీ బ్రోకర్లను కూడా బెంగాల్ మార్కెట్ల నుంచి తరిమివేస్తాం, తద్వారా రైతులు తమ ఉత్పత్తులకు సరసమైన ధరలు పొందగలరు. ఇది మోడీ హామీ, అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ బీజేపీ ప్రభుత్వం పౌరులందరి కోసం పనిచేస్తుందని, ముఖ్యంగా అవినీతికి బాధ్యులైన వారిని లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం అందరి సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందని మీకు హామీ ఇవ్వడానికి వచ్చాను. కానీ అది అణచివేతదారులను,

మిగతా 2లో

# ఖమేనీ అంత్యక్రియల్లో జాప్యం



**వుదయం డెస్క్, ఏప్రిల్ 19 :** యుఎస్, ఇజ్రాయెల్ ఉమ్మడి ఆపరేషన్‌లో అయాతుల్లా అలీ ఖమేనీని హతం చేసి నెల దాటిపోతున్నప్పటికీ, తమ సుప్రీం నాయకుడిని ఇరాన్ అధికారులు ఇంకా ఖననం చేయలేదు. ఈ 86 ఏళ్ల నాయకుడి హత్య మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలను మరింత పెంచింది.

**ఖననంలో జాప్యానికి కారణమేమిటి?**

న్యూయార్క్ పోస్ట్‌లో ప్రచురితమైన వార్తల ప్రకారం, భద్రతాపరమైన ఆందోళనలు, అశాంతి భయం కారణంగా ఖననం ఆలస్యమైంది. ఆయన హత్యకు గురైన రోజు నుండి, ఖననం కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడటం వల్ల కలిగే ప్రమాదాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుంటున్నందున, అలీ ఖమేనీ పార్థివ దేహాన్ని ఇంకా ఖననం చేయలేదు. 1989లో ఆయనకు ముందున్న ఆయతుల్లా రుహోల్లా ఖమేనీ మరణించినప్పుడు, ఆయన అంత్యక్రియలకు టెహ్రాన్ వీధులలో లక్షలాది మంది ప్రజలు గుమిగూడారు. కాగా, ప్రాంతంలోని అస్థిరత,

మిగతా 2లో

## అబద్ధాల పునాదులపై రేవంత్ పాలన

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఎఎంస్) :** అబద్ధాలు, మోసాలనే నమ్ముకున్న సీఎం రేవంత్ రెడ్డి 'అభినవ గోబెల్స్' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. అబద్ధాలు, మోసాలు చేసే వారినే ప్రజలు నమ్ముతారని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి.. ఆ అబద్ధాల పునాదులపైనే ముఖ్య మంత్రి అయ్యారని విమర్శించారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని

మిగతా 2లో









## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం పంపిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంతో పాటు అజారుద్దీన్ పేరు ఉన్నప్పటికీ.. గవర్నర్ ఆ ఫైల్‌పై ఇంకా తుది నిర్ణయం తీసుకోకపోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 30 లోపు గవర్నర్ ఆమోద ముద్ర వేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయితేనే అజారుద్దీన్ మంత్రిగా కొనసాగే అవకాశం ఉంటుంది. పది రోజుల గడువు మాత్రమే మిగిలి ఉండటంతో ఈ లోపు సాంకేతిక ఇబ్బందులను తొలగించి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం గవర్నర్‌ను కోరినట్లు తెలుస్తోంది. గవర్నర్ సానుకూలంగా స్పందిస్తేనే అజారుద్దీన్ పదవి సురక్షితంగా ఉంటుంది, లేనిపక్షంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి ఉంటుంది.

*2023 ఎన్నికల్లో అజారొద్దీన్ ఓటమి*

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అజారుద్దీన్ ఓడిపోయారు. అయితే ఆ తర్వాత 2025లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటంతో పాటు అజారుద్దీన్‌ను మంత్రివర్గం లోకి తీసుకుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గణనీయంగా ఉన్న ముస్లిం మైనారిటీ ఓటర్లను ఆకర్షించడానికి, పార్టీ పట్టును బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేశారు. అయితే ఆ ఫైల్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో భేటీ కావటం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం తో పాటు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గవర్నర్ ను కలిశారు.

## ఐదు రోజులు జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి

కామారెడ్డి, కరీంనగర్, కొమరం భీమ్, మహబూబ్ నగర్, మంచిర్యాల, మెదక్, నాగర్ కర్నూల్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో అధిక ఎండలు ఉండే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎండ తీవ్రత దృష్ట్యా కూడా ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.

**ప్రజలకు సూచనలు:** ఈదురుగాలులు వీస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదు. రైతులు తమ పంట ఉత్పత్తులను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్నం పూట అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడం ఉత్తమం. మారిన ఈ వాతావరణ పరిస్థితుల వల్ల అటు ఉక్కపోత, ఇటు అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## బాణా సంచా పేలుడు : 18 మంది బలి

మొదటి పేజీ తరువాయి

సహాయక చర్యలను ముమ్మరం చేయాలని మంత్రులు, అధికారులను ఆదేశించారు. ఇదిలాఉంటే, విరుద్‌నగర్ జిల్లాలోనే సత్తూర్‌లో ఓ బాణసంచా ఫ్యాక్టరీలో వారం క్రితం భారీ పేలుడు సంభవించింది. ఆ ఘటనలో ఓ కార్మికుడు మరణించగా, తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

## కేటీఆర్ కు అహంకారం ఎక్కువ

*జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్*

**జగిత్యాల, ఏప్రిల్19 (వుదయం ప్రతినిధి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అహంకారం, అక్రమ సంపాదన ఎక్కువని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విమర్శించారు.కేటీఆర్ ఫామ్‌హౌస్‌కు తాను ఏనాడూ పోలేదన్న ఎమ్మెల్యే.. ఆయన కంటే తాను ఎందులోనూ తక్కువ కాదని తేల్చి చెప్పారు. ఆదివారం జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన బ్రీడ్ కాదని.. ఆయన ఇంతకీ ఏ బ్రీడ్ అని ప్రశ్నించారు. క్రాస్ ఓటింగ్ చేయించిన ఆయనది క్రాస్ బ్రీడ్ అని ఎద్దేవా చేశారు. తాను రాజకీయ వ్యభిచారి అయితే.. నువ్వు వ్యభిచార కొంప నడిపావా..? అని సెటైర్లు గుప్పించారు. వైసీపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నుంచి పలువురు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని.. ఆయనదా క్రాస్ బ్రీడ్....? తమదా..? అని నిలదీశారు. కేటీఆర్ నీ అహంకారం, అక్రమ సంపాదన తన ముందు పని చేయవని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హెచ్చరించారు.

## సీఎం రేవంత్ పై చీటింగ్ కేసు పెట్టాలి

**గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం**

**ఏప్రిల్ 17ను భారత మహిళా లోకానికి ఒక 'బ్లాక్ డే'**

**మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో రాహుల్ గాంధీ**

**మహిళలను మోసం చేశారు : కేంద్ర మంత్రి శోభా కరంద్లా**

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** అమలుకు సాధ్యం కాని హామీలతో అధికారంలో వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే డిమాండ్ చేశారు. తెలంగాణను రేవంత్ రెడ్డి 'పిక్ పాకెట్' చేశారని, ఆయన ఒక 'పిక్ పాకెటర్' అని విమర్శించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందన్న ఆమె...ఉచిత బస్సు హామీలు 20 శాతం కూడా నెరవేరలేదన్నారు..ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. తెలంగాణలో మహిళలకు ఇస్తానన్న రూ. 2,500, విద్యార్థినులకు స్కూటీలు, పెళ్లికానుకగా తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏప్రిల్ 17ను భారత మహిళా లోకానికి ఒక 'బ్లాక్ డే'గా ఆమె అభివర్ణించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో రాహుల్ గాంధీ మహిళలను మోసం చేశారని, మహిళా బిల్లు ఆగిపోయేలా చేసి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు.ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళల కోసం అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయని శోభ పేర్కొన్నారు. మహిళా గౌరవం కోసం ప్రధాని 'నారి వందన్' పథకాన్ని తెచ్చారని, మహిళా బిల్లు వెనుక పదేళ్ల కఠోర కృషి ఉందని చెప్పారు.



**కాంగ్రెస్, ఇండియా కూటమిపై ధ్వజం..** మహిళా బిల్లు విషయంలో అమిత్ షా లోక్‌సభలో గంట సమయం కేటాయించి సందేహాలు తీరుస్తానన్నా, ప్రతిపక్షాలు ఎందుకు ముందుకు రాలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. 'ఇండియా కూటమి నల్ల బట్టలతో నిరసన తెలపడం దేనికి సంకేతం? మహిళలు ఎంపీలు, ఎమ్మెల్యేలు కాకూడదన్నదే మీ ఉద్దేశమా?' అని నిలదీశారు.

# భారత నౌకల మీద దాడిపై ఇరాన్‌కు హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి



యుద్ధనౌక ఐరిస్ లవన్ కొచ్చి ఓడరేవులో నిలిచి ఉండగానే, రెండు భారతీయ నౌకలైన జగ్ ఆర్నవ్, సన్మార్ హెరాల్డ్‌పై కాల్పుల ఘటన జరిగింది. ఇరాన్ నౌకలోని 183 మంది సిబ్బందిలో సుమారు 120 మందిని ఇప్పటికే స్వదేశానికి పంపించగా, కేరళ ఓడరేవులో యుద్ధనౌక నిర్వహణ కోసం కొంతమంది కీలక సిబ్బంది అక్కడే ఉండిపోయారు. మార్చి 4న శ్రీలంక సమీపంలో ఒక అమెరికా జలాంతర్గామి, ఐరిస్ దేనా అనే మరో యుద్ధనౌకను టార్పెడోతో ముంచివేసిన తర్వాత ఇరాన్ నౌక భారతదేశ ఆశ్రయం పొందింది. హొర్ముజ్ జలసంధిని దాటుతున్న నౌకల నుంచి ఐఆర్‌జిసి సుంకం వసూలు చేస్తోందన్న వార్తలు వస్తున్నప్పటికీ, భారత్ అలాంటి సుంకం చెల్లించే ప్రసక్తే లేదని, ఇరాన్ కాల్పుల ఘటనకు పరిణామాలు ఉంటాయని ఒక భారత అధికారి తెలిపారు. లక్షల బ్యారెళ్ల చమురును తీసుకువెళ్తున్న రెండు భారీ ముడి చమురు ట్యాంకర్లపై శనివారం ఒమన్‌కు ఉత్తరాన ఇరాన్ నౌకాదళం కాల్పులు జరపడంతో, అవి హొర్ముజ్ జలసంధి నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్‌లతో సంఘర్షణలో జోక్యం చేసుకోని దేశాలను లక్ష్యంగా చేసుకోబోమని ఇరాన్ గతంలో చెప్పింది. ఈ పరిణామంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర నిరసన తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీ ఇరాన్ రాయబారిని పిలిపించి, ఈ ఘటన పట్ల తన తీవ్ర అసంతృప్తిని తెలియజేసింది. మెరైన్ ట్రాఫిక్ ప్రకారం, భారత జెండాతో ప్రయాణిస్తున్న 'జగ్ ఆర్నవ్' అనే బల్క్ క్యారియర్, సౌదీ అరేబియాలోని అల్ జుబైల్ నుండి భారతదేశానికి వస్తోంది. మరోవైపు, 'సన్మార్ హెరాల్డ్' అనే రెండవ నౌక ఇరాక్ నుండి ముడి చమురును తీసుకుని భారతదేశానికి వస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ జరిపిన కాల్పులను భారతదేశం తీవ్రంగా పరిగణిస్తోందని, హొర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానానికి దేశం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఇరాన్, ఒమన్‌ల మధ్య ఉన్న హొర్ముజ్ జలసంధి, ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గాలలో ఒకటి. ప్రపంచవ్యాప్త ముడి చమురు రవాణాలో 20శాతం వాటా దీని గుండానే రవాణా అవుతుంది. ఈ జలసంధి గుండా అత్యధిక సంఖ్యలో నౌకలను నడిపే దేశాలలో భారత దేశం కూడా ఒకటి. ఇది గల్ఫ్ ప్రాంతం నుండి ఇంధన దిగుమతులపై అది ఆధారపడటాన్ని ప్రతిబింబిస్తుంది. అమెరికాతో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో, ఇరాన్ డ్రోన్-క్షిపణి దాడి బెదిరింపులతో ఇతర దేశాల నౌకలను నిలిపివేస్తూ, ఈ కీలకమైన జలసంధి గుండా వెళ్ళడానికి అనుమతిస్తున్న మిత్ర దేశాల జాబితాలో భారతదేశాన్ని చేర్చింది. గురువారం ఇజ్రాయెల్, లెబనాన్‌ల మధ్య అమెరికా మధ్యవర్తిత్వంతో 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన అనంతరం, శుక్రవారం హొర్ముజ్ జలసంధిని తాత్కాలికంగా తిరిగి తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించినప్పటికీ ఈ దాడులు జరిగాయి.

# బిజెపిని ఎన్నుకోండి



మొదటి పేజీ తరువాయి

దోపిడీదారులను పూర్తిగా జవాబుదారీగా చేస్తుంది. లెక్కలు ఒక్కొక్కటిగా, నిశితంగా తీయబడతాయి, అని ఆయన ప్రతిజ్ఞ చేశారు. పశ్చిమ బెంగాల్‌లో నీలి విప్లవాన్ని విస్తరిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారంహామీ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్ ప్రకృతి ప్రసాదించిన ఎన్నో నదులు, విశాలమైన తీరప్రాంతం వంటి సంపద అంతా ప్రస్తుతం టీఎంసీ సిండికేట్ నియంత్రణలో ఉంది. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బెంగాల్‌లో నీలి విప్లవాన్ని విస్తరిస్తుంది, అని మేదినీపూర్‌లో జరిగిన ఒక ర్యాలీలో ప్రధాని మోదీ అన్నారు. ఆయన మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంపై కూడా దాడి చేస్తూ, వారు బెంగాల్ నివాసితులకు బదులుగా అక్రమ వలసదారులకు ఉద్యోగాలు ఇస్తున్నారని అన్నారు. బెంగాల్ సోదరీమణులు తమ ఓటు వేయడానికి ఢిల్లీ, ముంబై వంటి నగరాల నుండి వస్తున్నారు. బెంగాల్‌లో వారికి దక్కాల్సిన ఉద్యోగాల కోసం వారు తమ ఇళ్లను, వృద్ధులైన తల్లిదండ్రులను, స్నేహితులను వదిలి రావాల్సి వస్తోంది. ఎందుకంటే టీఎంసీ వారి ఉద్యోగాలను అక్రమ వలసదారులకు ఇచ్చేసింది, అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చను ప్రస్తావిస్తూ, 2029 నుంచి మహిళలకు రిజర్వేషన్ల లబ్ధి చేకూరేలా బీజేపీ ప్రయత్నించింది. కానీ మహిళా వ్యతిరేక టీఎంసీ పార్లమెంటులో దానిని వ్యతిరేకించింది అని మోదీ ఆరోపించారు. బెంగాల్‌లోని 33 శాతం మహిళలు ఎమ్మెల్యేలు, ఎంపీలు కాకుండా చేసేందుకు టీఎంసీ అన్ని రకాల మోసాలకు, కుతంత్రాలకు పాల్పడింది. ఇప్పుడు బెంగాల్ మహిళలు ఈ పాపానికి టీఎంసీని శిక్షించాలి అన్నారు. బంకురాలో జరిగిన ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ, భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారంటే అది నిర్దయ టీఎంసీ ప్రభుత్వంపై ప్రజాగ్రహానికి, బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రవేశానికి పెరుగుతున్న మద్దతుకు ప్రతీక అని ప్రధాని మోదీ అన్నారు. టిఎంసి ప్రభుత్వంలోని అవినీతి కారణంగా, పశ్చిమ బెంగాల్‌లోని మహిళలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లభించే ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ప్రధానమంత్రి మోడీ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ఉచిత రేషన్, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, వైద్య చికిత్సను అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## అబద్ధాల పునాదుల పై రేవంత్ పాలన

మొదటి పేజీ తరువాయి



నమ్మించి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని చెప్పారు.రాష్ట్రంలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2500లు చెల్లిస్తామని, తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్ నుంచి ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలోని అంశాలిలా ఉన్నాయి.'సీఎం రేవంత్ రెడ్డికి నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం ఉన్నట్లుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోనే దొంగ హామీలు, పచ్చి అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలనను కొనసాగిస్తున్నారు. నిజాయితీగా పనిచేసే నాయకులపై బురద చల్లడం ఆయనకు అలవాటుగా మారింది. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ద్వారా చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి రాష్ట్రానికి 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచి దక్షిణాదికి న్యాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడితే ఇండీ కూటమి నేతలు బిల్లును అడ్డుకున్నారు. ఈ విషయంలో లేనిపోని విష ప్రచారం చేసి మహిళా బిల్లును అడ్డుకోవడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం జరగబోతోందని తప్పుడు ప్రచారాలకు తెరదీసి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరగకుండా కుట్రలు చేశారు' అని ఆయన తెలిపారు. 'జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నది వాస్తవం. దీనిని దృష్టిలో ఉంచుకునే మోదీ ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచడం ద్వారా దక్షిణాదికి మేలు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే, ఇండీ కూటమి పేరుతో అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి తోపాటు తమిళనాడు సీఎం స్టాలిన్ సహా ఇండీ కూటమి నేతలు దక్షిణాదికి ఉన్న అవకాశాలకు గండికొట్టారు. దక్షిణాదికి తీరని నష్టం చేశారు. ముఖ్యంగా కుటిల రాజకీయాలతో మహిళల కలలను కల్లలు చేశారు. మహిళా బిల్లును అడ్డుకుని ఏదో సాధించామని సంబురాలు చేసుకుంటున్నారు' అని సంజయ్ పేర్కొన్నారు.'తెలంగాణ మహిళలతోపాటు దేశంలోని 70 కోట్ల మహిళలెవరూ ఇండీ కూటమి చేసిన అవమానాన్ని ఎన్నటికీ మర్చిపోరు. అతి త్వరలోనే రేవంత్ రెడ్డిసహా ఇండీ కూటమి నేతలు తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయం. మహిళలంతా ఏకమై రేవంత్ రెడ్డి సర్కార్‌ను గద్దె దించడం తథ్యం. కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణలోని గ్రామగ్రామానికి తీసుకెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర అధ్య క్షులు ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలోని పార్టీ నాయకత్వం సిద్ధమవుతోంది' అని కేంద్ర మంత్రి సంజయ్ తెలిపారు.

## వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**మహాద్భుతంగా ఆలయ**

**ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి**

**రెవెన్యూ శాఖ మంత్రి**

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ములుగు, ఏప్రిల్19 (వుదయం ప్రతినిధి) :** మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనుల్లో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను సహచర మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణ లతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మేడారం హరిత హోటల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని మంత్రులకు, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు. గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాతో మాట్లాడారు. మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు.

## బూర్జువా పార్టీలను వీడి జాగృతిలో చేరండి

**ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**జాగృతిలో చేరిన బోథ్**

**మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు**



**హైదరాబాద్, ఏప్రిల్19 (వుదయం ప్రతినిధి) :** ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్ కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని.. ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.

**జనగణనలో ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి**

జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కానిస్ట్యూషనల్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. ఆదివాసీలు తమ మతం చెప్పుకునేలా జనగణనలో ప్రత్యేక కాలమ్ పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆదివాసీ జేఏసీ ముఖ్య నాయకులు పాదూరి శ్రీనివాస్, పాయం సత్యనారాయణ, మాడవి నర్సింగరావు, వట్టం నారాయణ దొర, రమణాల లక్ష్మయ్య, వజ్జ నర్సింహరావు, కబ్బాక శ్రావణ్ కుమార్, కుర్సంగ వేణు, వరియ శ్రీనివాస్, షడమాకి సంజీవ్, ఆత్రం పైకాజీ, పోదెం భార్గవ, ఎల్. రూప్ సింగ్ పాల్గొన్నారు.

## ఖమేనీ అంత్యక్రియల్లో జాప్యం

మొదటి పేజీ తరువాయి

యుద్ధం కారణంగా అలీ ఖమేనీ మరణం సమయంలో ఇటువంటి సన్నివేశాలు కనిపించలేదు. న్యూయార్క్ పోస్ట్'తో మాట్లాడుతూ, అంత్యక్రియల నిర్వహణలో జరుగుతున్న జాప్యం దేశ స్థిరత్వం, ప్రజల స్పందన పట్ల ఉన్న తీవ్ర ఆందోళనలను సూచిస్తోందని భద్రతా నిపుణుడు బెహ్నామ్ తలేబ్లు పేర్కొన్నారు. 1989లో ఆ పాలక వ్యవస్థ వ్యవస్థాపక పితామహుడి అంత్యక్రియలకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడం ఒక విశేషం కాగా, సరిగ్గా ఒక తరం గడిచిన తర్వాత, ఆయన వారసుడు కన్నుమూసి నెల రోజులకు పైన అయినా, ఇప్పటికీ ఆయనకు అంత్యక్రియలు నిర్వహించలేకపోవడం అనేక విషయాలను వెల్లడిస్తోంది, అని ఆ వార్తా సంస్థ ఆయన వ్యాఖ్యలను ఉటంకించింది. ఇస్లామిక్ రిపబ్లిక్ వీధులు తమ ఆధీనంలో ఉన్నాయని ప్రభుత్వం గొప్పగా మాట్లాడుతుంది, కానీ 50 రోజుల ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్ మీకు తెలియాల్సినదంతా చెబుతుంది. నిజం బయటకు వస్తే కలిగే పరిణామాలకు ఆ ప్రభుత్వం భయపడుతోంది అని ఆయన అన్నారు.

**ఖననం ఎక్కడ జరిగే అవకాశం ఉంది?**

అధికారుల ప్రకారం, ఖననం కోసం మషద్ నగరాన్ని ఒక సంభావ్య ప్రదేశంగా అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ నగరం తుర్క్‌మెనిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉంది. ఈ నగరం ఖమేనీ స్వస్థలం అయినప్పటికీ, షియా ఇస్లాం అత్యంత పవిత్రమైన ప్రదేశాలలో ఒకటైన ఇమామ్ రెజా మందిరానికి కూడా ఇది ప్రసిద్ధి చెందింది.

## భవన నిర్మాణ కార్మికులకూ పెన్షన్లు

మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో కార్మిక వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ కుటుంబానికి కార్మికులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కాకా వెంకటస్వామి సింగరేణి కార్మికుల కోసం చేసిన పోరాటాలను మంత్రి ప్రస్తావించారు. అదే బాటలో నడుస్తూ.. గిగ్ వర్కర్ల రక్షణ కోసం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తెచ్చామని, ప్రమాద బీమాను రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు. హమాలీల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక చట్టం తెచ్చే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు కేవలం ఓట్ల కోసమే హామీలు ఇచ్చారని ఆరోపించారు. కానీ తమ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మార్పు తెస్తుందన్నారు. సిద్దిపేట కార్మిక భవన నిర్మాణానికి స్థల కేటాయింపుతో పాటు నిధులు కూడా మంజూరు చేస్తానని మాట ఇచ్చారు.

## ట్రంప్ ఊగిసలాట

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత అది క్రమంగా బెదిరింపుగా మారింది- ఇరాన్ ఇటీవల జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది, ఇది వింతగా ఉంది, ఎందుకంటే మన దిగ్బంధనం ఇప్పటికే దానిని మూసివేసింది. వారికి తెలియకుండానే వారు మనకు సహాయం చేస్తున్నారు. ఈ మార్గం మూసివేయడం వల్ల రోజుకు 500 మిలియన్ డాలర్లు నష్టపోయేది వారే! యునైటెడ్ స్టేట్స్ ఏమీ నష్టపోదు. నిజానికి, ఎప్పుడూ బలవంతుడిగా కనిపించాలనుకునే ఐఆర్‌జిసి సౌజన్యంతో, ప్రస్తుతం అనేక నౌకలు సరుకులు నింపుకోవడానికి అమెరికాలోని టెక్సాస్, లూసియానా, అలాస్కాకు బయలుదేరాయి అని ఆయన పేర్కొన్నారు. ఆయన మాటల్లో చెప్పాలంటే, అమెరికా, అత్యంత న్యాయమైన, సహేతుకమైన ఒక ఒప్పందాన్నిప్రతిపాదిస్తోందని ఆయన వెల్లడించారు. దీనితో పాటుగా, వారు ఈ ఒప్పందాన్ని స్వీకరిస్తారని నేను ఆశిస్తున్నాను; ఎందుకంటే, ఒకవేళ వారు అలా చేయకపోతే, ఇరాన్‌లోని ప్రతి ఒక్క విద్యుత్ కేంద్రం, ప్రతి ఒక్క వంతెనను అమెరికా ధ్వంసం చేస్తుంది. ఇకపై 'మంచి మనిషి' వేషాలు ఉండవు! అవి అత్యంత వేగంగా, అత్యంత సులభంగా నేలమట్టమవుతాయి. ఒకవేళ వారు ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, ఇరాన్ విషయంలో చేయాల్సిన పనిని—గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయకుండా వదిలేసిన పనిని—నేను పూర్తి చేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తాను. ఇరాన్ అనే ఈ 'హత్యల యంత్రం' అంతం కావాల్సిన సమయం ఆసన్నమైంది, అని ఒక హెచ్చరికను జారీ చేశారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా షాద్ నగర్‌లో "హ్యాపీ సండే" కార్యక్రమం




**షాద్ నగర్ ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మినీ స్టేడియంలో ఆదివారం "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు వివిధ రకాల వ్యాయామాలు చేసి చూపించారు.మన ఆరోగ్యం బాగుండాలంటే ప్రతిరోజూ ఉదయం నడక (వాకింగ్) చేయడం, క్రీడలు ఆడడం చాలా అవసరమని సిబ్బంది అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని యువతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రమేష్,సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సాయిబాబా మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఈ నెల 30న మహనీయుల జాతర నిర్వహణ



- మహనీయుల జాతరకు రంగం సిద్ధం –
- గోడ పత్రిక ఆవిష్కరణ మహనీయుల జాతరకు గోడ పత్రిక ఆవిష్కరణ
- సామాజిక మానత్వంపై నాయకుల పిలుపు

**చేవెళ్ల,ఏప్రిల్ 19 (వుదయం)**

మహనీయుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 30న నిర్వహించనున్న "మహనీయుల జాతర"కు సంబంధించిన గోడ పత్రికను ఆదివారం చేవెళ్లలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...సామాజిక సమానత్వం, విద్య, న్యాయం కోసం మహనీయులు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి మహనీయులు చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని కొనియాడారు.ఈ నెల 30న జరిగే మహనీయుల జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బుర్రాన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ నాగ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం




**చేవెళ్ల, ఏప్రిల్19(వుదయం)**

జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా చేవెళ్లలో అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం మున్సిపాలిటీలోని మణికంఠ సినిమా థియేటర్, వెంకటేశ్వర థియేటర్‌లలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు సూచనలు అందించారు.అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు, వాటిని ఎలా నివారించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాల్, శివుడు, ప్రశాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కాసాని వీరేష్



**మేడ్చల్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి)**

,ఆదివారం ఉదయం అగర్మియ గూడ లోని పెద్దమ్మతల్లి అమ్మవారిని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ దర్శించుకున్నారు.
అనంతరం అగర్మియ గూడ లోని ఏ ఎస్ అర్ అరేనా లో ముదిరాజ్ జాతి ఐక్యతను, గౌరవాన్ని ప్రతిబింబించే మహత్తర క్రికెట్ క్రీడా మహోత్సవం ముదిరాజ్ ప్రీమియర్ లీగ్ 4 (ఏ ఎస్ ఎల్ 2026) లో ముఖ్య అతిథిగా కాసాని వీరేష్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాన్ని లేమూరు, అగర్మియగూడ, సరస్వతి గూడ ముదిరాజ్ సంఘం వారు నిర్వహించారు.

## మంజీరా నదిలో ప్రత్యక్షమైన శివలింగం!

**సంగారెడ్డి వుదయం**

మనూర్ మండలం రాయిపల్లి గ్రామ శివారు డ్యామ్ సమీపంలో అద్భుతం చోటుచేసుకుంది.పశువుల కాపర్లు నీటి కోసం నది వద్దకు వెళ్లగా, వారికి నీటిలో ఓ శివలింగం కనిపించింది. వెంటనే వారు గట్టుపల్లి ఆనంద్ స్వామికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న స్వామి పూజలు చేస్తూ ఆ శివలింగాన్ని వెలికి తీశారు. తెల్ల పాలరాయితో ఉండి, ఎంతో చరిత్ర కలిగిన ఈ లింగాన్ని వేదమంత్రాల మధ్య గట్టుపల్లి



గ్రామానికి తరలించారు.

# నాటి అన్నదాత.. నేటి అడ్డ కూలీ

### కన్నీరు పెట్టిస్తున్న కర్షకుడి కష్టం!

**నేడు రెక్క ఆడితే గాని... డొక్కాడని పరిస్థితులు**
**గ్రామాలు వదిలి పట్టణాలకు వలసలు**
**వికారాబాద్ ఏప్రిల్ 19 (వుదయం బ్యూరో)**

వాళ్లు నేలను నమ్ముకున్నోళ్లు. భూమితో మాట్లాడినోళ్లు. భూమిని ప్రేమించినోళ్లు. మట్టిలో పుట్టి నిత్యం మట్టిలో పొర్లాడినోళ్లు. తమ చెమటా, నెత్తురుతో భూమిని పొతంజేసినోళ్లు. పచ్చని పైరులకు ఊపిరైన మట్టి బిడ్డలు. తమ రెక్కల కష్టంతో దేశాన్ని తలకెత్తుకున్న మనుషులు. సమస్త ప్రపంచానికీ పొలిచ్చి పెంచే తల్లిలాంటోళ్లు. తమ బతుకులల్ల చీకట్లు నిండినా దేశం కండ్లల్ల వెలుగులు నింపే రైతన్నలు. కూలీలు. కార్మికులు. ఇప్పుడు వాళ్ల ప్రపంచం శిథిలమయింది. కుప్ప కూలింది. వాళ్ల కనుపాపల్లో నిండిన స్వప్నాలన్నీ కరిగి కన్నీళ్లయినయి. కమ్మిన కరువు వాళ్ల బతుకులల్ల చీకట్లు నింపింది. రైతు కూలీల బతుకంతా అమాస చీకటైంది. దిగులు. దుఃఖం. జాలిచూపని మబ్బుల్ని జూసి వాళ్ల గుండెల్నిండా ఒడువని దుఃఖం. చెరువులల్ల నీళ్లు లేవు. బావులెండినయ్. బోర్లల్ల సుక్క నీళ్లు లేవు. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల కొద్దీ నడవక తప్పని దుస్థితి. దూప. దూప. గొంతెండుతున్న పల్లెలు. భూములన్నీ పాయే... అంతటా కమ్ముకున్న కరువు. తాగే నీళ్లు లేవు. పశువులకు మేత లేదు. పావురంగ పెంచుకున్న పశువులన్నీ అంగడి పాలయినయి. కన్నబిడ్డలెక్క జూసుకున్న పశువులు కబేళాలకు తరలుతుంటే రైతన్నల కండ్లు దుఃఖ నదులైనయి. పుట్లకొద్ది ధాన్యరాసుల్తోటి నిండే రైతు కూలీల వాకిళ్లన్నీ పొక్కిలైనయి. వాళ్ల కండ్లల్ల ఆశల్లేవు. కనికరించని ప్రకృతి పగబట్టినట్టాయె. నమ్ముకున్న నేల గుండెలపై తన్నిన బాధ. బోర్ల కోసం తెచ్చిన అప్పులు మోయలేని భారమైనయి. చక్రవడ్డీల మోసాలన్నీ రైతన్నల వెన్నెముకలిరిచినయ్. అప్పులోల్ల తిట్లల్ల కుమిలిపోతున్నరు. అతీగతీ లేక ఆగమయితున్నరు. గోసవడ్తున్నరు. బిడ్డలకు సదువుల్లేవు. ఆడబిడ్డలకు పెండ్లిజేసుడు కనాకష్టమాయె. కరిగిపోయింది. బతుకు రోడ్డున పడ్డది. పంట భూముల్లేవు. ఇంటి జాగల్లేవు. ఎక్కడో దూరాన నగరాలకు వలసబోతున్నరు. నగర శివారు ప్రాంతాలల్ల కాలుష్య కోరల్ల గుడిసెలేసుకుని బతుకులీడుస్తు




న్నరు.వాళ్లు నగరం తారు ఎడారులల్ల ఎడతెగక పారే దుఃఖ నదులు. ఎన్ని కష్టాలొచ్చినా ఎవరికీ చేయిజాపని ఆత్మగౌరవం. అప్పులు తీరక ఆగమైన అన్నదాతల బతుకులు. అప్పుల బాధతో మనాది. ఒకానొక నడిరేయిన పొలం గట్టుపై వేపచెట్టు కొమ్మకు వేలాడిన రైతు శవం. అనాథలైన పిల్లలు. చావుకు దగ్గరయిన ముసలి తల్లిదండ్రులు. పల్లెలన్నీ ఇప్పుడొక దుఃఖిత దృశ్యం. ఉన్న ఊరినీ, కన్నవాళ్లనూ వదిలి నగరానికి వలస ఒచ్చిన పల్లె జనం. ఇక్కడ చేతినిండా పనుల్లేవు. నిలువ నీడలేదు. మూసీ పరీవాహక ప్రాంతాన గుడిసెలేసుకుంటున్నరు. జీహెచ్ఎంసీ పడావు భూముల్ల కొందరు. ఫుట్‌పాత్‌లపై మరికొందరు. ఫ్లైఓవర్ దాపున నీడల్ల ఇంకొందరు తలదాచుకుంటున్నరు. పొద్దున లేస్తే కూలీ అడ్డాలే దిక్కు వీళ్లకు. హైదరాబాద్ నగరంలో వేలాది మంది కార్మికులదీ ఇదే బతుకు. వీళ్లంతా అడ్డాల దగ్గర పనికోసం పడరాని పాట్లు పడుతున్నరు. పటాన్‌చెరు నుంచీ హయత్‌నగర్ దాకా వందలాది కూలీ అడ్డాలు. వేలాది మంది కూలీలు. వాళ్ల కండ్ల నిండా ఒకటే ఆశ. ఇయ్యాల పని దొరికితే చాలు. పిల్లల కడుపు నిండా తిండి దొరుకుద్దనే ఆశ. ఏడెనిమిదేండ్ల పిల్లలు కూడా కార్ఖానాలల్ల వసివాడబట్టె. వాళ్ల బతుకిపుడు దేశంబోతాంది.ఇంకా తెలవారక ముందే అడ్డాల దగ్గరికి చేరుకుంటరు. చేతిల పార, గడ్డపార, తాపీ, సుత్తెలు పట్టుకొని అడ్డామీద పొడిసే పొద్దయితరు. పొద్దుతో పోటీపడి పని చేస్తూ కుంగిన సూర్యబింబమై గుడిసెలకు చేరుతరు. వీళ్ల పేదరికాన్ని ఆసరా చేసుకొని కొందరు తక్కువ కూలీకే పనికి తీస్కపోతరు. పని చేయించుకొని కూలీ ఎగ్గొట్టిన సందర్భాలు కూడా లెక్కనేనన్ని. కాంట్రాక్టర్ల దోపిడీ ఒక వైపు. ముఠా మేస్త్రీల దోపిడీ ఇంకో వైపు. వీళ్ల నెత్తురు పిండుకు తాగుతున్నరు. పని దొరికిన్నాడు పండుగే. లేకుంటే పస్తులే.

పట్టణ ప్రాంతాలైన పటాన్‌చెరు, బీరంగూడ, నిజాంపేట, జగద్గిరి గుట్ట, బీహెచ్‌ఈఎల్, బోరబండ, హైటెక్ సిటీ, పంజాగుట్ట, అడ్డగుట్ట, మల్కాజిగిరి, మల్లాపూర్, నాచారం, ఈసీఐఎల్, ఉప్పల్, రామంతాపూర్, కాచిగూడ నింబోలి అడ్డ, నాచారం, వారాసిగూడ, ముషీరాబాద్, ఎల్బీనగర్, హయత్‌నగర్... ఇట్లా వేలాది మంది కూలీలతో నిండివుంటయి.ఈ కూలీలంతా ఒకప్పుడు పల్లెలల్ల పుట్లకొద్ది ధాన్యం పండించినోళ్లే. ఇప్పుడు వలస కూలీలయింద్రు. ఈ కూలీల్లో మహిళలే ఎక్కువ. ఒక్కొక్కరి బతుకూ ఒక్కో మండే కొలిమి. వీళ్లందరినీ కదిలిస్తే కన్నీళ్లే..లచ్చమ్మది తీరని దుఃఖం. ఆమెది వికారాబాద్ జిల్లా దారుర్ తాండ. 28ఏండ్ల నుంచీ అడ్డా కూలీ బతుకే. ఊర్లె గుంటెడు జాగ లేదు. పట్నమొచ్చి గోసవడ్తున్నది. మాది దారు తండా ఇన్నేండ్లు కూలి పనితోటే పిల్లల్ని సదివిచ్చిన. మేమిద్దరం పనిచేస్తెనే ఇల్లు గడిచేది. ఆర్నెళ్ల కింద మా ఆయన చనిపోయాడు.. ఒక్కదాన్ని పనిచేస్తె ఇల్లు గడుస్తలేదు. . చేసిన కష్టమంత ఇంటి కిరాయికే సరిపోతాంది. రోగమొచ్చినా నొప్పొచ్చినా ఇక్కడ అర్సుకునేటోల్లేరు. అర్వయేండ్లొచ్చినయి. పనికి శాతగాట్లేదు. పింఛిన్ గూడ ఇస్తలేరు. మా బత్కులెట్ల తెల్లార్తయో ఏమో".. అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆమె ముఖంలో ఎంత వేదనో. గుండెల్లో ఎంత బాధో. తాను పనికి పోతే భర్తను చూసుకునేటోళ్లు లేరు. ఆమె లోలోపల కెరలుతున్న దుఃఖం. ఇట్లా ఎందరో.

ఒకనాడు రాజనాల్ పండించిన రైతులే నేడు సుతారి పనికి బోతున్నరు. ధాన్యం మోసిన తలపై మట్టి తట్టలు మోస్తున్నరు. రెక్కలు ముక్కలు జేసుకుంటున్నరు. కేతావత్ లక్ష్మణ్ ఇతనిది మహబూబ్ నగర్ జిల్లా చిన్న వార్వాల్. 15 ఏండ్ల కింద నగరానికి వలసొచ్చిండు. సుతారి పనిచేస్తున్నడు. లోకానిక అన్నం పెట్టే రైతు నగరారణ్యాన గోసవడ్తున్నడు. "నాలుగెకరాల భూమి ఉన్నది. నీళ్లు లేక పంటలు పండుతలేవు. అప్పుజేసి పొలంల 12 సార్లు బోర్లేపిచ్చిన. ఒక్క సుక్క నీళ్లు పడలేదు. అప్పులు పెరిగినయి. పొలం పడావు పడ్డది. నేను దేశమొచ్చిన. కూలినాలి జేసుకుంటాన". అతనితో మాట్లాడుతుంటే ఆ రైతన్న కండ్ల నిండా కన్నీళ్లు. గతం గుర్తుకు వచ్చి తల్లడిల్లిండు. నేల రాలిన రెండు కన్నీటి సుక్కలు. కూలన్నల బతుకుల్లో వెలుగులు నింపేనా? ఒక్క గోపాలేనా? ఎందరో కూలీ గోపాల్‌లది ఇదే పరిస్థితి. ఉత్తరాంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల నుంచి వేలాది మంది కార్మికులు వలస వచ్చింద్రు. మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాలో సెజ్ కోరల్లో కరిగిన భూముల రైతులూ ఇక్కడ కూలీలే. సెజ్‌ల కోసం వాళ్ల భూముల్ని బలవంతంగా గుంజుకున్నది ఆనాటి పాలకవర్గం. వాళ్లను సొంత భూముల్లోంచి తరిమింద్రు. పరిహారం అందలేదు. పరిహారమడిగినోళ్లపై పగబట్టింది రాజ్యం. ఎంతోకొంత అందిన పరిహారం మధ్య వర్తులే రాబందుల్లా తన్నుకపోయింద్రు. ఆ రైతులిప్పుడు రోజువారీ కూలీ అయి అడ్డా కాడ ఎండల్ల నిలబడ్డరు. అభివృద్ధి విధ్వంసం మాటున వేలాది మంది కూలీలుగా మారింద్రు. భూములు కోల్పోయి నిరాశ్రయులైంద్రు. వలస కూలీలయింద్రు. తమ భూముల నుంచి తరిమివేయబడ్డ రైతులు, కూలీలంతా తిరగబడే రోజొకటి తప్పక వస్తది. కొలిమంటుకోక తప్పదు.

## ఘనంగా విశ్వగురు మహాత్మా బసవేశ్వర జయంతి జాతర మహోత్సవాలు

**సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం (వుదయం):**

పెద్దలోడి గ్రామంలో విశ్వగురు మహాత్మా బసవేశ్వర జయంతి జాతర మహోత్సవాలు ఏప్రిల్ 20, 2026 నుండి 22, 2026 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు భక్తి, శ్రద్ధల మధ్య వేదపండితుల మంత్రోచ్చారణలతో, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా కొనసాగనున్నాయి.

**జాతర కార్యక్రమాల వివరాలు:**

మొదటి రోజు – సోమవారం (20042026) రోజు ఉదయం 6:00 గంటలకు: గణపతి పూజ, పుణ్యాహవచనం, అభిషేకం, నంది రథోత్సవం, సాయంత్రం 6:00 గంటలకు: డోలోత్సవం, రాత్రి 10:00 గంటలకు: భజన కార్యక్రమాలు నిర్వహించబడును

రెండవ రోజు – మంగళవారం (21042026) ఉదయం 6:00 గంటలకు: అభిషేకం, నంది గోల అగ్నిగుండం, అన్నసంతర్పణ ,సాయంత్రం 7:00 గంటలకు: పల్లకి సేవ, భజన నిర్వహించబడును

మూడవ రోజు –బుధవారం (22042026) ఉదయం 6:00 గంటలకు: రథోత్సవం జరుగును

మూడు రోజులాటు జరిగే ఈ బసవేశ్వర జాతరలో గణపతి పూజ, పుణ్యాహవచనం, నంది గోల సేవ, ఉత్సవాలు, అన్నసంతర్పణ, రథోత్సవం వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.





భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ జాతర వేడుకలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు, నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# తహసిల్దార్ సంతకం ఫోర్జరీ కోట్ల ప్రభుత్వ భూమి దోపిడీ

**ఇస్నాపూర్‌లో నకిలీ పట్టాలతో ప్లాట్ల విక్రయం... బీఆర్ఎస్ నేతపై అనుమానాలు**
**సంగారెడ్డి , ఏప్రిల్ 19 , (వుదయం జిల్లా ప్రతి నిధి ):**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో భారీ భూదందా వెలుగుచూసింది. ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకున్న కొందరు అక్రమార్కులు తహసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ఘటన సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారంలో రాజకీయ నేతలు, రియాల్టర్లు, కొందరు అధికారుల పాత్ర ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.2007లో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు 75 గజాల చొప్పున సుమారు 880 ప్లాట్లను కేటాయించింది. కానీ ఆ తర్వాత ఈ భూములపై కన్నేసిన కొందరు అవకాశవాదులు ఖాళీ స్థలాలను ఆక్రమించి, నకిలీ పత్రాలు తయారు చేసి భారీగా ప్లాట్ల విక్రయాలకు తెరలేపినట్లు సమాచారం.

నకిలీ పత్రాలతో కోట్ల దందా

సర్వే నంబర్ 496లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా విభజించి సుమారు 80 నుండి 100 ప్లాట్ల వరకు విక్రయించినట్లు తెలుస్తోంది. ఒక్కో ప్లాట్‌ను తక్కువ ధరకు చూపిస్తూ అమాయక ప్రజలను ఆకర్షించి విక్రయాలు జరిపినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో సుమారు రూ.4 కోట్ల వరకు దోపిడీ జరిగినట్లు అంచనా.

మాజీ కార్యదర్శి కీలక పాత్ర?

ఇస్నాపూర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో విధులు నిర్వహించిన ఓ మాజీ కార్యదర్శి ఈ దందాకు సూత్రధారిగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం అదే అధికారి మున్సిపల్ కార్యాలయంలో ఉన్నత హోదాలో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ నేతపై అనుమానాలు

ఈ అక్రమ వ్యవహారానికి స్థానిక బీఆర్ఎస్ నేత మద్దతు ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. "సార్ల సైగలతోనే వ్యాపారం సాగింది" అన్న మాటలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

తహసిల్దార్ సంతకం ఫోర్జరీ

అత్యంత కీలకంగా తహసిల్దార్ సంతకాన్ని నకిలీగా ఉపయోగించి పట్టాలు సృష్టించడం వెలుగులోకి రావడం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేసింది.




విచారణలో పోలీసులు

ఈ వ్యవహారంపై పటాన్చెరు తహసిల్దార్ స్పందిస్తూ, "ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయిస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. తహసిల్దార్ సంతకం ఫోర్జరీపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది. ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

అమాయకులే బలి

తక్కువ ధరలో ప్లాట్లు వస్తున్నాయని నమ్మి కొనుగోలు చేసిన నిరుపేదలు చివరకు మోసపోయామని తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తి స్థాయి విచారణ అవసరం

ఇస్నాపూర్‌లో జరుగుతున్న ఈ భూదందాపై సమగ్ర విచారణ జరిపితే పెద్ద ఎత్తున అవినీతి బహిర్గతమయ్యే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించడమే కాకుండా అమాయక ప్రజలను కాపాడటానికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**షాద్ నగర్ ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి)**

టీఎన్జీవో నూతన కమిటీని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఆదివారం షాద్ నగర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎమ్మెల్యే శంకర్ స్వయంగా అభినందించారు. ఉద్యోగస్తుల సమస్యలపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉద్యోగస్తులకు అండగా నిలబడుతూ టీఎన్జీవో సంఘం మంచి పేరు సంపాదించుకుందని దీనిని నిరంతరం ఇలాగే కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు. టీఎన్జీవో సంఘానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని త్వరలోనే టీఎన్జీవో సంఘంతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నూతన కమిటీ సభ్యులకు అందరికీ ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, హరీష్ రాజు, శ్రీ చరణ్, శ్రీలత, రజని, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## మహనీయుల ఆశయాల సాధనకు పిలుపు




**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ**
**చేవెళ్ల,ఏప్రిల్ 19(వుదయం)**

మహనీయుల ఆశయాలను ఆచరణలోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 30న జరగనున్న మహనీయుల జాతరను పురస్కరించుకుని ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, 6వ వార్డు కౌన్సిలర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...బసవేశ్వర మహరాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు సూచించిన సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.వారి త్యాగాల మార్గంలో నడుస్తూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమానత్వ సమాజ నిర్మాణమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.మహనీయుల ఆశయ సాధనకు సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బుర్రాన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భ్యాగరి నర్సింలు, మాజీ డైరెక్టర్లు వెంకటేష్, చాకలి కృష్ణ, సొసైటీ మాజీ డైరెక్టర్ నత్తి కృష్ణారెడ్డి, నాయకులు డీఎం చందు, పెంజర్ల అనంత్ రెడ్డి, తలారి యాదయ్య, గుడేన్నోళ్ల మాణిక్యం, భ్యాగరి అనిల్, రాంప్రసాద్, వెంకటేష్, గోపాల్, షరీఫ్, కమిటీ వైస్ చైర్మన్ మాచన్ పల్లి రామస్వామి, మొకరం రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి )**

,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని కార్యాలయంలో దుండిగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆకుల భరత్ కుమార్ కుమారుడి కంటి ఆపరేషన్ కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ తన కార్యాలయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. భరత్ కుమార్ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలలో తన చురుకైన భాగస్వామ్యానికి, నిబద్ధతకు విస్తృతంగా గౌరవించబడ్డారు. ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోవటం జరిగింది. ఆయన కుమారుడికి అత్యవసర కంటి ఆపరేషన్ అవసరం కావడంతో పరిస్థితిని అర్థం చేసుకుని వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తన నిబద్ధత గల కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీకి ఆయన చేసిన అంకిత భావ సేవకు గౌరవ సూచకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు నర్సింగ్ గౌడ్, యువ నాయకులు.విష్ణు యాదవ్.వీరేష్, శ్రీశైలం యాదవ్, ఆకుల భాస్కర్,

## ఉచిత వైద్య శిబిరం – ప్రజలకు ఎంతో మేలు





**పర్స శ్యామ్ రావు రామచంద్రాపురం, ఏప్రిల్ 19(వుదయం )**

ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా స్కంద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరంను కొల్లూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు హాజరయ్యారు .ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించి, స్వయంగా పరీక్షలు చేయించుకున్నారు. సేవలందిస్తున్న వైద్యులను అభినందించారు.శిబిరంలో డా. జి.సి. ప్రసన్న కుమార్, డా. శరత్ సాయి (ఆర్థోపెడిషియన్), డా. మనోజ్ఞ (జనరల్ ఫిజీషియన్), డా. శ్రీనాథ్ వాసగిరి (న్యూరో ఫిజీషియన్), డా. రవిశంకర్ తదితరులు పాల్గొని రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ అవకాశాన్ని సమీప కాలనీల వాసులు, గ్రామ ప్రజలు, కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ నివాసులు సద్వినియోగం చేసుకోవాలని పర్స శ్యామ్ రావు కోరారు. ఇలాంటి శిబిరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు.



# జాతీయం-అంతర్జాతీయం



### ప్రపంచ నౌకా రవాణా

## విఝింజం పోర్టుకి

**హోర్ముజ్ జలసంధి సంక్షోభంతో సువర్ణావకాశం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (వుదయం):**

హోర్ముజ్ జలసంధిలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ, ఒక భారతీయ నౌకాశ్రయానికి ఒక సువర్ణావకాశం లభించే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పేర్కొన్నారు. ఆ నౌకాశ్రయం మరేదో కాదు, కేరళ రాజధాని తిరువనంతపురంలో ఉన్న విఝింజం నౌకాశ్రయమే. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌పై స్పందిస్తూ, అక్కడ లంగరు వేయడానికి వేచి ఉన్న నౌకల సంఖ్య భారీగా పెరిగిందని ఆయన తెలిపారు.

**ప్రపంచ షిప్పింగ్ కళ్లు నా నియోజకవర్గంపై పడ్డాయి: థరూర్**

హోర్ముజ్ జలసంధిలో సంక్షోభం షిప్పింగ్ కళ్లు నా మీద పడేలా చేసింది. తిరువనంతపురానికి చెందిన విఝింజం నౌకాశ్రయం ప్రస్తుతం భారీ రద్దీని ఎదుర్కొంటోంది, 100 నౌకలు క్యూలో ఉన్నాయి లేదా నౌకాశ్రయ ప్రవేశం కోసం వేచి చూస్తున్నాయి అని కాంగ్రెస్ నాయకుడు ఎక్స్‌పై పోస్టు చేశారు.

విఝింజం అధికారికంగా ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న ట్రాన్స్‌షిప్‌మెంట్ సమాధానమని ఆయన అన్నారు. తన నియోజకవర్గంలోని ఓడరేవు, రెండవ దశను వేగవంతం చేయడం కోసం రికార్డు సమయంలో తన 10 లక్షల టిఇయులను ఎలా నిర్వహించిందో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ ఓడరేవుకు టెండర్ తీసుకురావడంలో తాను సహాయపడినప్పుడు, ఈ ఘనత సాధించడం అసాధ్యమైన ప్రాజెక్టని ఆయన అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు విషయంలో తాను కూడా ఎన్నో విమర్శలను, సందేహాలను ఎదుర్కొన్నానని ఆయన తెలిపారు.

విఝింజం నౌకాశ్రయానికి సంబంధించి, నేటితో పరిస్థితులు మారిపోయాయని ఆయన పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రపంచం ఒక కొత్త, విశ్వసనీయమైన ప్రవేశద్వారం కోసం ఎదురుచూస్తోందని, ఆ అవసరాన్ని ఈ నౌకాశ్రయం తీరుస్తోందని ఆయన తెలిపారు. దీనిని కేవలం ఒక ప్రాజెక్టుగా మాత్రమే కాకుండా, ఒక ప్రపంచావసరంగా ఆయన అభివర్ణించారు.

నివేదికల ప్రకారం, ఈ ఓడరేవు మార్చి 2026లో 66 నౌకలకు సేవలు అందించి, ఒక కొత్త రికార్డును నెలకొల్పింది. ప్రస్తుతం ఇక్కడ 100కు పైగా నౌకలు లంగరు వేయాల్సి ఉంది. ఒకేసారి 5 మదర్‌షిప్‌లకు వసతి కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, విస్తరణ పనులు కూడా చేపడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు తెలిపారు.

తిరువనంతపురంలోని విఝింజం నౌకాశ్రయం సింగపూర్, కొలంబో వంటి ప్రపంచ స్థాయి నౌకాశ్రయాలతో పోటీపడటమే కాకుండా, ఒక ప్రధాన ప్రపంచ కేంద్రంగా ఆవిర్భవిస్తూ సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని థరూర్ పేర్కొన్నారు.

**విఝింజం పోర్ట్: భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రం**

విఝింజం పోర్ట్ దేశంలోనే మొట్టమొదటి లోతైన నీటి ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రం. ఇది ఇటీవలి నెలల్లో వేగంగా అభివృద్ధి చెందింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రధాన రవాణా కేంద్రమైన హోర్ముజ్ జలసంధికి అంతరాయం కలిగిస్తున్న తరుణంలో, వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు, ఆటంకాలను ఎలా అవకాశాలుగా మార్చుకోగలవో ఈ పోర్ట్ అభివృద్ధి చూపిస్తోందని ఇండియా టుడే నివేదిక పేర్కొంది.

ఈ నౌకాశ్రయం అభివృద్ధి, భారతదేశంలోని నౌకాశ్రయాల వృద్ధికి దోహదపడటంతో పాటు, ప్రపంచ షిప్పింగ్ రంగంలో భారతదేశాన్ని ఒక కీలక శక్తిగా తీర్చిదిద్దగలదు.

## వాషింగ్టన్‌లో తొలి దశ వాణిజ్య చర్చలు

**మూడు రోజుల చర్చల కోసం ఏప్రిల్ 20న యుఎస్ కు భారతీయ అధికారులు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (వుదయం):**

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశకు సంబంధించి, అమెరికా అధికారులతో మూడు రోజుల పాటు చర్చలు జరిపేందుకు భారతీయ అధికారులు ఏప్రిల్ 20న వాషింగ్టన్‌కు వెళ్లనున్నారని ఒక అధికారి తెలిపారు. ఈ ప్రతినిధి బృందంలో సుమారు పన్నెండు మంది అధికారులు ఉన్నారు.

ఈ సమావేశం ఏప్రిల్ 20 నుండి 22 వరకు వాషింగ్టన్ డిసిలో జరగనుంది. భారతదేశ ప్రధాన సంధానకర్త దర్పణ్ జైన్ (వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి) ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. కస్టమ్స్, విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు కూడా భారత బృందంలో సభ్యులుగా ఉన్నారు, అని ఆ అధికారి పేర్కొన్నారు.

అమెరికా సుంకాల విధానంలో మార్పులు సంభవించిన నేపథ్యంలో, ఇరు పక్షాలు ఆ ఒప్పందపు ముసాయిదా చట్రాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఒప్పంద పాఠం ఫిబ్రవరి 7న విడుదల చేసిన విషయం తెలిసిందే. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాలపై విధించిన విస్తృత స్థాయి సుంకాలకు వ్యతిరేకంగా అమెరికా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన అనంతరం, ఆ ప్రభుత్వం ఫిబ్రవరి 24 నుండి 150 రోజుల పాటు అన్ని దేశాలపై 10 శాతం సుంకాన్ని విధించింది.

యుఎస్ వాణిజ్య ప్రతినిధి (యుఎస్‌టిఆర్) చేపట్టిన రెండు ఏకపక్ష విచారణలు కూడా ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. యుఎస్ వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద ఆ విచారణల్లో యుఎస్‌టిఆర్ చేసిన ఆరోపణలను భారతదేశం తిరస్కరించింది.



ఆ ఆరోపణలను సమర్థించడానికి తగిన కారణాలను విచారణ ప్రారంభ నోటీసులో పేర్కొనలేదని చెబుతూ, ఆ విచారణలను రద్దు చేయాలని భారతదేశం కోరింది.

ఈ ఒప్పంద చట్రం కింద, భారతదేశంపై విధించే సుంకాలను 50% నుండి 18%కి తగ్గించడానికి యుఎస్ అంగీకరించింది. రష్యా నుండి చమురు కొనుగోళ్ల కారణంగా భారతీయ వస్తువులపై విధించిన 25% సుంకాలను అది ఇప్పటికే తొలగించింది. ఈ ఒప్పందం ప్రకారం, మిగిలిన 25% సుంకాలను 18%కి తగ్గించాల్సి ఉంది.

కొత్త సుంకాల విధానం అమల్లోకి వచ్చిన వెంటనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదురుతుందన్న ప్రభుత్వం అయితే, ఫిబ్రవరి 20న, 1977 నాటి 'అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టంస (ఐఇఇపిఎ) కింద ట్రంప్ విధించిన 'పరస్పర సుంకాల'కు వ్యతిరేకంగా అమెరికా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. దీని పర్యవసానంగా, ఫిబ్రవరి 24 నుండి అమల్లోకి వచ్చేలా, అన్ని దేశాలపై 150 రోజుల పాటు 10 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అధ్యక్షుడు ప్రకటించారు.

ఈ మార్పుల దృష్ట్యా, ఫిబ్రవరిలో జరగాల్సిన భారత్‌అమెరికా ప్రధాన సంధానకర్తల సమావేశం వాయిదా పడింది. వారు ఇప్పుడు 2026 ఏప్రిల్ 20 నుంచి వాషింగ్టన్‌లో సమావేశమవుతారు.

అంగీకరించిన చట్రం ప్రకారం, అన్ని అమెరికా పారిశ్రామిక వస్తువులు డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్ (డిడిజిలు), పశువుల మేతకు వాడే ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా, ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, ఇంకా ఇతర ఉత్పత్తులతో సహా విస్తృత శ్రేణి అమెరికా ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించే లేదా తగ్గించే ప్రతిపాదనను భారత్ చేసింది. రాబోయే ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, సాంకేతిక ఉత్పత్తులు, కోకింగ్ కోల్‌ను కొనుగోలు చేయాలనే తన ఉద్దేశాలను కూడా భారతదేశం వ్యక్తం చేసింది.

అంతేకాదు, భారత్ ఈ ఒప్పందాన్ని ఖరారు చేసినప్పుడు, తన పోటీ దేశాల కంటే సాపేక్ష ప్రయోజనాన్ని కలిగి ఉంది.

ప్రస్తుతం, అమెరికా వాణిజ్య భాగస్వాములందరూ ఏకరీతిగా 10 శాతం సుంకాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ ఒప్పందాన్ని పునఃసమీక్షించి, సవరించాల్సిన అవసరం ఏర్పడింది. కనుక, ఈ ఒప్పందాన్ని పునఃసమీక్షించి, తిరిగి రూపొందించాల్సి ఉంటుంది, అని ఒక ప్రభుత్వ అధికారి పేర్కొన్నారు. ఆ మేరకు మార్పులు వారి (అమెరికా) వైపు నుండే జరుగుతాయి, అని తెలిపారు.

భారత్ విషయానికి వస్తే, ఈ ఒప్పందం ఇంకా కుదరనందున, ప్రస్తుతం ఇందులో ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే, వాటిని ఇప్పుడే సవరించుకునే వెసులుబాటు భారత్‌కు ఉంది, అని ఆ అధికారి వెల్లడించారు.

పరిస్థితులు మారినందున, అమెరికాతో వాణిజ్య ఒప్పందం స్వభావం ఎలా ఉంటుందో చూసేందుకు ప్రతి దేశం యుఎస్‌తో సంప్రదిస్తోంది.

ముఖ్యంగా, 2024-25 వరకు వరుసగా నాలుగేళ్లపాటు అగ్రస్థానంలో కొనసాగిన అమెరికాను అధిగమించి, 2025-26లో చైనా భారతదేశపు అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా అవతరించింది.

గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు దేశం నుండి వెళ్ళే ఎగుమతులు స్వల్పంగా 0.92 శాతం పెరిగి 87.3 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 15.95 శాతం పెరిగి 52.9 బిలియన్ డాలర్లకు చేరాయి. 2024-25లో 40.89 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్య మిగులు, 2025-26 నాటికి 34.4 బిలియన్ డాలర్లకు తగ్గింది.

### కోల్‌కతా పోలీస్ డిప్యూటీ కమిషనర్

## నివాసంలో ఈడీ సోదాలు

**కోల్‌కతా, ఏప్రిల్ 19 (వుదయం):**



మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆదివారం కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. సోదాలు జరిగిన ప్రదేశాలలో బల్లిగంజ్‌లోని కోల్‌కతా పోలీస్ డిప్యూటీ కమిషనర్ శంతను సిన్హా బిస్వాస్ నివాసం, బెహలాలోని సన్ ఎంటర్‌ప్రైజ్ మేనేజింగ్ డైరెక్టర్ జాయ్ కామ్‌దార్ నివాసం ఉన్నాయి.

కేంద్ర దర్యాప్తు సంస్థ మూడు ప్రదేశాలపై సోదాలు నిర్వహించిందని ఏఎన్ఐ వార్తా సంస్థ పేర్కొంది. ఈ మూడింటిలో రెండు బిస్వాస్‌కు, ఒకటి కామ్‌దార్‌కు చెందినవి. సోనా పప్పు, జాయ్ కామ్‌దార్ కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ ఎ) కింద ఈ సోదాలు నిర్వహిస్తున్నారు అని అధికారులు చెప్పినట్లు ఏఎన్ఐ పేర్కొంది.

దాడుల అనంతరం కామ్‌దార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

**పంజాబ్ మంత్రిపై ఈడీ దాడులు**

ఏప్రిల్ 17న, పంజాబ్ ఎమ్మెల్యే, మంత్రి సంజీవ్ అరోరా, అతని వ్యాపార భాగస్వాములు హేమంత్ సూద్, చంద్రశేఖర్ అగర్వాల్‌లకు సంబంధించిన ప్రాంగణాలలో ఈడీ సోదాలు నిర్వహించింది. అధికారుల ప్రకారం, లుధియానా, పంజాబ్‌లోని ఇతర ప్రాంతాల్లోని పలుచోట్ల ఈ దాడులు జరిగాయి.

ఈ దాడులు జరిగిన వెంటనే, ఈడీ చర్య వెనుక రాజకీయ ఉద్దేశం ఉందని ఆప్ నాయకుడు సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరాపై ఈడీ ఇప్పుడు దాడులు చేసింది. ఇది ఒక స్పష్టమైన పద్ధతి. రాష్ట్ర ఎన్నికలకు బీజేపీ తన సన్నాహాలను ఇలాగే ప్రారంభిస్తుంది అంటూ ఆయన ఎక్స్‌పై పోస్టు చేశారు.

తన నివాసంలో ఈడీ జరిపిన దాడులపై స్పందిస్తూ, తాను దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని అరోరా తెలిపారు.

నా నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్య తీసుకుంది. ఒక బాధ్యతగల పౌరుడిగా, నేను ఏజెన్సీలకు పూర్తిగా సహకరిస్తాను, సత్యమే గెలుస్తుందని నాకు నమ్మకం ఉంది, అని అరోరా ఎక్స్‌పై పోస్ట్ చేశారు.

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడైన అరోరా గతంలో 2024లో కూడా ఈడీ చర్యను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో, నివాస ప్రాజెక్టుల కోసం పారిశ్రామిక భూమిని దుర్వినియోగం చేయడం ద్వారా, ఆయనతో సంబంధం ఉన్న కంపెనీలు, ఇతర సంస్థలు ప్రభుత్వ ఖజానాకు నష్టాలు కలిగించాయని, గణనీయమైన నేర ఆదాయాన్ని సంపాదించాయని ఏజెన్సీ ఆరోపించింది.

## ట్రంప్ ఎవరు? పెజెష్కియాన్ సవాలు

**ఇరాన్ అణు హక్కులకు సమర్థన**



**వుదయం డెస్క్, ఏప్రిల్ 19:**

తాము యుద్ధాన్ని కోరుకోవడం లేదని నొక్కి చెబుతూనే, తన ప్రత్యర్థులకు, ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు తీవ్ర హెచ్చరిక జారీ చేస్తూ, ఇరాన్ ఆదివారం నాడు ద్వంద్వ వైఖరిని ప్రదర్శించింది. తెహ్రాన్ శాంతికి కట్టుబడి ఉందని, కేవలం ఆత్మరక్షణ కోసమే వ్యవహరిస్తోందని అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. దురాక్రమణ ఆరోపణలను ఆయన తిరస్కరించారు. అయితే, పెరుగుతున్న ప్రాంతీయ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ చర్యలను, వ్యూహాత్మక వైఖరిని నిశితంగా పరిశీలిస్తున్న క్రమంలో, రెచ్చగొడితే జాతీయ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ఇరాన్ బలగాలు సిద్ధంగా ఉన్నాయని నొక్కిచెబుతూ, ఆ దేశ సైనిక నాయకత్వం సుదీర్ఘ ఘర్షణకు సంసిద్ధతను సూచించింది.

శాంతి ప్రకటన, పదునైన సందేశం

ఇరాన్ శాంతిని ప్రేమించే దేశమని, సంఘర్షణను ప్రారంభించే ఉద్దేశం లేదని మసూద్ పెజెష్కియాన్ అన్నారు. ఇప్పటివరకు తీసుకున్న చర్యలన్నీ ఆత్మరక్షణ కోసమేనని ఆయన నొక్కి చెప్పారు. ముఖ్యంగా జాతీయ విధాన విషయాలలో ఇరాన్ హక్కులను నిర్దేశించే విదేశీ శక్తుల అధికారాన్ని ఆయన ప్రశ్నించారు. అలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లు ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నాయని ఆరోపించారు.

మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని వాషింగ్టన్, టెల్ అవీవ్ ఇటీవల చేపట్టిన చర్యలు అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనలని పెజెష్కియాన్ ఆరోపించారు. మేం ఏ దేశంపై దాడి చేయలేదు, చట్టబద్ధంగా మమ్మల్ని మేం కాపాడుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. అల్ జజీరా నివేదిక ప్రకారం, ఇరాన్ స్టూడెంట్స్ న్యూస్ ఏజెన్సీని ఉటంకిస్తూ పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సాంకేతిక హక్కులను హరించడానికి వాషింగ్టన్‌కు ఎటువంటి సరైన కారణం లేదని ఆయన అన్నారు.

ఈ విషయంపై ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. అమెరికా ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ తన అణు హక్కులను వినియోగించుకోలేదని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారని, కానీ ఏ నేరానికి అలా చేశారో వివరించడం లేదని అధ్యక్షుడు అన్నారు. ఒక దేశం హక్కులను నిరాకరించడానికి ఆయన ఎవరు? అని ఆయన ప్రశ్నించారు. చివరి శ్వాసవరకూ పోరాడతామని ఐఆర్‌జిసి ప్రతిజ్ఞఅమీర్ హతామి అత్యంత దూకుడుతో కూడిన వైఖరిని ప్రదర్శిస్తూ, ఇరాన్ బలగాలు శత్రువులను తమ చివరి శ్వాస వరకు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ప్రకటించారు. సాయుధ దళాలలోని ఇతర విభాగాలతో కలిసి, సైన్యం భూమి, గగనతలం, సముద్రం——అన్ని రంగాలలోనూ పూర్తి సంసిద్ధతతో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకుంటూనే, తన సైనిక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఇరాన్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## భారత్ కు దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:**

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జేమ్యూంగ్ తన మూడు రోజుల పర్యటన నిమిత్తం ఏప్రిల్ 19న న్యూఢిల్లీకి చేరుకున్నారు. పాలెం విమానాశ్రయంలో ఆయనకు ఉన్నత స్థాయి దౌత్య వర్గాలు ఘన స్వాగతం పలికాయి. భారత్‌దక్షిణ కొరియాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ పర్యటన అత్యంత కీలకంగా మారనుంది. అధ్యక్షుడు లీ తన పర్యటనను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్‌తో భేటీతో ప్రారంభిస్తారు. హోటల్ ఒబెరాయ్‌లో జరిగే ఈ సమావేశంలో రేపు ప్రధాని మోడీతో జరగనున్న కీలక చర్చల అజెండాను ఖరారు చేయనున్నారు.

సోమవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో లీ జేమ్యూంగ్‌కు అధికారికంగా సైనిక వందనంతో స్వాగతం పలుకుతారు. అనంతరం ఆయన రాజ్ ఘాట్ సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తారు. హైదరాబాద్ హౌజ్‌లో ప్రధాని నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రక్షణ, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. అనంతరం భారత మండపంలో జరిగే ఇండోకొరియా బిజినెస్ ఫోరమ్‌లో సుమారు 200 మంది కొరియా పారిశ్రామికవేత్తలతో కలిసి పాల్గొంటారు. సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమవుతారు.

ఈ పర్యటన ప్రధానంగా మేక్ ఇన్ ఇండియా 2.0 లో దక్షిణ కొరియా భాగస్వామ్యాన్ని పెంచడంపై దృష్టి పెట్టింది..



1. సెమీకండక్టర్లు భారత్‌లో చిప్ తయారీ కేంద్రాల ఏర్పాటుపై చర్చలు.
2. రక్షణ రంగం యుద్ధనౌకల తయారీ, అధునాతన ఆయుధ సాంకేతికత మార్పిడి.
3. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా సెపా ఒప్పందంపై సమీక్ష.

అధ్యక్షుడు లీ జేమ్యూంగ్ వెంట ఆయన భార్య, దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ హీక్యూంగ్ కూడా ఉన్నారు. ఈ పర్యటన ఇండోపసిఫిక్ ప్రాంతంలో ఇరు దేశాల భద్రత, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు



## ఇరాన్‌తో చర్చల కోసం పాక్ కు విట్కాఫ్, కుష్నర్?

**వుదయం డెస్క్, ఏప్రిల్ 19:**



ఇరాన్‌తో సంఘర్షణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన రెండు వారాల కాల్పుల విరమణ మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో, మధ్యవర్తులు స్టీవ్ విట్కాఫ్, శాంతి మిషన్ల ప్రత్యేక రాయబారి జారెడ్ కుష్నర్ ఇరాన్‌తో చర్చల కోసం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారని అమెరికా మీడియా సంస్థలు ఆదివారం పేర్కొన్నాయి0.

ఇరాన్ యుద్ధాన్ని ముగించేందుకు చర్చలను పునఃప్రారంభించేందుకు అధ్యక్షుడు ట్రంప్ మధ్యప్రాచ్య రాయబారి ఈ వారం పాకిస్థాన్‌కు వెళ్తున్నారని అమెరికా కమాండర్ఇన్‌చీఫ్ ది న్యూయార్క్ పోస్ట్'కు తెలిపారు.

స్టీవ్ రేపు రాత్రి అక్కడికి వెళ్తున్నారు, అని ఆదివారం వైట్ హౌస్ నుండి 'న్యూయార్క్ పోస్ట్'తో జరిపిన ఫోన్ సంభాషణలో ట్రంప్ పేర్కొన్నారు. శాంతి చర్చల రెండవ విడతకు ముందు, ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్ సోమవారం రాత్రి ఇస్లామాబాద్‌లో దిగనున్నారని ఆయన ఈ సందర్భంగా ధృవీకరించినట్లు 'న్యూయార్క్ పోస్ట్' తెలిపింది. మంగళవారం జరగనున్న ఈ చర్చల్లో తన అల్లుడు జారెడ్ కుష్నర్ కూడా పాల్గొంటారని అధ్యక్షుడు తెలిపారు.

అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఇరాన్‌లో "మితవాదులు," "ఉన్మాదుల" మధ్య పోరాటం కొనసాగుతోందని ట్రంప్ అన్నారు. అలాగే, చర్చల కోసం కుష్నర్, విట్కాఫ్ ఇస్లామాబాద్‌కు బయలుదేరుతున్నారని ఆయన ధృవీకరించారు. "మనం చేసుకున్న ఒప్పందం కుదరకపోతే, నేను వారి వంతెనలను, విద్యుత్ ప్లాంట్లను కూల్చేస్తాను," అని ట్రంప్ అన్నారు. వారు దీనిపై సంతకం చేయకపోతే, దేశం మొత్తం పేలిపోతుంది. అని ట్రంప్ అన్నట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. మరే దేశం పైనా ఇంతకు ముందెన్నడూ జరగనంత తీవ్రంగా వారిపై దాడి చేయడానికి మేము సన్నద్ధమవుతున్నాము; ఎందుకంటే, వారి చేతిలో అణు ఆయుధం ఉండనివ్వలేము, అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఆ దేశ ప్రసార సంస్థ తెలిపింది.

ఈ ఒప్పందంలోని "చాలా అంశాలకు" ఇరాన్ ఇప్పటికే అంగీకరించిందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా, ట్రూత్ సోషల్‌పై చేసిన ఒక పోస్ట్‌లో, ఇరాన్ గనుక "ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే," ఆ దేశ ఇంధన , పౌర మౌలిక సదుపాయాలపై దాడితో సహా తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## చార్‌ధామ్ యాత్రకు ఏర్పాట్లు పూర్తి



**వుదయం డెస్క్, ఏప్రిల్ 19:**

హిమాలయాల్లోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాల ద్వారాలు అక్షయ తృతీయ నుంచి తెరుచుకున్నాయి. దీనితో, ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్రకు రంగం సిద్ధమైంది. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం అటు ఆన్‌లైన్, ఇటు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది

**నేడు తెరుచుకున్న ద్వారాలు**

ఈ ఏడాది యాత్ర ఏప్రిల్ 19న అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ప్రారంభం అయింది. అదే రోజున యమునోత్రి, గంగోత్రి ఆలయాల తలుపులు తెరుచుకున్నాయి. ఇతర క్షేత్రాలైన కేదార్‌నాథ్ ఏప్రిల్ 22న, బద్రీనాథ్ ఏప్రిల్ 23న, హేమకుండ్ సాహిబ్ మే 23న ప్రారంభం కానున్నాయి. రిజిస్ట్రేషన్యాత్రికుల రద్దీని నియంత్రించడానికి, భద్రతను పర్యవేక్షించడానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అధికారులు వెల్లడించారు. ఉత్తరాఖండ్ టూరిజం అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా భక్తులు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లో చేసుకోలేని వారి కోసం హరిద్వార్‌లోని రిషికూల్ గ్రౌండ్స్‌లో ఏప్రిల్ 17 నుంచే కౌంటర్లు ప్రారంభమయ్యాయి. హరిద్వార్‌తో పాటు రిషికేశ్, డెహ్రాడూన్‌లోని వికాస్ నగర్‌లో కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. హరిద్వార్‌లో 20 కౌంటర్లు మూడు షిఫ్టుల్లో 24 గంటలూ పనిచేస్తాయి.

**కావాల్సిన పత్రాలు ఇవే..**

రిజిస్ట్రేషన్ కోసం భక్తులు తమ గుర్తింపు కార్డులను (పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు) అందజేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత భక్తులకు క్యూఆర్ కోడ్ కలిగిన ఒక పాస్ జారీ చేస్తారు. యాత్ర మార్గంలోని చెక్ పోస్టుల వద్ద ఈ పాస్‌ను చూపించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ సెంటర్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కుర్చీలు, తాగునీరు, కూలర్లు, ఫ్యాన్ల వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. అలాగే, యాత్ర మార్గమంతటా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్‌పోస్టులు, టూరిస్ట్ పోలీస్ సెంటర్లు, విపత్తు నిర్వహణ బృందాలు (ఎన్‌డిఆర్ ఎఫ్) ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. వేలాది మంది భక్తులు తరలివచ్చే ఈ ఆధ్యాత్మిక యాత్రను సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## మేడారం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి




**– మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క**
**వనదేవతల ప్రాంగణాన్ని మహాద్భుతంగా తీర్చిదిద్దాలని ఆదేశం**
**బాధిత పూజారి కుటుంబానికి ప్రభుత్వ అండ**
**నార్లాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**

**మేడారం/ములుగు, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** మేడారం సమ్మక్కసారలమ్మ వనదేవతల ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రులు సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మేడారం అమ్మవార్లను దర్శించుకుని, అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన ప్రధాన ఆర్చీలను త్వరగా పూర్తి చేయాలి. పూజారుల విన్నపం మేరకు సారలమ్మ గద్దె వద్ద ప్రత్యేక ఆర్చీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. నాణ్యతకు పెద్దపీట, రాతి కట్టడాలలో ఖాళీలు లేకుండా, గద్దెల ప్రాంగణంలో నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలి. రెండో దశ అభివృద్ధి, ఫేజ్ 2 పనుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

**పూజారి కుటుంబానికి భరోసా**

ఇటీవల ప్రమాదానికి గురైన స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి మెరుగైన వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అతనికి అత్యాధునిక కృత్రిమ కాలు ఏర్పాటు చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం:**

అనంతరం నార్లాపూర్‌లో ఆవుల లక్ష్మి రాజు దంపతుల నూతన 'ఇందిరమ్మ ఇల్లు'ను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




**ఆరోగ్యంతో పాటు అనుబంధాలు ముఖ్యం**

**వరంగల్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** వరంగల్ నగరంలోని ఓసిటీ కాలనీలో నిర్వహించిన "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఏడవ విడతలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని కాలనీవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల చరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు శుభ్రత పరిశుభ్రత, వైద్య ఆరోగ్యం, ఆరైవ్ అలైవ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, ప్రజా పాలన కార్యక్రమాలలో స్వచ్ఛత, పరిసరాల శుభ్రత ముఖ్య భాగమని తెలిపారు.

ఓసిటీ కాలనీలో ఏడు విడతలుగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలన, పచ్చదనంపై అవగాహన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలని కోరారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పిల్లలను పాఠశాలకు పంపేటప్పుడు బస్సు డ్రైవర్ల లైసెన్స్, వారి ప్రవర్తన వంటి అంశాలను తల్లిదండ్రులు పరిశీలించాలని అన్నారు. బాలికల వివాహ వయస్సు, ఆరోగ్య పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, టెర్రస్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించాలని సూచించారు.

ఈ సందర్భంగా పచ్చదనం, ప్లాస్టిక్ నిర్మూలనపై ఓసిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి, కాలనీవాసులకు బట్ట సంచులను పంపిణీ చేశారు.

అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఏడు విడతలుగా సుమారు 1500 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను కాలనీలో సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేసినట్లు తెలిపారు. ఓసిటీని ఆదర్శ, ఆరోగ్యవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బజ్జూరి వేణుగోపాల్, ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మారెడ్డి, డిపిఆర్ఓ ప్రేమలత, శానిటరీ ఇన్స్పెక్టర్ భూమయ్య, మున్సిపల్ సిబ్బంది, కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**ఖమ్మం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి ):** స్థానిక జూబ్లీ క్లబ్ దగ్గర జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆదివారం నాడు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది . దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో తీసుకువచ్చి పేద ప్రజలకు ఖమ్మం నగర ప్రజలకు ఇలాంటి సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో జూబ్లీ క్లబ్ సెక్రటరీ మోత్కూరు నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీ గంగిశెట్టి వెంకటేశ్వర్లు ఈసీ మెంబర్స్ వేములపల్లి శ్రీకాంత్ కోట్ల ప్రభాకర్ ఏపూరి రామచంద్రరావు మరియు జూబ్లీ క్లబ్ ఆఫీసర్స్ సిబ్బంది మరియు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అశ్వారావుపేటలో మరో ఉద్యాన కళాశాల



**మంత్రి తుమ్మల ఆదేశాలతో ఏర్పాటు కానున్న కళాశాల.**

**అశ్వరావుపేట ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి ):** అశ్వరావుపేట లో ఉద్యాన కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు సూచనలతో ఈ ఉద్యాన కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైనది రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్ సమీపంలోని రాజేంద్రనగర్, సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాలో ఈ ఉద్యాన కళాశాలలో ఇప్పటికే ఉన్నాయి. ఉద్యాన పంటలకు అనువైన జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఈ సాగు విస్తీర్ణాన్ని పెంచే ఉద్దేశంలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేటలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ ఉద్యాన కళాశాలను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు ఆచార్య జయశంకర్ వ్యవసాయ, కొండా లక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ అధికారులను అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అధికారులు కలిసి ఈ ఉద్యాన కళాశాల ఏర్పాటుపై చర్చించారు. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి అశ్వరావుపేటలో మరో ఉద్యాన కళాశాల ఏర్పాటు కానుంది.అశ్వారావుపేట కల నెరవేరిన వేళ హర్షం వ్యక్తం చేసిన ఆయిల్ ఫామ్ రాష్ట్ర అధ్యక్షులు ఆలా పాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కోయ్యల అచ్యుతరావు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన నర్మెట్ట మండలం హన్మంతాపూర్, తరిగొప్పుల మండల కేంద్రాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, దీనివల్ల రైతులకు వేచి ఉండే సమయం తగ్గుతుందని పేర్కొన్నారు.వసతుల కల్పన, ఎండల తీవ్రత దృష్ట్యా కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. సరిపడా గొనె సంచులు, తాడిపత్రిలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మరమ్మతులు, రవాణా, ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి, తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేజీబీవీ పాఠశాల సందర్శన: భోజన నాణ్యతపై ఆరాఅనంతరం చిల్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ సందర్శించారు.పాఠశాల వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాల

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అధికారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు బీజేపీ కుట్ర

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు



**డిలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోంది. 2024లోనే ఎందుకు అమలు చేయలేదు? బీజేపీని నిలదీసిన ఎంపీ.**

**హనుమకొండ, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని, ఇది మహిళా సాధికారత కోసం తెచ్చిన బిల్లు కాదు.. కేవలం 'డిలిమిటేషన్' ప్రక్రియ ద్వారా రాజకీయ లబ్ధి పొందే కుట్ర అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 2023లోనే అన్ని పార్టీల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును 2024 ఎన్నికల్లోనే ఎందుకు అమలు చేయలేదని ఆమె ప్రశ్నించారు. జనగణన, డిలిమిటేషన్ సాకులు చెబుతూ మహిళల ఆశలను బీజేపీ తాకట్టు పెడుతోందని మండిపడ్డారు.దక్షిణాదిపై వివక్ష, కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధిలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలను డిలిమిటేషన్ పేరుతో శిక్షించడం అన్యాయమన్నారు. దేశ జీడీపీలో కీలక పాత్ర పోషిస్తున్న సౌత్ రాష్ట్రాల ప్రయోజనాలను కేంద్రం దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలోని రాజకీయ శక్తులు బీజేపీకి తలవంచి దక్షిణాది హక్కులను తాకట్టు పెట్టాయని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవం: పార్లమెంట్‌లో తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను కడియం కావ్య తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే ఊరుకోబోమని, ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మౌనం వహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నిబద్ధత: స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావులకే దక్కుతుందని, మహిళా సాధికారతకు కాంగ్రెస్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో ప్రజావాణి - గిరివాణి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ఏటూరునాగారం, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం సోమవారం రోజున నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 0?20వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## గిరిజన దర్బార్‌కు ఘన ఏర్పాట్లు



**ప్రజా సమస్యలపై తక్షణ పరిష్కారానికి కట్టుబాటు: ఐటిడిఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, 19 ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో 20 ఏప్రిల్ 2026 సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈ దర్బార్‌కు సంబంధించి అన్ని శాఖల ఐటిడిఏ యూనిట్ అధికారులు తప్పనిసరిగా సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా భూవివాదాలు, పోడి భూముల సమస్యలు, ఆదాయ మరియు కుల ధ్రువపత్రాల జారీ, పింఛన్ల మంజూరు, ఆరోగ్య సేవల అందుబాటు, విద్యా సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు, గృహ నిర్మాణ పథకాలు, రేషన్ కార్డుల సమస్యలు వంటి వివిధ అంశాలపై గిరిజనులు తమ ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు.గిరిజనులు తమ సమస్యలను స్పష్టంగా వివరించి అవసరమైన పత్రాలను జతచేస్తే సంబంధిత శాఖల ద్వారా వేగవంతంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, వాటికి ప్రత్యేక ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా అనుసరణ చేపడతామని వెల్లడించారు.ఈ దర్బార్‌లో రెవెన్యూ, అటవీ, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ రాజ్, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమ (ఐసీడీఎస్), పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాఖలవారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, ఒక్కో సమస్యను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటిడిఏ సమావేశ మందిరంలో హాజరై, తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డులు, అవసరమైన సిబ్బందితో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దర్బార్ సందర్భంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి వారి సమస్యలను ముందుగా పరిష్కరించాలని సూచించారు. అలాగే, గిరిజన గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కూర్చునే సౌకర్యం, అవసరమైన మార్గదర్శక సిబ్బంది ఏర్పాటు చేయాలని తెలిపారు.గిరిజన దర్బార్‌ను గిరిజనులు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఈ అవకాశాన్ని కోల్పోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ దర్బార్ గిరిజన ప్రజలకు ఒక నమ్మక వేదికగా నిలుస్తుందని, సమస్యల పరిష్కారంలో ఒక మైలురాయిగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే లు

### బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత, పైళ్ళ శేఖర్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం జిల్లా ప్రతినిధి :** మోటకొండూరు మండలం పరిధిలోని అబిద్ నగర్ గ్రామపంచాయతీలోని నిమ్మ నగర్ లో ఆదివారం పోచమ్మ పండుగ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వారితో పాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అబిద్ నగర్, అమ్మనబోలు సర్పంచులు నాయిని అమరావతి రామచంద్ర రెడ్డి, మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్ లు సైరెడ్డి కృష్ణారెడ్డి, కోల కృష్ణ, వార్డు మెంబర్లు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు బీస కృష్ణంరాజు, పన్నాల నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బీస బిక్షపతి, సామజాన్ రెడ్డి, బబ్బూరి సత్యనారాయణ,సామ రవీందర్ రెడ్డి, సిద్ధారెడ్డి, సాయి రెడ్డి మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, కాసుల లవన్ రెడ్డి, ఎగమాటి వేణు రెడ్డి, సంగు శ్రీనివాసరెడ్డి, శిగ సాయికుమార్, జంగారెడ్డి ఎగ్గిడి కృష్ణ, కాదూరి ఎల్లెందర్, బోట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవ్యవస్థలపై రైతుల ఆవేదన

### జూనూతలలో హరీష్ రావు పర్యటన

**నల్గొండ జిల్లా, గుర్రంపోడ్,ఏప్రిల్19(వుదయం):** గుర్రంపోడ్ మండలం జూనూతల గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గత 20 రోజులుగా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, మిల్లుల వద్ద లారీలు అన్‌లోడ్ చేయడంలో ఆలస్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాలు, పచ్చ గింజ పేరుతో కోత విధిస్తున్నారని హరీష్ రావుకు వివరించారు. ధాన్యం కొనుగోళ్లు సకాలంలో చేయకపోవడంతో ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నదాతలు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, భగత్ యాదవ్, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మల్లయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కుమార్‌కు ఘన సత్కారం




**క్రీడా రంగానికి అంకితభావం!**
**డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి..**
**ఉద్వేగాల నడుమ వీడ్కోలు**

**హనుమకొండ, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) :** హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది హైదరాబాద్‌కు బదిలీ అవుతున్న సందర్భంగా, స్థానిక జేఎన్ఎస్ (JNS) స్టేడియంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సమావేశం ఒక అరుదైన వేడుకగా, భావోద్వేగాల కలయికగా నిలిచింది.ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్, నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ అశోక్ కుమార్ కేవలం అధికారిగానే కాకుండా, క్రీడాకారులకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకుడిగా పనిచేశారని కొనియాడారు. గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.సన్మానం అనంతరం అశోక్ కుమార్ మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.

"హనుమకొండ నాకు ఉద్యోగ స్థలం మాత్రమే కాదు, ఒక కుటుంబం. క్రీడాకారులు సాధించిన ప్రతి విజయం నా విజయంగా భావించాను. నాపై ఉంచిన నమ్మకమే నన్ను ఈ స్థాయికి చేర్చింది. ఎక్కడున్నా హనుమకొండ పేరు గర్వంగా వినిపించేలా పనిచేస్తాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, ఇండస్ట్రీ జీఎం నవీన్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్, రెస్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కరీం తదితరులు పాల్గొన్నారు. పలు క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు అశోక్ కుమార్‌ను శాలువాలతో సత్కరించి, స్మృతి చిహ్నాలను అందజేశారు.

## నేడు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన



**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19 (వుదయం జిల్లా ప్రతినిధి)**

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించ నున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు నివాసం నుంచి బయలుదేరి 2.00 గంటలకు బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా 3.00 గంటలకు కాళేశ్వరం ఆలయానికి చేరుకుంటారు.3.05 నుండి 3.25 గంటల మధ్య శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసి, ఆలయంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.3.30 గంటలకు కాళేశ్వరం నుంచి బయలుదేరి 3.45 గంటలకు మహాదేవపూర్ మండలం మేడిగడ్డకు చేరుకుంటారు. అక్కడ 3.45 నుండి 4.30 గంటల వరకు మేడిగడ్డ బ్యారేజ్ ప్రాంతాన్ని పరిశీలిస్తారు.4.35 నుండి 5.30 గంటల వరకు అంబట్‌పల్లి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం 5.35 నుండి 6.00 గంటల వరకు మీడియా సమావేశంలో పాల్గొంటారు.6.00 గంటలకు మేడిగడ్డ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 6.30 గంటలకు కాటారం మండలం నస్తూరపల్లి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ 6.30 నుండి 7.45 గంటల వరకు రైతు భరోసా పథకం రెండో విడత నిధులను విడుదల చేస్తారు.తదుపరి 7.45 గంటలకు నస్తూరపల్లి నుంచి బయలుదేరి రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకుంటారు అని అధికారులు ప్రకటన విడుదల చేశారు.

## నేటి ప్రజావాణి రద్దు



**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్, ఏప్రిల్ 19 (వుదయం జిల్లా ప్రతినిధి ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా (నేడు) అనగా ఏప్రిల్ 20, నుండి వారం రోజులు సంక్షేమ వారోత్సవాలు (సోమవారం మొదటి రోజు (ప్రారంభం) సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,జిల్లా యంత్రాంగం సంక్షేమ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.కావున ప్రజలు ప్రజావాణి దరఖాస్తులతో ఈ సోమవారం కార్యాలయమునకు రావద్దని ఆమె కోరారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## పేదలకు గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాల్వాయి

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని బెజ్జూర్, పెంచికలపేట మండలాల్లోని మారుమూల గ్రామాల్లోని పేదలకు ఆదివారం అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యుత్ స్టావ్ లు, గ్యాస్ సిలిండర్లను జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టింబ్రె వాల్, కాగజ్నగర్ డివిజనల్ అటవీశాఖ శాఖ అధికారి అప్పయ్యతో కలిసి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి బాబు పంపిణీ చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాల్లో పేదలకు సాయం చేయడం అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. బెజ్జూరు మండలం సుస్మీర్, గిర్రగూడ, ఇందిరిగాం,



సలుగు పల్లి ,జైహింద్ పూర్, పెంచికలపేట మండలం అగర్ గూడ గుండె పల్లి గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద మొదటి విడతగా విద్యుత్ స్టౌలు, గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో సోలార్ లైట్లు ఆవిష్కరించారు. అటవీ సిబ్బందికి కిట్లు పంపిణీ చేశారు. అనంతరం బెజ్జూర్ అటవీశాఖ అధికారి కార్యాలయంలో పోడు రైతులు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఎమ్మెల్యే



అటవీ శాఖ అధికారులతో మాట్లాడి పోడు రైతులను ఇబ్బంది పెట్టద్దని కోరారు. నిర్మాణాలను అడ్డుకోవద్దని అధికారులకు సూచించారు. ఐఎస్ఎఫ్ భార్గవ్, పెంచికలపేట అటవీ శాఖ అధికారి అనిల్ కుమార్, బెజ్జూర్ ఇంచార్జ్ అటవీశాఖ అధికారి ముసఫిర్, డిఆర్ఓ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి, సర్పంచులు వడ్డేపల్లి లావణ్య శ్రీనివాస్, కోండ్ర సులోచన భాస్కర్ గౌడ్, అల్లూరి రాజు రాజేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బారాస బహిరంగ సభ విజయవంతం చేయాలి

### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**

జగిత్యాలలో సోమవారం నిర్వహించనున్న బారాస బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని మాజీమంత్రి, బారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టే విధానం తప్ప ఇప్పటి వరకు తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. కెసిఆర్ బయటకు రాడు అని విమర్శలు చేసే కాంగ్రెస్ నాయకులకు కెసిఆర్ జగిత్యాల సభతో బయటికి వస్తున్న అనగానే భయం పుట్టి రేపు ఎల్లుండో రైతుబంధు వేస్తానని ప్రకటించడం హాస్యస్పదమన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు. కెసిఆర్ కిట్టు, దళిత బంధు, వృద్ధులకు పెన్షన్, రైతు బీమా, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, ఈ పథకాల పైన ఇంతకు రెట్టింపు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలన్నిటిని బందు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలకు పనికివచ్చే ఏ ఒక్క ప్రాజెక్టు కట్టకుండానే ఈ రెండున్నర ఏళ్ల కాలంలో మూడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందన్నారుకాంగ్రెస్ పార్టీ పతనం జగిత్యాల నుండే ప్రారంభం అవుతుందన్నారు.జగిత్యాలలో జరిగే బారాస బహిరంగ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కెసిఆర్ సమక్షంలో పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్,గందె మహేశ్, మైనార్టీ నాయకులు మీర్ సౌఖత్ ఆలీ, నారదాసు వసంతరావు, గూడెల్లి రాజ్ కుమార్, పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**జగిత్యాల, వుదయం ప్రతినిధి:**

సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం అసోసియేషన్ కార్యాలయం లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక కమిషన్ ఉంటేనే సీనియర్ సిటిజెన్ల హక్కులు పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.రాష్ట్రం లో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడినా వారి మృతి పై విచారణ జరిపించాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని, హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని,వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం లో కేంద్రం 2019లో చేసిన ప్రయోజనకర సవరణల బిల్లు ను 7ఏళ్ళు గడిచినా పార్లమెంట్ లో పెట్టి అమోదింప జేయక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావ్, కార్య నిర్వాహక కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ, ఎం. డి. యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బాల సంకుల రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, కార్యదర్శి దుబ్బేశమ్,నాయిని సంజీవ రావు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన వరాహ పురాణ సప్తాహం

**కోరుట్ల (వుదయం ప్రతినిధి)**

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీ వరాహ మహాపురాణ సప్తాహం భక్తులను అలరించింది శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ చెప్పిన సప్తాహప్రవచనం ఆద్యంతం భక్తులను ఆకట్టుకున్నది సముద్ర గర్భంలో రాక్షసులు దాచిన ధరణి మాతను రక్షించడానికి విష్ణుమూర్తి వరాహ పూర్తిగా అవతరించిన తీరు మహేశ్వరశర్మ వివరించారు ధరణి మాతకు భూవరాహ మూర్తి వివరించిన ఎన్నో విషయాలను ఈ పురాణం ఆధారంగా భక్తులకు రమణీయంగా మన జీవితంలో మాయ మోహం అనే అడ్డంకులను దాటితేనే అనుకున్న




లక్ష్యాలను ముక్తి మార్గాన్ని మనం సాధించగలమని మహేశ్వరశర్మ అద్భుతంగా వివరించారు పురాణ ప్రవచన సప్తాహ ముగింపు సందర్భంగా ప్రత్యేక గురుపూజ గురువందనం కార్యక్రమాలను శ్రద్ధ భక్తులతో నిర్వహించారు సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం పురాణ కమిటీ చైర్మన్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ పురాణ కమిటీ కన్వీనర్ ఎలిమి బుచ్చన్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పడిగెల పవన్ నిర్వాహకులు రుద్ర సుధాకర్ మంచాల రాజలింగం గుండేటి భృగు మహర్షి గుంటుక ప్రకాష్ అల్లాడి ప్రవీణ్ తోకల రమేష్ ఎనగందుల శ్రీనివాస్ ఎనగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మొహమ్మద్ ఘూజీకి టీయూ పాలక మండలి సభ్యునిగా నియామకం

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియమితులైన మొహమ్మద్ ఘూజీ, తెలంగాణ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీని ఆయన నివాసంలో ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని



స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ఘూజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 20 లోగా దరఖాస్తులు తొలి జాబితాలో పరిశీలన: డిపిఆర్ఓ జగన్

**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)**

ఏప్రిల్ 20 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించి, దరఖాస్తులతో పాటు సంబంధిత ఒరిజినల్ మేనేజ్మెంట్ లేఖలను డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేసిన మీడియా ప్రతినిధుల పేర్లు మొదటి జాబితా కొరకు పరిశీలన చేసి కమిటీ ఆమోదం మేరకు అక్రెడిటేషన్ లు మంజూరు చేయనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి బి. జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న అక్రెడిటేషన్ కాలపరిమితి ఏప్రిల్ 30తో ముగియనున్నందున నూతన అక్రెడిటేషన్ లు జారీ చేయవలసి ఉన్నదని, మీడియా ప్రతినిధుల అక్రెడిటేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ఏప్రిల్ 20 లోగా వచ్చిన పేర్లను మొదటి జాబితాలో, తదుపరి వచ్చే దరఖాస్తులు, మేనేజ్మెంట్ లేఖలను రెండవ విడతలో పరిశీలించ నున్నట్లు తెలిపారు. జిరాక్స్ లేదా కలర్ జిరాక్స్ మేనేజ్మెంట్ లేఖలను పరిగణలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.అర్హత గల మీడియా ప్రతినిధులు సూచించిన మార్గదర్శకాలను అనుసరించి దరఖాస్తులు సమర్పించాలని డీపీఆర్ఓ జగన్ ఆ ప్రకటనలో కోరారు.

## ఆకునూరు జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**

సైదాపూర్ మండల్ ఆకునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 199697 లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జరిగింది. ఈ ఆత్మీయ పలకరింపులతో మధుర జ్ఞాపకాలు, పరిచయ కార్యక్రమాలతో ఆత్మీయ సమ్మేళనం ఉత్సావంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి అధ్యాపకులను సన్మానించారు.



## మోడల్‌స్కూల్ నిజాంసాగర్ మండలానికే ఆదర్శం

**నిజాంసాగర్, (వుదయం ప్రతినిధి):**

నిజాంసాగర్ మోడల్ స్కూల్ యావత్ నిజాంసాగర్ మండలానికే గర్వకారణమని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లిఖార్జున్ అన్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని సుల్తాన్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కే. చాంద్ పాషా కుమార్తె సానియా, నిజాంసాగర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చదువుతూ విద్యలో విశేష ప్రతిభ కనబరిచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 950/1000 మార్కులతో కాలేజ్ టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థి సానియాను మల్లిఖార్జున్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న మోడల్ స్కూల్ నుంచి ఇంత మంచి ఫలితం రావడం ఆ పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, విద్యార్థుల కృషి ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని



కొనియాడారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు స్వయంగా సానియాను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఆమె సాధించిన అద్భుత విజయాన్ని కొనియాడుతూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొని సానియాకు శుభాకాంక్షలు తెలిపారు.

## హిందువుగా జీవించు..హిందువునని గర్వించు..

### హిందువులు ఐక్యంగా మెలగాలి బాలయోగి కృష్ణ మహారాజ్





**నిజాంసాగర్ (వుదయం ప్రతినిధి) :** ప్రస్తుత సమాజంలో ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ హిందువుగా జీవించాల్సిన అవసరం ఉందని శ్రీ లింగేశ్వర గుట్ట ఆశ్రమం వ్యవస్థాపకులు బాలయోగి కృష్ణ మహారాజ్ పేర్కొన్నారు. మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన జై హనుమాన్ హిందూ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆర్ఎస్ఎస్ స్థాపనకు వందేళ్లు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బాలయోగి కృష్ణ మహారాజ్ మాట్లాడుతూ హిందూ సమాజం జాగృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు తన కుటుంబంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని, పిల్లలను ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.భారతదేశానికి హిందూ ధర్మం, సంస్కృతి ఆత్మ, ప్రాణమని ఆయన పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేసి ఐక్యపరిచి దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇటువంటి సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసేలా ధార్మిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ కళాశాల ప్రముఖ్ ఉల్లెంగ ముత్యం, మండల హిందూ సమాజ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు రవి కిరణ్, భాను ప్రకాష్, రాజా గౌడ్ స్వామి, బాలరాజ్, కొండ అనిల్ సెట్, ఓంకార్, సంతు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలవాడ బస్తీలో హిందూ సమ్మేళనం






**కోరుట్ల (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ ముత్యాలవాడ బస్తీలో హిందూ సమ్మేళనం నిర్వహించారు ముందుగా లలిత సహస్ర నామ పారాయణంతో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి వచ్చిన కాశీ పీఠాధిపతి శ్రీ దండి స్వామి ప్రధాన వక్త డాక్టర్ బి శంకర్ మహిళా వక్త పూర్ణిమా చౌదరి స్థానిక వినాయక మందిరంలో దర్శనం చేసుకుని గోపూజ తో పాటు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు ఈకార్యక్రమంలో చిన్నారుల భరత నాట్యం తనుగుల రాజశేఖర్ దేశ భక్తి గానం ఆహుతులను అలరించాయి ఈ కార్యక్రమానికి విచ్చేసిన దండి స్వామి మాట్లాడుతూ మన హైందవ ధర్మం యొక్క గొప్పతనాన్ని విశిష్టతలను వివరించారు ప్రతి తల్లి తన పిల్లలకు మన సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని విశిష్టతలను వివరిస్తూ వాటిని ఆచరింపజేసి ఒక ఛత్రపతి శివాజీ జిజియ భాయిలా తీర్చి దిద్దాలని దిశా నిర్దేశం చేశారు ధర్మానికి దేశానికి ఆపద వస్తె ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మనకు దైవ భక్తి ఎంత ముఖ్యమో దేశ భక్తి అంతకన్నా ముఖ్యం అని అన్నారు అలాగే మహిళా వక్త పూర్ణిమా మాట్లాడుతూ చౌదరి కుటుంబం కుటుంబ యొక్క విశిష్టతలను వివరించారు ప్రధాన వక్తగా విచ్చేసిన కరీంనగర్ విభాగ్ సంఘచాలకులు డాక్టర్ శంకర్ ఆర్ ఎస్ ఎస్ యొక్క ఏర్పాటుకు అవసరం అయిన పరిస్థితులను గత వంద సంవత్సరాల సంఘ ప్రయాణాన్ని సమాజంలో ఆశించిన సాధించిన విజయాలను తెలియచేశారు ప్రతి తల్లి తమ పిల్లలను శాఖకు పంపించాలని అలా శాఖకు వెళ్లిన పిల్లలు క్రమ శిక్షణతో పాటు మానసికంగా శారీరకంగా వికాసం చెంది ప్రయోజకులు అవుతారని శాఖ యొక్క గొప్పతనాన్ని వివరించారు ముఖ్యంగా యువత వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అది మన సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు యువత భావి భారత నాయకులనీ వారు స్వామి వివేకానంద వలె సన్మార్గంలో నడుస్తూ దృఢమైన దేహం వజ్రతుల్యమైన మనస్సును కలిగి ఉండాలని వారిని ఆదర్శంగా తీసుకొని స్వామి వివేకానంద వలె ధర్మం కోసం నిలబడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ముత్యాలవాడ బస్తీలోని 9 ఉప బస్తీల నుండి ప్రజా ప్రతినిధులు ప్రముఖులు ప్రజలు సుమారు వెయ్యి మంది పాల్గోన్నారు కార్యక్రమం అనంతరం అందరికీ అల్పాహార ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు శీలం జయలక్ష్మీ వేణుగోపాల్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ టేకుల శిరీష నరేష్ గుగులావత్ శ్రీకాంత్ ఆర్ఎస్ఎస్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ రాజ గంగాధర్ నగర సహ బౌద్ధిక్ ప్రముఖ్ రొండి రవి సమ్మేళన సమితి అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ కార్యదర్శి నీలి ఆంజనేయులు కోశాధికారి గాంధారి సత్యనారాయణ రాదరపు సత్యనారాయణ మాడవేణి నరేష్ నీలి శ్రీనివాస్ చలిగంటి వినోద్ బోగ అజయ్ మనోజ్ కోనేటి వేణు సిహెచ్ రాజశేఖర్ గుద్దేటి రాజేందర్ సతీష్ వివిధ కమిటీ సభ్యులు హిందూ ధార్మికవేతలు మహిళ ప్రతినిదులు పటేల్ యూత్ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## లక్ష్మీదేవి ఆలయంలో.. మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు

### - భక్తిశ్రద్ధలతో సరస్వతీ యజ్ఞం



**ధర్మపురి, (వు దయం ప్రతినిధి):**

ధర్మపురి క్షేత్రంలో స్థానిక శ్రీ మహా లక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆదివారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అనంతసాగర్‌లోని శ్రీ సరస్వతి అమ్మవారి క్షేత్రం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే 518వ సరస్వతి యజ్ఞం ఈసారి ధర్మపురిలో కొలువై ఉన్న మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు.యజ్ఞం సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సరస్వతి యజ్ఞంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న ఈ యజ్ఞంలో పాల్గొనడం అదృష్టంగా భావి స్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల. దినేష్,పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## పద్మశాలి పేద విద్యార్థులకు చేయూత

- బోల్లిబత్తుల దేవదాస్

గజ్వేల్/ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన సామల ప్రణయ్ (తల్లిదండ్రులు: శ్రీదేవి, నర్సింలు)ను సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకర్ సామల ప్రణయ్‌ను శాలువాతో సత్కరించి, 3,000 రూపాయల నగదు పారితోషికాన్ని అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం పేద విద్యార్థులకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాసు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆగిపోయే పరిస్థితి ఉన్న విద్యార్థులు సంఘాన్ని సంప్రదించాలని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. త్వరలోనే పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు, కోశాధికారి దేవసాని హనుమన్ దాస్, మరియు కుల పెద్దలు తుమ్మ శ్రీను, గుండు కృష్ణ, గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి





- శ్రీ ఆచార్య కృష్ణానంద స్వామి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్‌లో భారత్ విశ్వగురుస్థానంతో పూర్వవైభవాన్ని సంతరించుకోవడం ఖాయమని శ్రీగిరి అష్టలక్ష్మి క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పూజ్య శ్రీ ఆచార్య కృష్ణానంద స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జిల్లా లోని బిజినేపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో ఘనంగా హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ ఆచార్య కృష్ణానంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.హిందువులంతా ఐక్యత ఉండాలని మన ధర్మాన్ని మనం మరిచి పోకూడదని చెప్పారు.సంస్కృతి సాంప్రదాయాలను పట్టించుకోకుండా ఎక్కడ సంతోషం ఉన్నదో అక్కడ సుఖాల కోసం తాపత్రయ పడడం సరికాదు అన్నారు. 84 జీవులలో ఒకటైన మనం జ్ఞానాన్ని కలిగి ఉన్నామని, మన పిల్లలను మనం ఎల్లప్పుడూ గమనిస్తూ మంచి దారిలో నడిచేలా చూడాలన్నారు. హిందూ ఆడబిడ్డలు లవ్ జిహాద్ చేతిలో మోసపోతున్నారని, వారి వలలో ఆడబిడ్డలు పడకుండా వారిని తల్లిదండ్రులు చైతన్యవంతులను చేయాలని సూచించారు. సరైన సమయంలో మన పిల్లలకు వివాహాలను జరిపిద్దాం అని, కుటుంబ నియంత్రణ కేవలం హిందువులకి ఎందుకని ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలల్లో చదివించి సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిద్దామని స్వదేశీ వస్తువులను వాడాలని కోరారు.హిందూ ధర్మం సంస్కృతి సనాతనమైనది. అది కేవలం గతం కాదు, ఈ దేశపు వర్తమానం అలాగే భవిష్యత్తు కూడా. నేటి వేగవంతమైన ప్రపంచంలో మన మూలాలను గౌరవించుకుంటూ, ఐకమత్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముఖ్య వక్తగా హాజరైన చామర్తి దేవేందర్ రాజు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ సమ్మేళనాల ద్వారా ఐదు ముఖ్యమైన జీవన సూత్రాలను, అవే పంచపరివర్తన్ అంటే సామాజిక సమరసత, కుటుంబ ప్రభోధన్, పౌరవిధులు, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు సూత్రాల ద్వారా సమాజంలో మార్పు జరగాలని వాటన్నింటితో కూడిన బలమైన సమాజం రావాలని కోరారు. కులం,వర్గం, ప్రాంతం, భాష పేరుతో విడిపోవడం మన బలహీనత కాకూడదని"గడప లోపల కులం గడప దాటితే హిందువులం" అనే నినాదం మన గుండెల్లో ప్రతిధ్వనించాలి అని పిలుపునిచ్చారు.పర్యావరణాన్ని కాపాడుదామని స్వదేశీ వస్తువులనే వాడదామని లేదంటే స్వాతంత్రానికి ముందు జీవించిన జీవితాన్ని గడపాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఇంటి నుండి ఒక ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ తయారైతే ఈ దేశం ఎంతో ఎదుగుతుందన్నారు. కులం పేరుతో కాకుండా హిందుత్వం పేరుతో కార్యక్రమాలను జరుపుకోవాలని కోరారు. హిందూ సంస్కృతిక సాంప్రదాయాలను చిన్నప్పటినుండే చిన్నపిల్లలకు సరైన పద్ధతిలో తెలియజేయాలన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి కొనసాగుతుందని, వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక సంస్థగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. హిందూ సమ్మేళనం సభ ద్వారా మరోసారి పౌరుల్లో ప్రేరణాశక్తిని రగిలించినట్లయ్యిందన్నారు. మన మధ్య ఎన్ని అంతరాలు ఉన్నా, సమాజ హితం కోసం వాటన్నింటినీ పక్కన పెట్టాలి. విభజనలను వీడి, విద్వేషాలకు తావు లేకుండా, ఒకరికొకరు తోడుగా నిలిచే సమసమాజాన్ని నిర్మించడమే ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు .హిందూ ధర్మం అనే సముద్రంలో మనమంతా చిన్న చిన్న బిందువులం ,ఆ బిందువులన్నీ కలిస్తేనే ఒక మహా ప్రవాహం ఏర్పడుతుంది. ఆ ప్రవాహమే మన సంస్కృతిని, సంప్రదాయాలను భావి తరాలకు అందిస్తుంది అని చెప్పారు. కార్యక్రమంలో సభాధ్యక్షులుగా మాంకాల నగేష్, సర్పంచ్ జాలం నాగయ్య యాదవ్, కార్యదర్శి తిమ్మగాళ్ల శ్రీను, మహిళా వక్తగా ధనాల పూర్ణిమ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు, హిందూ సంఘాల సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## ఓటమి విజయానికి పునాది గెలుపు

- ఓటములను సమానంగా స్వీకరించాలి క్రీడాస్ఫూర్తి చాటిన బికేఎంఆర్ టి 20 టోర్నమెంట్

గద్వాల, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా: క్రీడాకారులు గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించాలనే ధోరణి పెంపొందించుకోవాలని బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. ఓటమి భవిష్యత్ విజయాలకు పునాది అవుతుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బికేఎంఆర్ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ టి 20 క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి. విజేత జట్టుకు రూ.2,22,222, రన్నరప్ జట్టుకు రూ.1,11,111 నగదు బహుమతులు ప్రకటించారు రెండవ రోజు జరిగిన తొలి మ్యాచ్‌లో మీనాక్షి లాడ్జ్, అచ్చంపేట జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన మీనాక్షి లాడ్జ్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులు సాధించింది. లక్ష్య ఛేదనలో అచ్చంపేట జట్టు 15.5 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌట్ అయింది మీనాక్షి లాడ్జ్ కెప్టెన్ రిషికేత్ సిసోడియా 35 బంతుల్లో 67 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచారు.

## 5 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ 15 లక్షల వరకు ఉచిత వైద్య సహాయం



నారాయణపేట, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): కోయిలకొండ మండల కేంద్రంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న విలేకరుల వారికి 15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ 15 లక్షల వరకు ఆసుపత్రి ఖర్చులకు నారాయణపేట మాజీ శాసనసభ్యులు, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి తన సొంత డబ్బులతో కోయిలకొండ ప్రెస్ మిత్రులకు ఇన్సూరెన్స్ చేపించి ఆదివారం వారికి ఇన్సూరెన్స్ బాండ్స్ అందించారు.కోయిల కొండ మండల ప్రెస్ మిత్రులు మాట్లాడుతూ మా లాంటి సాధారణ కుటుంబాలకు అండగా నిలిచి 15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ 15 లక్షల వరకు ఆసుపత్రి ఖర్చులకు ఎంతో మంది కుటుంబాలకు మోయలేని ఆర్థిక బారాన్ని తగ్గించి ఇన్సూరెన్స్ చేయించడం మాలాంటి విలేకరులకు మీరు చేసిన సహాయం ఎప్పటికి మరువలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ పదవులపై ఉత్కంఠ...!









వికారాబాద్, ఏప్రిల్ 19 (వుదయం బ్యూరో): కో ఆప్షన్ పదవుల భర్తీపై ఉత్కంఠ నెలకొన్నది. అధికార కాంగ్రెస్‌లో ఆశావాహులు చాలా మంది ఇప్పటికే ఆశలు పెట్టుకున్నారు. మున్సిపాలిటీలో నాలుగు కో ఆప్షన్ పదవులు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం కో ఆప్షన్ పదవుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది ఈ నేపథ్యంలో వికారాబాద్ లో కోఆప్షన్ పదవుల ఎంపిక పట్ల అధికార పార్టీ కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. వికారాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 34 వార్డులు ఉండగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కవసరం చేసుకున్న విషయం విధితమే. మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి లు ఎంపికయ్యారు. ఆ తర్వాత కో ఆప్షన్ పదవుల ఎంపిక కోసం ఎదురు చూస్తున్నారు. ఈతతంగం పూర్తయితే ఇక మున్సిపాలిటీ పాలన పరంగా ముందుకు కొనసాగుతుంది. నిబంధనలకు సంబంధించి గతంలో కొనసాగించిన విధానాన్నే అనుసరిస్తామని ప్రభుత్వం ఇది వరకే జీవో జారీ చేసింది. దీంతో 4 పదవుల్లో రెండు మహిళలకు కేటాయించనున్నారు. మరో రెండు పదవులుఅనుభవజ్ఞుల కోటాలో, రెండు పదవులు మైనార్టీ కోటాలో అవకాశం ఉంటుంది. అనుభవజ్ఞుల కోటాకు సంబంధించి ఐదేళ్ల ప్రజాప్రతినిధిగా అనుభవం ఉండాలి. మూడు సంవత్సరాలు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్( న్యాయవాది)గా పని చేసిన అనుభవం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసి రిటైర్డ్ అయి మున్సిపల్ పరిపాలనపై అనుభవం కలిగిన వారు అర్హులుగా ఉంటారు. రెండు మైనార్టీ కో ఆప్షన్ పదవుల్లో ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ, పార్సి, సిక్కు వర్గాలకు అర్హత ఉంటుంది. ఇందులో అనుభవజ్ఞుల కోటాలో ఒకరు, మైనార్టీ కోటాలో ఒకరు, మహిళలకు కేటాయించనున్నారు. రెండు పదవులు మైనార్టీలకు, రెండు పదవులు జనరల్ కేటగిరీలో ఏర్పాటు చేయబోతున్నారు. ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులను హోప్షన్స్ సభ్యులుగా ఎంపిక చేసే క్రమంలో కసరత్తు కొనసాగుతోంది. అయితే క్రిస్టియన్, మైనార్టీ కోటాలో క్రిస్టియన్ కోటాలో దీపు పేరు వినిపిస్తుండగా, మైనార్టీ కోటాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చాలామంది పేరు వినిపిస్తున్నాయి. అబ్దుల్ ఖాలీద్, ఆసిబ్, రహీం, హాజీ పాషా అదేవిధంగా జనరల్ కేటగిరీలో మాజీ కౌన్సిలర్లు బోందాల శ్రీనివాస్, శేషగిరి పేర్లు వినిపిస్తున్నాయి. అయితే ఇద్దరిలో అవకాశం అధిష్టానం ఎవరికి ఇస్తుంది అన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఇంకా మరి కొంతమంది లోపకారిగా ప్రయత్నాలు జరుపుతున్నారు. అదేవిధంగా మహిళల కోటా విషయంలో ఇంకా ఎవరి పేరు తెరపైకి రాలేదు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీ కార్యాలయం నుండి నోటిఫికేషన్ విడుదలైన ఏడు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారు. నామినేషన్లు స్వీకరించి ఆ తర్వాత స్క్రూట్ ని అనంతరం తీర్మానం ఉంటుంది. కో ఆప్షన్ సభ్యుల ఎంపికలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించే అవకాశం లేకపోలేదు. నామినేషన్లు ఎవరు వేసుకున్నప్పటికీ ఎంపిక ప్రక్రియలో కౌన్సిలర్ల మద్దతు చాలా ప్రధానంగా ఉంటుంది. వారు తిరస్కరిస్తే కోఆప్షన్ పదవి గోవిందా అవుతుంది. అదేవిధంగా అధిష్టానం కూడా ఎవరెవరి పేర్లు ప్రపోజల్స్ చేస్తుంది అన్న విషయం కూడా స్పష్టంగా ఇంకా తెలియ రాలేదు. నాయకులు కొందరు చీలి ఇరువురి పక్షాన వేర్వేరుగా అంతర్గత మద్దతు తెలియజేస్తున్నట్లు తెలుస్తోంది. పదవుల ఎంపికపై నేడో రేపో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి..



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- టిఆర్ఎస్ నేత నాగులు నాయక్

వెల్దండ, ఏప్రిల్ 19 (వు దయం) : మండల పరిధిలోని సిలోని బండ తండ గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రత్లవత్ చంప్లి మరణించడం జరిగింది వెల్దండ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లచ్చిరాం నాయక్ ద్వారా విషయం తెలుసుకున బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి నాగులు నాయక్ 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు యువ నాయకులు మల్లేష్ నాయక్ హేమ్లా నాయక్ రఘు నాయక్ రాములు నాయక్ సురేష్ నాయక్ కలిసి వారి కుటుంబానికి పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.




## నగరంలో పండుగల హ్యాపీ సండే

మహబూబ్ నగర్, ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ద్వారా నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం అద్భుతంగా సాగింది . నగర వాసులందరినీ ఒకే చోట చేర్చి, ఉత్సాహాన్ని నింపడంలో ఈ వేడుక అద్భుతంగా జరిగింది.ఈ కార్యక్రమంలోమేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్ లు ప్రజలతో కలిసి సందడి చేశారు. చిన్నారుల ఆటపాటలు, డ్యాన్స్‌లు కేరింతలతో హ్యాపీ సండే కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది పిల్లలతో కలిసి తల్లిదండ్రులు సరదాగా గడిపారు. స్థానిక కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ద్వారా ఉల్లాస పరిచారు.నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం, ఉల్లాసం కోసం ప్రత్యేక ఆకర్షణలు ఒత్తిడి లేని జీవనం, స్నేహపూర్వక వాతావరణమే లక్ష్యంగా సాగిన హ్యాపీ సండే కార్యక్రమం అందరికీ ఒక తీపి జ్ఞాపకంగా మిగులుతుందని అన్నారు.

## సమాజ సేవలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి



- మంత్రి వివేక్
- పాత బస్టాండ్ వద్ద మజ్జిగ వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి

సిద్దిపేట, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే కాంగ్రెస్ కార్యకర్తలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఎల్లప్పుడూ ముందుండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ వితరణ కేంద్రాన్ని (చలివేంద్రాన్ని) నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఎండ తీవ్రత దృష్ట్యా సామాన్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు, మజ్జిగ వితరణ కేంద్రాలు ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఎండలు మండిపోతున్న తరుణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరిన్ని సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. వేసవిలో మజ్జిగ తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ఈ కేంద్రం ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, ఎండీ కలీం, మీసం మహేందర్, ముద్దం లక్ష్మి, ఎండీ మాజీ ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ జానీ, ఎండీ సజ్జు, ఎండీ షఫీ, బొమ్మల శేఖర్, మహేందర్, ఎండీ గబ్బర్, ఎండీ మోస్, ఎండీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఇన్‌స్పెక్టర్ మల్లేశం గౌడ్‌కు రాష్ట్ర స్థాయి పురస్కారం

- మానవ అక్రమ రవాణా నిరోధంలో విశేష సేవలకు గుర్తింపు
- మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు ప్రధానం
- ఏహెచ్‌టీయూ బృందాన్ని అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్




సిద్దిపేట, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశం గౌడ్ తన అద్భుతమైన పనితీరుతో రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంలో ఆయన చేసిన విశేష సేవలకు గాను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌చార్జ్‌గా మల్లేశం గౌడ్ బాధ్యతలు నిర్వహించిన కాలంలో ప్రదర్శించిన నిబద్ధతను ప్రభుత్వం కొనియాడింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్లను జిల్లాలో అత్యంత సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అదృశ్యమైన చిన్నారులు, వీధి బాలలు మరియు బాల కార్మికులను గుర్తించి, వారిని సురక్షితంగా రక్షించి తిరిగి వారి కుటుంబాలకు చేర్చడంలో విశేష కృషి చేశారు. మహిళలు, పిల్లల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సామాజిక స్పృహతో కూడిన పోలీసింగ్‌ను అమలు చేశారు

**సీపీ అభినందనలు:** ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ **రష్మీ పెరుమాళ్, మల్లేశం గౌడ్‌ను మరియు ఏహెచ్‌టీయూ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో అత్యంత వెనుకబడిన, అభాగ్యులైన పిల్లల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న అధికారుల సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆమె కొనియాడారు. ఈ రాష్ట్ర స్థాయి అవార్డు దక్కడం పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

## ఎమ్మెల్యే సహకారంతో ఓగిపూర్ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా



- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేస్తా
- గ్రామ సర్పంచ్ నారాయణ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి

తాండూర్, రూరల్ వుదయం ఏప్రిల్ 19: ఓగిపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఓగిపూర్ గ్రామ సర్పంచ్ నారాయణ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం భోగిపూర్ గ్రామంలో నుండి లక్ష్మి (బాయి) వరకు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు వేసవినీ దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీతి ఇబ్బందులు లేకుండా నీటి సౌకర్యము కల్పిస్తామని అన్నారు వేసవికాలం ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు



## రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ.. రైతులను ఇబ్బంది పెడుతున్నారు

- అసెంబ్లీలో హరీష్ రావు ఒత్తిడితోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- రాష్ట్ర వాటా కొనుగోళ్లపై స్పష్టత లేక మార్కెట్లలో రైతుల ఆందోళన
- వెంటనే కొనుగోలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం: మచ్చ వేణుగోపాల్ రెడ్డి



సిద్దిపేట, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, గుడాల శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు విమర్శించారు. ఆదివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.హరీష్ రావు పోరాటంతోనే కేంద్రాల ప్రారంభం :రైతులు ఎంతో కష్టపడి పండించిన పొద్దుతిరుగుడు, మక్కజొన్న పంటలను మార్కెట్లకు తీసుకొచ్చి కుప్పలు పోసుకున్నా.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని వారు మండిపడ్డారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి తీసుకురావడంతోనే ప్రభుత్వం దిగివచ్చి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు.రాష్ట్ర వాటా కొనుగోలు ఎప్పుడు? ప్రస్తుతం మార్కెట్ యార్డుల్లో కేవలం కేంద్ర ప్రభుత్వ వాటా కొనుగోలు ప్రక్రియ మాత్రమే పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కొనుగోళ్లపై ఎటూ తేల్చకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లలో కుప్పలు అలాగే ఉండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తన వాటా కింద రావాల్సిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు వేణు, మనోజ్ గౌడ్, పర్శరాములు గౌడ్, నరేష్ సందేప్, అమర్, శ్రీకాంత్, సతీష్‌రెడ్డి ఉన్నారు.

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం




- పండ్లు పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక, ఏప్రిల్ 19(వుదయం ): దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)లో ప్రత్యేక సేవా కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. "ప్రజలకు సేవ చేయడం కంటే గొప్ప పండుగ లేదు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలిచే నాయకుడు" అని తెలిపారు. అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి, సర్పంచులు నీల ప్రభాకర్, అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్, సతీష్, దేవస్థానం డైరెక్టర్ పుదోజి ప్రభాకర్ చారి, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస గౌడ్, మాజీ సర్పంచులు గుండా శంకర్, పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తె వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితుని కుటుంబానికి
# అండగా నిలిచిన మిత్రబృందం



**శంకరపట్నం, వుదయం ప్రతినిధి:** స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి నుండి కలిసి చదువుకున్న మిత్రబృందం అండగా నిలిచారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ వహీద్ ఇటీవల వడదెబ్బ తగిలి అశ్వతతకు గురై చికిత్స పొందుతూ గుండెపోటుతో, మృతి చెందగా చిన్ననాటి నుండి కలిచి విద్యను అభ్యసించిన మిత్ర బృందం 1994 1995 సంవత్సరం 10వ తరగతి కలిసి చదువుకున్న స్నేహితులందరూ వహీద్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచి తమ వంతు సహాయముగా బియ్యం, 22000 నగదును అందజేసినట్లు పదవ తరగతి మిత్ర బృందం సభ్యులు తెలిపారు. పదవ తరగతి మిత్ర బృందం సభ్యులు తుమ్మ సుధాకర్ ఎండి జహీర్, మేద్దుల వెంకన్న, కల్లూరి శ్రీనివాస్, చీకట్ల రాజమౌళి, సతీష్ తదితరులు ఉన్నారు.



### పరిసరాల పరిశుభ్రత
# అందరి బాధ్యత

## ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకే పట్టణంలోని సంతోషిమాత ఘాట్, మంగళఘా ట్ ప్రాంతాల్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్ర మాన్ని నిర్వహించారు.చైర్‌పర్సన్ స్వయంగా చీపురు పట్టి పరిసరా లను శుభ్రం చేసి అందరికీ ఆదర్శం గా నిలిచారు. కలిసికట్టుగా నదీ తీరంలోని ఘాట్ల వద్ద పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రజాప్రతినిధులు, స్థానికులు తొలగించారు.పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు, స్థానికులు పరిసరాలను అపరిశుభ్రం చేయవద్దని, ప్లాస్టిక్ రహిత ధర్మపురిగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని చైర్‌పర్సన్ కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిల్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక పట్టణ ప్రజలు పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం సిద్ధిస్తుందని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని మున్సిపల్ యంత్రాంగం పేర్కొంది.

# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**కోహెడ, (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దళిత రత్న అవార్డు పొందిన గ్రామ నాయకులను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో తలారి నర్సయ్య, వేల్పుల జయశంకర్ లకు దళిత రత్న అవార్డు ప్రధానం చేయబడింది.ఈ సందర్భంగా కోహెడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బందెల బాలకిషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వేల్పుల జాన్ కూడా పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.ఈ సందర్భంగా బందెల బాలకిషన్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో మన గ్రామానికి చెందిన వ్యక్తులు గుర్తింపు పొందడం గర్వకారణమని, ఇది యువతకు స్ఫూర్తినిచ్చే విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కరిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# లిల్లీపుట్ పాఠశాలకు జోనల్ స్థాయి 'లీడ్ శిక్షా అవార్డు'

## -హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో అందజేత




**ఆర్మూర్, (వుదయం ప్రతినిధి )** హైదరాబాద్ నగరంలోని లో నిర్వహించిన లీడ్ శిక్షా అవార్డు కార్యక్రమంలో దాదాపు 4 వేల పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా లిల్లీపుట్ పాఠశాలకు జోనల్ స్థాయిలో శిక్షా అవార్డు లభించడం గర్వకారణంగా నిలిచింది.
ఈ కార్యక్రమంలో ఉత్తమ శిక్షా అవార్డును పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ , ప్రిన్సిపాల్ దాసు కి అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ పాఠ్యప్రణాళిక, బోధనా విధానం, విద్యార్థుల ఫలితాల ఆధారంగా తమ పాఠశాలకు ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, ముఖ్యంగా తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రిన్సిపాల్ దాసు మాట్లాడుతూ తమ పాఠశాలలో డిజిటల్ విధానంలో బోధన జరుగుతుందని, దాని ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. లీడ్ కోఆర్డినేటర్ మీన మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందించామని, ఈ అవార్డు సాధనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పంది గోలీలు కొరికి
# మూడు గేదెలకు తీవ్ర గాయాలు



**జన్నారం, (వుదయం విలేకరి)** వన్యప్రాణుల వేట కోసం అమర్చిన పంది గోలీలు కొరకడంతో మూడు గేదెలకు తీవ్ర గాయాలైన ఘటన జన్నారం మండలం బాదంపల్లి గోదావరి రేవు వద్ద చోటుచేసుకుంది. బాదంపల్లి గ్రామానికి చెందిన పశువుల కాపర్లు దుమల్ల కేశన్న, దుమల్ల నారాయణ, గొట్ల లింగన్న ఆదివారం గ్రామానికి చెందిన రైతులకు సంబంధించిన గేదెలను మేత కోసం గోదావరి నది తీర ప్రాంతానికి తీసుకెళ్లారు.ఆ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు వన్యప్రాణుల వేట కోసం అమర్చిన పంది గోలీలను గ్రామానికి చెందిన మల్లెపల్లి శంకరయ్య, గడిపెల్లి నర్సయ్య, సామల్ల రాజన్నలకు చెందిన మూడు గేదెలు వాటిని ఆహారంగా భావించి పొరపాటున నోట కొరకడంతో అవి పేలిపోయాయి. దీంతో ఆ మూడు గేదెల మూతి, ముఖ భాగం నుజ్జునుజ్జు అయి తీవ్రంగా గాయపడ్డాయి. పశువుల కాపర్లు వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.మూడు గేదెలకు మూతి భాగం నుజ్జునుజ్జు అయి తీవ్ర గాయాలయ్యాయని వాటికి చికిత్స నిమిత్తం పశు వైద్యశాలకు తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.వన్యప్రాణుల వేట కోసమే పంది గోలీలు అమర్చి ఉంటారని అనుమానిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎవరైనా వేట కోసం పంది గోలీలను అమరిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# సమస్యల పరిష్కారానికి ఏకం కావాలని



**జన్నారం, ( వుదయం విలేకరి )** మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న మాల సభ్యులందరూ ఒకతాటిపైకి వచ్చి తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని జన్నారం మండల మాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున జన్నారం పట్టణంలో వారు మాట్లాడుతూ...చిన్నా, పెద్దా సమస్య ఏదొచ్చినా ఇతరులపై ఆధారపడకుండా మాల సంఘం ద్వారానే పరిష్కరించుకునేలా అందరూ కలిసికట్టుగా ఉండాలని వారు కోరారు. ప్రభుత్వం మాలల పట్ల చిన్నచూపు చూస్తోందని, అందువల్ల ఇతర సంఘాల మాదిరిగా ఐకమత్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఏ ఉద్యమానికైనా సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బొట్ల సంజీవ్, అక్కవత్తుల దేవయ్య, పిట్ట రాజారావు, గద్దల పవన్ కుమార్, నల్ల తిరుపతి, మేకల స్వామి తదితరులు పాల్గొన్నారు.

### టిప్పర్ ఇంజిన్‌లో మంటలు..
# డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం

**నాగిరెడ్డిపేట,వుదయం** నాగిరెడ్డిపేట మండలం బంజారా తండా సమీపంలో ఆదివారం ఓ టిప్పర్ ఇంజిన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన కలకలం రేపింది. మట్టిలోడుతో వెళ్తున్న సమయంలో టిప్పర్ నుంచి ఒక్కసారిగా పొగలు, మంటలు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి దిగిపోయాడు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ప్రాథమికంగా వైరింగ్ లోపం కారణంగా ఇంజిన్‌లో మంటలు



చెలరేగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనాల ఇంజిన్ వేడెక్కకుండా తరచుగా తనిఖీలు చేయించుకోవాలని, ఏ చిన్న లోపం ఉన్నా వెంటనే మరమ్మతులు చేయించుకోవాలని హెచ్చరించారు.

### నగర అభివృద్ధి ప్రజారోగ్య
# సంరక్షణ మా పాలకవర్గ ధ్యేయం

## - మేయర్ కోలగాని శ్రీనివాస్

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** నగర అభివృద్ధి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ద్యేయంగా తమ పాలకవర్గం పని చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా ఆదివారం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న 2 వ డివిజన్ లో పర్యటించారు. తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల అపార్ట్ మెంట్స్ వద్ద కాలనీ వాసులతో కలిసి సుమారు 15 లక్షల నిధులతో ఓపెన్ జిమ్ము ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ఓపెన్ జిమ్ము పరికరాల ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. స్థానిక మహిళలను పలు సమస్యలు అడిగి తెలుసుకొని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా



తీగలగుట్టపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఓపెన్ జిమ్ము ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. స్థానిక మహిళలు, ప్రజల కోరిక మేరకు ఓపెన్ జిమ్ము కావాలని మా దృష్టికి తెచ్చిన నాలుగు రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వంకు చెందిన సుమారు 15 లక్షల నిధులతో ఓపెన్ జిమ్ము ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో వ్యాయామం చాలా ప్రధానమైందన్నారు. ప్రతి రోజు ఉదయం 40 నిమిషాలు వ్యాయామంతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని తెలిపారు. మహిళలు, యువత, వృద్ధుల స్థానిక ప్రజల వ్యాయామం కోసం అత్యాధునిక పరికరాలతో కూడిన ఓపెన్ జిమ్ అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. అన్ని రకాల వ్యాయమ పరికరాలను ఏర్పాటు చేసి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించామని తెలిపారు. డివిజన్ ప్రజల కోరిక ప్రకారం సమీపంలోని చెరువు కట్టను సుంధరీకరంగా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెల్లడంతో దాని అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని తెలిపారు. త్వరలోనే బండి సంజయ్ కుమార్ సహకారంతో చెరువు గట్టు సుంధరీకరణ పనులను ప్రారంభం చేసి స్థానిక ప్రజలకు అందిస్తామని తెలిపారు. దానికి తీగలగుట్టపల్లి డివిజన్ ప్రజల ఆశీస్సులే అన్నారు. మీ ఆశీస్సులు ఎల్లప్పుడు మా పై ఇలాగే ఉండాలని కోరారు.

### 40 ఏళ్ల తర్వాత ఒక్క వేదికపై..
# పూర్వ విద్యార్థులు



**నాగిరెడ్డిపేట్, వుదయం** మండలంలోని తాండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 198687 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 40 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న వారు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని, ఒకరినొకరు సన్మానించుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్న తమ ప్రస్తుత హోదాలను పరిచయం చేసుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పలువురు పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుక్క కరిచిన చిన్న బాబుకు సర్జరీ తో చికిత్స సంపూర్ణం

**పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)** అందుగుల పల్లి గ్రామానికి చెందిన చిన్న బాబు వయస్సు ఒక్క సంవత్సరం ను నిన్న వాళ్ళ ఊర్లో కుక్క తీవ్రంగా కరవడం జరిగింది. వెంటనే ఆ బాబును వాళ్ళ తండ్రి దండ్రులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. స్పందించిన పిల్లల డాక్టర్లు ఆ బాబును అడ్మిట్ చేసుకొని చికిత్స ప్రారంభించారుARV injection తో సహా ఖరీదైన ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్ ఇవ్వడం జరిగింది. వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేపించి ఈ రోజు ఆ బాబుకు తగిన జాగ్రత్తలు తీసుకొని కుక్క కరిచిన తీవ్ర గాయాల కు తగిన శస్త్ర చికిత్స చేసి ఆ బాలుడి కి పూర్తి ఉపశమనం కల్పించారు. ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న డాక్టర్ కుమారస్వామి, జనరల్ సర్జన్ మరియు డాక్టర్ రామం, అనస్థీషియా వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ గారు ప్రత్యేకంగా అభినందించారు, మరియు ఆ బాబు యొక్క తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు
ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ గారు చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, RMOని, నేరుగా సూపరింటెండెంట్ గారిని సంప్రదించగలరు లేని యెడల ఫిర్యాదులను




కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ గారు



తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

# చక్కని ఆరోగ్యం

## బరువు తగ్గేందుకు ఉపయోగపడే మ్యాంగో డైట్ ప్లాన్



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఇది వేసవి కాలం. ఈ కాలంలో మామిడి పండ్లు పుష్కలంగా దొరుకుతాయి. అవునండి, మేము పండ్లకు రాజైన మామిడి పండు గురించే మాట్లాడుతున్నాము. ఏడాది మొత్తం వేసవి కాలంలో వచ్చే మామిడి పండ్ల కోసం ఎదురుచూసే వారు కూడా ఉన్నారు. మామిడి పండు రుచి అంత గొప్పది. వేసవి కాలంలో వేసవి వేడిని మరచిపోయేలా మామిడి మైమరపించివేస్తుంది. మామిడి పండ్ల ద్వారా ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు జరుగుతుంది. బరువు తగ్గేందుకు కూడా ఈ పండు ఉపయోగకరంగా ఉంటుంది. మీరు బరువు తగ్గాలని అనుకుంటే మామిడి పండుని పరిగణలోకి తీసుకోవడం మరచిపోకండి. ఈ ఆర్టికల్ లో మ్యాంగో డైట్ ప్లాన్ ద్వారా బరువును ఏ విధంగా తగ్గించుకోవచ్చో తెలియచేస్తాము. మ్యాంగో డైట్ ప్లాన్ లో మామిడి పండ్లను ఏ విధంగా తీసుకోవాలో వివరించడం జరుగుతుంది. మామిడి పండ్లలో విటమిన్స్ తో పాటు మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఫోలేట్, విటమిన్ ఏ, విటమిన్ బి6 మరియు విటమిన్ సి ఇందులో లభ్యమవుతాయి. అందువలన మామిడి పండ్లను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. మామిడి పండ్లలో వివిధ మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. అలాగే, ఇందులో బీటా కెరోటిన్ తో పాటు ఫైబర్(పెక్టిన్) లభిస్తుంది. దీని వలన, కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. అధ్యయనాల ప్రకారం మామిడి పండును తీసుకోవడం ద్వారా లోయర్ బ్లడ్ ప్రెషర్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలుస్తోంది. అలాగే క్యాన్సర్ పై పోరాడే గుణం మామిడి పండులో గలదు. మామిడి పండులో విటమిన్ కే లభిస్తుంది. ఇది కేల్షియం ను గ్రహించి ఎముకల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. మ్యాంగో డైట్ మామిడి పండు వంటి ఫ్రూట్స్ లో ఎనర్జీ డెన్సిటీ తక్కువగా ఉంటుంది. కేలరీలు తక్కువగా లభిస్తాయి. అందువలన, సులభంగా బరువును తగ్గించుకోవచ్చు. తక్కువ కేలరీలు లభించే ఫ్రూట్స్ ను తీసుకోవడం ద్వారా ఆకలిని తీర్చుకోవచ్చు. ఎనర్జీ డెన్సిటీ ఎక్కువగా లభించే ఫ్రూట్స్ ను తీసుకోవడం కంటే లోఎనర్జీ డెన్సిటీ ఫ్రూట్స్ ను తీసుకోవడం మంచి ఎంపిక. మామిడి పండ్లలో ఒక గ్రాముకు 0.6 కేలరీలు లభిస్తాయి. అందువలన, ఇది ఎనర్జీ డెన్సిటీ తక్కువ కలిగిన ఫ్రూట్స్ కోవలోకి వస్తుంది. అలాగే, మామిడి పండ్లలో ఫైబర్ లభిస్తుంది. ఇది బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. ఫైబర్ అనేది కడుపు నిండిన భావనను ఎక్కువ సేపు కలిగిస్తుంది. అందువలన, క్రేవింగ్స్ తగ్గుతాయి. ఈ ఫ్రూట్ అనేది కార్బోహైడ్రేట్స్ మరియు ఫ్యాట్ వంటి మ్యాక్రో న్యూట్రియెంట్ గ్రహింపును తగ్గిస్తుంది. తద్వారా, బరువును సులువుగా తగ్గించుకోవచ్చు. ఒక కప్పుడు మామిడి పండులో 2.6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇది రోజువారీ ఫైబర్ సిఫార్సు విలువలో పదిశాతం వరకు ఉంటుంది. మ్యాంగో డైట్ ప్లాన్ అనేది మీ మీల్ ప్లాన్ కి అనుగుణంగా ఉంటుంది. అయితే, కేలరీలు మాత్రం మామిడి పండు నుంచే అందుతాయి. సరైన మోతాదులో తీసుకుంటే మామిడి పండు వలన బరువును ఆరోగ్యకరమైన పద్దతిలో తగ్గించుకోవచ్చు. ఎందుకంటే, మామిడి పండులో ఫ్రక్టోస్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీనిని మితంగా తీసుకోవాలి. మామిడి డైట్ మామిడి పండులో ఫైటో కెమికల్స్ ఉంటాయి. ఇవి ఫ్యాట్ సెల్స్ విస్తరణను అడ్డుకుంటాయి. ఈ ప్రాసెస్ వలన బరువు పెరగడం అదుపులో ఉంటుంది. అలాగే, మామిడి పండులో మాలిక్ మరియు టార్టారిక్ యాసిడ్ లభిస్తాయి. ఈ రెండూ శరీరాన్ని ఆల్కలైన్ గా ఉంచుతాయి.

దాంతో, ఇన్సులిన్ రెసిస్టెన్స్ వలన బరువు పెరగడమనే సమస్య వేధించదు. అలాగే ఇది ర్యుమటాయిడ్ ఆర్థరైటిస్ ను అరికడుతుంది. అలాగే, మామిడి పండు అనేది మీ శరీరాన్ని డిటాక్సిఫై చేసేందుకు తోడ్పడుతుంది. ఈ ప్రక్రియలో శరీరంలో పేరుకున్న టాక్సిన్స్ ను తొలగిస్తుంది.

మామిడి పండులో లభ్యమయ్యే ఫైబర్ కంటెంట్ అనేది శరీరంలోని ఇంటస్టినల్ వాల్స్ ను అంటుకుని ఉన్న మల పదార్థాన్ని పూర్తిగా తొలగిస్తుంది. అలాగే, మామిడి పండ్లలో లైకోపీన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ కు తోడ్పడే నేచురల్ యాంటీ ఆక్సిడెంట్. మామిడి పండు వలన బెల్లీ ఫ్యాట్ సమస్య తొలగిపోతుంది. అలాగే, వీటిలో లభించే నేచురల్ ప్రో బయాటిక్స్ వలన మీ గట్ హెల్త్ కూడా బాగుంటుంది.

తద్వారా, మూడ్ అనేది మెరుగవుతుంది. మామిడి పండులో లభించే ఫైబర్ అనేది నేచురల్ కార్బోహైడ్రేట్ బ్లాకర్ గా పనిచేసి బ్లడ్ షుగర్ లెవల్స్ ని స్టేబుల్ గా ఉంచేందుకు తోడ్పడుతుంది. మామిడి డైట్ మామిడి పండును ఎలా తీసుకోవడం వలన బరువును తగ్గుతారు? మామిడి పండు మాత్రమే కలిగిన డైట్ ను తీసుకోవడం అనేది ఆరోగ్యానికి మంచిది కాదని స్వయానా పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

రోజుకు మామిడి పండ్లను రెండు లేదా మూడు సెర్వింగ్స్ ను తీసుకోమని వారు సూచిస్తున్నారు

. అంతకంటే ఎక్కువ తీసుకుంటే ఆరోగ్యానికి హానికరమని వారు హెచ్చరిస్తున్నారు. అలాగే, సిట్రస్ మరియు డైరీ ప్రోడక్ట్స్ తో మామిడి పండ్లను తీసుకోకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారం మామిడి పండ్లను రోజులోని ప్రథమార్థంలో తీసుకోవడం మంచిది. ముఖ్యంగా మిడ్ మార్నింగ్ లో దీనిని తీసుకుంటే మంచిది. ఈ సమయంలో బీఎంఆర్ (బాసల్ మెటబాలిక్ రేట్) అనేది ఎక్కువగా ఉంటుంది. అలాగే మామిడి పండును వేరే మీల్ తో కలిపి తీసుకోకూడదు. మామిడి పండును మాత్రమే తీసుకునే డైట్ లో ఎన్నో ప్రతికూలతలు కలవు. ఇది ఎన్నో పోషకాహార లోపాలకు దారితీస్తుంది. అలాగే మెటబాలిక్ రియాక్షన్స్ అనేవి దెబ్బతింటాయి కూడా. మామిడి డైట్ మామిడి పండులో యాంటీ ఆక్సిడెంట్ ప్రాపర్టీలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఎన్నో వ్యాధులను అరికట్టేందుకు తోడ్పడతాయి. శరీరం పనితీరు సజావుగా ఉండేందుకు తోడ్పడతాయి.

మీడియం సైజ్ బాగా పండిన మామిడి పండులో 165 కేలరీలు లభిస్తాయి. వర్క్ అవుట్ కి అరగంట ముందుగా ఈ మామిడి పండును తీసుకోవడం వలన ఈ ఫ్రూట్ ద్వారా గ్రహించిన ఎనర్జీని సవ్యంగా వినియోగించగలుగుతారు.

ఒక కప్పుడు మామిడి పండులో విటమిన్ సి 75 శాతం లభిస్తుంది. ఇది ఇంఫ్లేమేషన్, ఒబెసిటీతో పాటు ర్యుమటాయిడ్ ఆర్థరైటిస్ మరియు డయాబెటిస్ వంటి ఆరోగ్యసమస్యలు దూరంగా ఉంచుతుంది. అలాగే విటమిన్ ఏ 25 శాతం లభిస్తుంది

. 25 రకాల కెరోటినాయిడ్స్ లభిస్తాయి. ఇవన్నీ వ్యాయామం వలన కలిగిన శ్రమ నుంచి మిమ్మల్ని వెంటనే కోలుకునేలా చేస్తాయి. ఈ పండులో లభ్యమయ్యే విటమిన్ బి6 మరియు మిగాతా బి విటమిన్స్ అనేవి థైరాయిడ్ గ్లాండ్స్ మరియు పిట్యూటరీ గ్లాండ్స్ యొక్క స్మూత్ ఫంక్షనింగ్ కు తోడ్పడతాయి. మామిడి పండులో మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది కండరాలను అలాగే నెర్వస్ సిస్టంను రిలాక్స్ చేసేందుకు తోడ్పడుతుంది.

## డయాబెటిస్ కోసం కాకరకాయ జ్యూస్ - బరువు తగ్గే రసం రెసిపి: ప్రిపరేషన్

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీకు భారత్ ను 'డయాబెటిస్ రాజధాని' అంటారని తెలుసా? మన దేశంలో 50 మిలియన్లకి పైగా జనాభా టైప్ 2 డయాబెటిస్ తో బాధపడుతున్నారు. సరైన సమయంలో ఈ వ్యాధిని గుర్తించటం, మందు తీసుకోవటంవలన ఈ వ్యాధి నియంత్రణలో ఉంటుంది. మేము రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ప్రభావవంతమైన సహజచిట్కాలను కూడా వీ ు ఽ ు అందించాలనుకుంటున్నాం. కాకరకాయ లేదా కరేలా మనందరికీ నచ్చీనచ్చకుండా ఉండే ఒక కాయగూర. మనందరికీ దాని ప్రాముఖ్యత తెలుసు, కానీ మన భోజనంలో దాన్ని తినడానికి ఇష్టపడం! మళ్ళీ ఒకసారి ఈ మంచి కాయగూర/ పండును పడేసేటప్పుడు,ముందు ఇది



చదవి ఆలోచించండి!పరిశోధనల్లో తేలింది ఏమిటంటే ప్రతిరోజూ మీ డైట్ లో కాకరకాయ రసాన్ని జతచేయటం వలన, రోజుకి ఒకసారి తాగితే మీ రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. అదే కాదు, ఈ రసంలో చాలా విటమిన్లు,ఖనిజలవణాలు, ఆహారంలో ఉండే పీచు ఉండివుంటాయి,ఇది బరువు తగ్గటంలో కూడా సాయపడుతుంది, ఎక్కువ తినకుండా, ఎక్కువసేపు కడుపు నిండివుండేట్లా చేస్తుంది.ఇది ఎలా పనిచేస్తుంది?కాకరకాయలో మధుమేహ వ్యతిరేక లక్షణాలు పూర్తిగా ఉంటాయి. చారన్టిన్,పాలీపెప్టైడ్ 2 లు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించటానికి సాయపడటమేకాక గుండెపోటు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. ఇందులో పూర్తిగా యాంటీఆక్సిడెంట్లు నిండివుండటం వలన, ఇది మీ రోగనిరోధక వ్యవస్థను కూడా బలపరుస్తుంది, వయస్సు మీరకుండా చర్మకణాలను కాపాడుతుంది, అలాగే శరీరంలో వాపులు రాకుండా చేస్తుంది. మీరెప్పుడు దాన్ని తాగాలి? ఈ కాకరకాయ రసాన్ని తాగటానికి మంచి సమయం పొద్దున్నే పరగడపున, ఖాళీ కడుపున తాగాలి. కాఫీ కూడా తాగకముందే దీన్ని తాగాలి. కానీ మీకు ఎసిడిటీ ఉన్నట్లయితే, మధ్యాహ్నం భోజనం తర్వాత తాజా రసంలాగా తాగండి.

## పుదీనా ఆకుల వాడకం వలన ప్రయోజనాలు !

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన పరిసరాలలో దొరుకుతూ ఎంతో విలువైన మొక్కల్లో ఒకటిగా పేరు గాంచిన పుదీనా వలన మనకు లభించే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. ప్రత్యేకమైన సువాసన కూడిన ఈ పుదీనా ఆకు మన మెదడుని సానుకూలంగా ప్రభావితం చేసే శక్తిగా పరిగణిస్తూ ఉంటాం.గ్రీన్ చట్నీ తయారీలో, బిర్యానిలో తప్ప దీనిని తప్పని సరిగా ఉపయోగిస్తూ ఉంటాం. దీనిలో ఔషధ గుణాలతో పాటు, జీవక్రియని సమర్ధంగా నడిపించే పోషకాలు చాల పుష్కలంగా ఉన్నాయని పరిశోధనలు తెలుపుతున్నాయి. చాలా రకాల వ్యాధులకి తయారు చేసే ఔషధాల్లో పుదీనా ఎక్కువ శాతం వాడకంలో ఉండటం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీనికి ఎంతో డిమాండ్ ఉంది.పుదీనా ఫ్లేవర్‌తో తయారైన ఏ ప్రొడక్టకైనా ప్రపంచవ్యాప్తంగా వినియోగం అధిక సంఖ్యలో ఉందనడం అతిశయోక్తికాదు. ముఖ్యంగా మౌత్ ఫ్రెషనర్స్ లో పుదీనా ఆకుల్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. పుదీనా ఆకులో వెలకట్టలేని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి అని అనేక పరిశోధనలు తెలియ చేసాయి.దీనివలనే వివిధ రకాల టూత్ పేస్ట్, చూయింగ్ గమ్స్, బ్రీత్ ఫ్రెష్నర్స్, క్యాండీస్ మరియు ఇన్ హేలర్స్ లో ఎక్కువగా పుదీనాను ఉపయోగిస్తున్నారు. ఈ పుదీనా ఆకులుమన శరీరంలోని బ్యాడ్ బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. అంతేకాదు శరీరంలోపల మరియు బయట చల్లగా ఉంచుతుంది. జీర్ణక్రియకు సంబంధించిన అనేక సమస్యలకు పుదీనా ఆకు ఔషదంగా పనికి వస్తుంది.విటమిన్ ఎ, విటమిన్ సి గుణాలు అధికంగా పుదీనా ఆకులో ఉన్నాయి. పుదీనాను గుడ్డుతో చేర్చి ఆమ్లెట్ ను కొత్తిమీరకు బదులుగా వేసుకుంటే చాల రుచిగా ఉంటుంది. ఇదే విధంగా పుదీనా



మరో నాలుగు విధాలుగా ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. అలర్జీలను తగ్గిస్తుంది పుదీనా ఆకుల్లో యాంటీఆక్సిడెంట్స్ మరియు రోస్ మ్యారిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్న నేపథ్యంలో మనకు జీర్ణ సంబంధమైన సమస్యల నుండి బయట పడటానికి పుదీనా ఆకులు ఎంతగానో ఉపయోగ పడతాయి.రెండు స్పూనుల పుదీనా ఆకు రసంలో కొద్దిగా తేనె కలిపి ప్రతిరోజూ మూడుసార్లు తీసుకుంటే కడుపునొప్పి, పొట్ట ఉబ్బరం తగ్గుతాయి. ఇలా ఎన్నో ప్రయోజనాలతో కూడిన పుదీనా ఆకుతో రకరకాల వంటలను కూడ చేసుకోవచ్చు. ఈ పుదీనా ఆకును ఎక్కువగా ఉపయోగించి మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

## చేపలు తింటే శృంగార కోర్కెలు తారా స్థాయికి వెళ్తాయి.. ఇంకా చాలా ప్రయోజనాలు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రతి ఒక్కరూ కనీసం వారంలో రెండు సార్లు చేపలను తింటే మంచిది. దీంతో మీకు ఎలాంటి గుండె జబ్బులు రావు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన ఒక పరిశోధనలో ఈ విషయం తెలిసింది. అలాగే మాలిక్యులార్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ రీసెర్చ్, న్యూట్రిషనల్ బయోకెమిస్ట్రీ జర్నల్స్‌లోనూ ఇదే విషయాన్ని ప్రచురించారు. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. రక్తనాళాల్లో కొవ్వు ఉండదు. ఫలితంగా గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. అయితే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే సాల్మన్, మాకరెల్, హెర్రింగ్, లేక్ ట్రౌట్, సార్డిన్స్, అల్బాకోర్ ట్యూనా వంటి చేపలను తింటే ఇంకా మంచి ఫలితం ఉంటుందని సైంటిస్టులు సూచిస్తున్నారు.రెండు సార్లువారంలో రెండు సార్లు మొత్తం కలిపి 100 గ్రాముల వరకు ఉడకబెట్టిన లేదా గ్రిల్ చేసిన చేపలను తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయని వారు చెబుతున్నారు. కనుక చేపలను మీ ఆహారంలో భాగం చేసుకోవడం మరిచిపోకండి. ఎన్నో పోషకాలు అందుతాయిఇక చేపలు తినడం వల్ల మనకు ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలున్నాయి.. వైద్య నిపుణులు కూడా చేపలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తుంటారు. వీటి వల్ల మన శరీరానికి కావల్సిన ఎన్నో పోషకాలు అందుతాయి. ముఖ్యంగా చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని సంరక్షించడంతోపాటు మెదడును చురుగ్గా ఉండేలా చేస్తాయి. అయితే చేపలను వారంలో కనీసం 2 సార్లు తింటే దాంతో ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. ట్రై గ్లిజరిడ్స్‌చేపలను తరచూ తింటుంటే రక్తంలో ఉండే ట్రై గ్లిజరిడ్స్ 30 శాతం వరకు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుండె సమస్యలు ఉన్నవారు తరచూ చేపలను తీసుకుంటే మంచిది. విటమిన్ డి, ప్రోటీన్లుచేపల్లో విటమిన్ డి, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. సూర్యకాంతి ద్వారా మనకు లభించే విటమిన్ డికి సమానంగా పోషకాలు మనకు చేపల ద్వారా లభిస్తాయి. దీంతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా చేపల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడును యాక్టివ్‌గా ఉంచుతాయి. అల్జీమర్స్‌తరచూ చేపలను తింటే వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్, డెమెంతియా వంటి వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చు. చేపలను రెగ్యులర్‌గా తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మన మానసిక ఆరోగ్యానికి కూడా పనిచేస్తాయి. ఇవి డిప్రెషన్ నుంచి బయట పడేస్తాయి. మానసిక ఆందోళనను పోగొడతాయి.రోగ నిరోధక శక్తి పెరుగుతుందిచేపలను తరచూ తినేవారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. ఇక మెదడు చురుగ్గా పనిచేయాలంటే.. చేపలు ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చేపల్లో



వుండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి తోడ్పడుతాయి. దెబ్బతిన్న నాడీవ్యవస్థను మరమ్మతు చేయడానికి చేపలు ఉపయోగపడతాయి. మానసిక ఆందోళనమానసిక ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న వారు చేపలు తింటే మానసిక ఆందోళనలను దూరం చేసుకోవచ్చు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి మానసిక ఒత్తిడిని పోగొడుతాయి. అలాగే చేపల్లో వుండే విటమిన్ డి, ప్రోటీన్లు ఎక్కువగా వున్నందున మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బొజ్జ పెరగటంమాంసం కన్నా చేపలు తినటం మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. బొజ్జ పెరగటం, రక్తపోటు పెరగకుండా చేయడం.. గుండెజబ్బులు, మధుమేహం, పక్షవాతం ముప్పుల నుంచి కాపాడేందుకు చేపలు దోహదం చేస్తాయి. క్యాన్సర్ కారకాలు నశిస్తాయిచేపలు తినే అలవాటున్న వారిలో క్యాన్సర్ కారకాలు నశిస్తాయి. చేపలను తింటే గుండెజబ్బు, పెద్దపేగు క్యాన్సర్ వంటి వాటి బారిన పడకుండా కాపాడుకోవచ్చునని పోషకాహార నిపుణులు అంటున్నారు. కానీ ఎక్కువ నూనెలో వేపుడు చేసిన చేపలతో క్యాన్సర్ల ముప్పు పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చేపలు తింటే శృంగార కోర్కెలు తారా స్థాయికి వెళ్తాయి.. ఇంకా చాలా ప్రయోజనాలు ఉప్పు నీటి చేపలుఅయితే, మంచి నీటిలో పెరిగే చేపల కన్నా ఉప్పు నీటిలో పెరిగే చేపలు ఎక్కువగా ఒమేగా-3 ఫాటీ ఆసిడ్'లని కలిగి ఉంటాయి. సాల్మన్, ట్యునా, సార్డైన్స్, మాకేరాల్ వంటి ఉప్పు నీటిలో పెరిగే చేపలు చాలా ఆరోగ్యకరమని 'ది అమెరికన్ డైట్ అసోసియేషన్' తెలిపింది. శృంగార కోర్కెలుచేపలు ఆరగించడం వల్ల ప్రతి మగాడిలో శృంగార కోర్కెలు తారా స్థాయికి చేరుతాయి. ముఖ్యంగా.. ప్రతి మగాడు సెక్స్‌లో పాల్గొనాలంటే ఒమేగా 3, ఒమేగా 6 ఎంతో అవసరం. దీనికి చేపలే సరైన మందు. దీనికి మంచిని మందు ప్రకృతిలో లేదనే చెప్పాలి. అయితే, ఈ మందు అన్ని రకాల చేపల్లో ఉండవు. కేవలం షెల్ ఫిష్, సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి రకం చేపల్లోనే ఉంటాయి. వీర్య కణాలుఇవి పురుషుల్లో వీర్య కణాలను అధికంగా ఉత్పత్తి చేస్తాయి.

ఈ రకం చేపలను అధికంగా ఆరగించే పురుషుడికి ప్రతి రాత్రీ వసంత రాత్రిగానే మిగిలిపోతుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. సో.. పురుషులూ.. ఇకెందుకు ఆలస్యం.. ఈ రకం చేపలను ఆరగించి మీలో వీర్యవృద్ధిని పెంచుకోండి.. పడక గదిలో రెచ్చిపోండి.

బుద్ధిబలం పెరుగుతుందిపిల్లలకు ఆహారంగా చేపలను ఇస్తే వారిలో బుద్ధిబలం పెరుగుతుందని వైద్యులు తెలిపారు.

వారానికి ఒకసారి చేపలు తిన్న 15 సంవత్సరాల వయసు కలిగిన పిల్లల్లో తెలివి బాగా పెరిగినట్లు పరిశోధనలో తేలినట్లు పరిశోధకులు తెలిపారు. దీంతోబాటు వారి శరీరంలో కొవ్వు శాతంకూడా తగ్గినట్లు, ఇతర శరీర భాగాలుకూడా సక్రమంగా ఎదిగినట్లు పరిశోధనలో వెల్లడైనట్లు వారు వివరించారు.

### సమయానికి తింటేనే 'హ్యాంగ్రీ' అదుపులో ఉంటుంది!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఆకలేసినప్పుడు పొట్టలో తిప్పేస్తున్నట్టు, ఏదో అవుతున్నట్టు అనిపిస్తుంది.

అలాగే ఆకలి పెరుగుతున్న కొద్దీ కోపం కూడా మొదలవుతుంది. ఈ మొత్తం ఫీలింగ్‌కు లండన్ పరిశోధకులు 'హ్యాంగ్రీ' అని పేరు పెట్టారు. హంగ్రీ యాంగ్రీల కలయికతో ఈ కొత్త పదాన్ని సృష్టించారు. ఆకలి పెరిగిపోవడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు పడిపోతాయని, ఒత్తిడి కలిగించే కార్టిసోల్ హార్మోన్, అడ్రినలిన్ విడుదలవుతాయని వివరించారు పరిశోధకులు. ఈ హార్మోన్ల వల్ల మెదడులో ఒత్తిడి కలిగి కోపం వస్తుందని చెప్పారు. కాబట్టి సమయానికి తినేస్తే హ్యాంగ్రీని అదుపులో ఉంచుకోవచ్చన్నమాట.

### రోజూగ్రీన్‌టీతాగితేగుండెపోటుదూరం

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): రోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగితే గుండె పోటు వచ్చే రిస్క్ చాలా వ ం ఽ ు తగ్గుతుందట.



ఈ టీ తాగడం వల్ల రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుందని దీంతో హార్ట్ ఎటాక్, ఇతర గుండె జబ్బులు రాకుండా ఉంటాయని బయోలాజికల్ కెమిస్ట్రీ అనే జర్నల్‌లో కథనాన్ని ప్రచురించారు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా వస్తాయి. అయితే ఇలాంటి వారు నిత్యం గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకుంటే దాంతో రక్త నాళాల్లో పేరుకుపోయిన కొవ్వు క్రమంగా కరుగుతుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్స్ రాకుండా ఉంటాయి.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డివిడెండ్ రూ. 13

దిల్లీ: 202526 జనవరిమార్చి త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన 8.04 శాతం పెరిగి రూ.20,350.76 కోట్లకు చేరింది. ఏడాది క్రితం ఇదే సమయంలో లాభం రూ.18,834.88 కోట్లుగా నమోదైంది. స్టాండలోన్ ప్రాతిపదికన నికర లాభం రూ.18,653.75 కోట్ల నుంచి 9.11 శాతం పెరిగి రూ.19,221.05 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ.89,488 కోట్ల నుంచి రూ.89,809 కోట్లకు పెరగగా.. మొత్తం వ్యయాలు రూ.62,951 కోట్ల నుంచి తగ్గి రూ.62,006 కోట్లకు పరిమితమయ్యాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.24 శాతం నుంచి 1.15 శాతానికి మెరుగైంది. మొత్తం కేటాయింపులు రూ.3,193 కోట్ల నుంచి రూ.2,610 కోట్లకు తగ్గాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో కీలక నికర వడ్డీ ఆదాయం 3.2 శాతం పెరిగి రూ.33,080 కోట్లకు చేరింది.




## మీ బంగారం 'అక్షయం గానూ అస్థిరత ఉన్నా దీర్ఘకాలంలో లాభాల పంట



తగ్గినప్పుడల్లా కొనడమే మేలంటున్న నిపుణులుభారతీయ సంస్కృతిలో అక్షయ తృతీయకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ పర్వదినాన కొనే చిన్న బంగారు ముక్క అయినా సరే, భవిష్యత్తులో అపారమైన సంపదను తెచ్చిపెడుతుందని విశ్వసిస్తారు. పసిడి ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నప్పటికీ, పెట్టుబడి సాధనంగా ఈ లోహం ఎప్పుడూ తన పట్టును నిలబెట్టుకుంటోంది.ఈ ఏడాది ఆరంభం నుంచే బంగారం ధరలు సుమారు 10% వరకు పెరిగాయి. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న ఆందోళనలు పసిడికి 'సురక్షిత పెట్టుబడి'గా గుర్తింపునిచ్చాయి. అయితే అమెరికాలో వడ్డీ రేట్లపై నెలకొన్న అనిశ్చితి, డాలర్ పుంజుకోవడం వంటి కారణాల వల్ల ధరల్లో అస్థిరత కనిపిస్తోందని ఓ బ్రోకరేజీ సంస్థ అంటోంది.గిరాకీ తగ్గినా.. భారత్‌లో నగలు కొనడంపై మక్కువ ఎక్కువ. ప్రస్తుత అధిక ధరల వల్ల ఆభరణాల గిరాకీ కొంత తగ్గినట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ, పెళ్లి, ఇతర శుభకార్యాలకు బంగారం కొనడంలో రాజీ పడటం లేదు. దీనికి అనుగుణంగానే ఆభరణాల విక్రేతలు పసిడి నగలపై రాయితీలను ప్రకటించాయి. అక్షయ తృతీయ నేపథ్యంలోనూ తరుగు, తయారీ ఛార్జీలను తగ్గిస్తున్నాయి. కొన్ని సంస్థలు 22 క్యారెట్ల బంగారు నగలపై గ్రాముకు రూ.200300 వరకూ రాయితీనిస్తున్నట్లు వెల్లడించాయి.మారుతున్న తీరు.. పసిడి ధర అధికంగా ఉండటంతో మదుపరులు ఇప్పుడు 'ఫైనాన్షియల్ గోల్డ్' వైపు ఎక్కువగా మొగ్గు చూపిస్తున్నారు. ముఖ్యంగా భౌతిక రూపంలో బంగారాన్ని భద్రపర్చడం కంటే, గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (ఈటీఎఫ్), డిజిటల్ గోల్డ్ వంటి వాటిపై లన్నా బంగారమే మేలైన మార్గం' అని మోతీలాల్ ఓస్వాల్ కమొడిటీ రీసెర్చ్ హెడ్ నవనీత్ దమానీ విశ్లేషించారు. ధరలు తగ్గిన ప్రతిసారీ కొంచెం కొంచెం కొనుగోలు చేయడం వల్ల దీర్ఘకాలంలో మంచి లాభాలు పొందవచ్చని ఆయన సూచిస్తున్నారు.స్వల్పకాలంలో హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉన్నప్పటికీ, మధ్య నుంచి దీర్ఘకాలంలో పసిడి ధరలు ఆశాజనకంగానే ఉంటాయని మోతీలాల్ ఓస్వాల్ కమొడిటీస్ అనలిస్ట్ మానవ్ మోదీ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వడ్డీ రేట్లు తగ్గడం లేదా భౌగోళిక అనిశ్చితి పెరిగితే పసిడి మెరుపులు మళ్లీ కనిపిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరి పోర్ట్‌ఫోలియోలో బంగారం ఒక అంతర్భాగంగా మారాలని బీఎన్‌పీ పారిబాస్ మ్యూచువల్ ఫండ్ సీఐఓ (ఫిక్స్‌డ్ ఇన్‌కం) ప్రశాంత్ పింప్లే సూచించారు. ఈ అక్షయ తృతీయ వేళ బంగారమే కాకుండా, వ్యూహాత్మకంగా వెండినీ మీ పెట్టుబడిలో భాగం చేసుకోవాలని కోటక్ సెక్యూరిటీస్ కమొడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్‌వాలా తెలిపారు. రాయితీలతో ఆకర్షణఅక్షయ తృతీయ వేళ బంగారంతో పాటు ఇతర ఉత్పత్తులపైనా పలు సంస్థలు రాయితీలను ప్రకటించాయి. ఏసీలు, క్యూఎల్ఈడీ టీవీలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులపై 50% వరకూ తగ్గింపును ఇస్తున్నట్లు క్రోమా ప్రకటించింది. ఉచిత ఈఎంఐలు, పాత పరికరాలపై రూ.15,000 వరకూ ఎక్స్ఛేంజ్ బోనస్‌నూ అందిస్తోంది. ఓలా ఎలక్ట్రిక్ తన 'ఓలా సోనా వీకెండ్' ద్వారా వాహనాలపై రూ.50వేల వరకూ భారీ ప్రయోజనాలు, రాయితీలు, 8 ఏళ్ల ఉచిత వారెంటీతోపాటు 24 క్యారెట్ల బంగారం పూతతో 'ఓలా సోనా' స్కూటర్‌ను గెలుచుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇక డిజిటల్ బంగారం విషయానికి వస్తే.. ఫోన్‌పే రూ.10తోనూ 24 క్యారెట్ల డిజిటల్ గోల్డ్ సిప్‌ను అందిస్తోంది. పేటీఎం తన వినియోగదారులు డిజిటల్ బంగారాన్ని 24 క్యారెట్ల భౌతిక బంగారు నాణేలుగా మార్చుకుని, ఇంటి వద్దే డెలివరీ తీసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది.

## బీమా తరహాలో పింఛన్ల రంగంలోకి నూరు శాతం ఎఫ్‌డీఐలు !




దిల్లీ: బీమా రంగం తరహాలో పింఛన్ల రంగంలోనూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) పరిమితిని నూరు శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సంబంధిత బిల్లును తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీమా రంగంలోకి నూరు శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తున్న సంగతి తెలిసిందే. అంతకుముందు 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐల పరిమితిని 100 శాతానికి పెంచుతూ గతేడాది పార్లమెంట్ చట్టం చేసింది. 18 శాతం రాబడి సాధ్యమేనా?పింఛను రంగంలో ప్రస్తుతం ఉన్న 49 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐల పరిమితిని నూరు శాతానికి పెంచాలంటే 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) చట్టం 2013కు సవరణలు చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లునే వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ బిల్లులో పీఎఫ్ఆర్‌డీఏ నుంచి నేషనల్ పెన్షన్ సిస్టం (NPS) ట్రస్ట్‌ను వేరు చేసే సవరణను కూడా పొందుపరచనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్‌పీఎస్ ట్రస్ట్ వద్ద ఉన్న అధికారాలు, విధులన్నింటినీ ఓ ఛారిటబుల్ ట్రస్ట్ లేదా కంపెనీల చట్టం పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. పీఎఫ్ఆర్‌డీఏ నుంచి దీన్ని పూర్తిగా వేరు చేసి 15 మంది సభ్యులతో కూడిన ఓ బోర్డును ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## మెటాలో 8,000 మంది ఉద్యోగుల తొలగింపు!




ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఈ ఏడాదిలో సుమారు 8,000 మందిని ఉద్యోగాల నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిబ్బందిలో 20 శాతం మందిని తగ్గించుకోవాలని మెటా యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక ఆంగ్ల వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. తొలి దశలో భాగంగా మే 20న ఉద్యోగుల తొలగింపులు ఉండనున్నట్లు సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల్లో 10 శాతం అంటే.. 8,000 మందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది చివర్లో మరింత మంది ఉద్యోగులను తొలగించేందుకు కంపెనీ ప్రణాళిక సిద్ధం చేస్తోందని వెల్లడించాయి. అయితే ఎప్పుడు, ఎంత మందిని తొలగిస్తారనే విషయాలు ఇంకా ఖరారు కాలేదని పేర్కొన్నాయి. దీనిపై మెటా నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ తొలగింపుల ప్రక్రియ నిజమైతే.. 202223 తర్వాత కంపెనీ చేపట్టబోయే అతిపెద్ద తొలగింపులు ఇవే కానున్నాయి. 2022 చివర్లో కంపెనీ 11,000 మందికి లేఆఫ్‌లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఏడాది మరో 10,000 మందికి ఉద్వాసన పలికింది. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో మెటా భారీగా పెట్టుబడులు పెడుతోంది. 2028 నాటికి డేటా కేంద్రాల ఏర్పాటు కోసం 600 బిలియన్ డాలర్లు (సుమారు రూ.54 లక్షల కోట్లు) వెచ్చించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కంపెనీ ఇటీవల వెల్లడించింది. ఇందులో భాగంగానే ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవడం గమనార్హం.

## వార్ ఎఫెక్ట్: మార్చిలో 13 శాతం తగ్గిన ఎల్పీజీ వినియోగం



పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా వంటగ్యాస్‌పై ఆ ప్రభావం కన్పిస్తోంది. భారత్‌లో మార్చి నెలలో ఎల్పీజీ వినియోగం (lpg consumption) 13 శాతం మేర పడిపోయింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఎల్పీజీ వినియోగం 2.729 మిలియన్ టన్నుల నుంచి 12.8 శాతం తగ్గి 2.379 మిలియన్ టన్నులకు చేరినట్లు పెట్రోలియం ప్రణాళిక విశ్లేషణ సెల్ (పీపీఏసీ) పేర్కొంది. ఎల్పీజీ అవసరాల్లో సింహభాగం దిగుమతులపైనే ఆధారపడటం, ప్రధాన సరఫరా మార్గంగా హర్మూజ్ జలసంధి ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ఇంధన సరఫరా గొలుసులో ఆటంకాలు ఎదురయ్యాయి. ఈ క్రమంలోనే దేశంలో డొమెస్టిక్ (గృహ అవసరాలు) సిలిండర్ల విక్రయాలు 8.1 శాతం పడిపోయాయి. నాన్ డొమెస్టిక్ (వాణిజ్య అవసరాలు) సిలిండర్ల విక్రయాలు 48 శాతం, బల్క్ ఎల్పీజీ విక్రయాలు ఏకంగా 75.5 శాతం మేర తగ్గాయి. గ్యాస్ కొరతను అధిగమించేందుకు భారత్ ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. దేశంలో ఎల్పీజీ ఉత్పత్తులను పెంచినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలోనే 202526 ఆర్థిక సంవత్సరంలో ఎల్పీజీ ఉత్పత్తి 12.8 మిలియన్ టన్నుల నుంచి 13.1 మిలియన్ టన్నులకు చేరింది. దేశంలో చమురు కొరత ఏర్పడుతుందన్న ఆందోళనలో పెట్రోల్, డీజిల్‌కు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. మార్చి నెలలో పెట్రోల్ విక్రయాలు 7.6 శాతం పెరిగి 3.78 మిలియన్ టన్నులకు, డీజిల్ వినియోగం 8.1 శాతం పెరిగి 8.727 మిలియన్ టన్నులకు చేరింది. పూర్తి ఆర్థిక సంవత్సరం (202526) లో ఏటీఎఫ్ విక్రయాలు 2 శాతం పెరిగి 9.161 మిలియన్ టన్నులకు చేరాయి. పెట్రోల్ వినియోగం 6.5% పెరిగి 42.586 మిలియన్ టన్నులకు, డీజిల్ విక్రయాలు 3.6% పెరిగి 94.705 మిలియన్ టన్నులకు చేరింది.

### ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ. 14,755 కోట్లు

ముంబయి: ఐసీఐసీఐ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం (202526) జనవరిమార్చి త్రైమాసికంలో రూ.14,755 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. అంత క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాల లాభం రూ.13,502 కోట్లతో పోలిస్తే ఇది 9.28 శాతం అధికం. స్టాండలోన్ ప్రాతిపదికన నికర లాభం రూ.12,630 కోట్ల నుంచి 8.5 శాతం పెరిగి రూ.13,702 కోట్లకు చేరింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి నికర లాభం రూ.50,147 కోట్లకు పెరిగింది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభం రూ.47,227 కోట్లతో పోలిస్తే ఇది 6.2 శాతం అధికం.

## ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌కు యుద్ధం దెబ్బ

పర్యావరణహిత మార్గాలపై కంపెనీల చూపుహైదరాబాద్: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ వాణిజ్య ముఖ చిత్రాన్ని మార్చేస్తున్నాయి. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ముడి చమురు, పెట్రో రసాయనాల సరఫరా తీవ్రంగా దెబ్బతిని, ప్లాస్టిక్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సరఫరా వ్యవస్థ నిలిచిపోవడంతో, ఆసియా సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత కాగితం, వెదురు, బయోడిగ్రేడబుల్ ప్యాకేజింగ్ వైపు వేగంగా అడుగులు వేస్తున్నాయి. దశాబ్దాలుగా పర్యావరణవేత్తలు కోరుకుంటున్న 'సుస్థిర ప్యాకేజింగ్' విధానాలను ఇప్పుడు ఈ యుద్ధ సంక్షోభం బలవంతంగా అమలు చేసేలా చేస్తోంది. ముడి సరకు రాక నిలిచి ధరలు పైకి.. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణాకు ఆటంకాలు కలగడంతో, ప్లా కొత్త ప్లాస్టిక్ ధరలు గత నాలుగేళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయి. గత రెండు నెలల్లోనే పాలిథీన్(పీఈ), పాలిగ్ రంగంపై తీవ్రమైన ప్రభావం వల్ల దిగుమతుల సమయం పెరుగుతోంది. ఎంఎస్ఎంఈలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ తక్షణ మద్దతు, ధరల స్థిరీకరణ ప్రయత్నాలు ఇప్పుడు ఎంతో అవసరం' అని వరల్డ్ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్ గ్లోబల్ అంబాసిడర్, ఎకోబ్లిస్ ఇండియా ఛైర్మన్ చక్రవర్తి ఏవీపీఎస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.




## బెంగళూరులో దిల్లీ ధమాకా

రాణించిన రాహుల్, స్టబ్స్‌సొంతగడ్డపై ఆర్సీబీకి తొలి ఓటమి స్టబ్స్ 60 నాటౌట్ గుజరాత్‌తో మ్యాచ్‌లో 2 బంతుల్లో 2 పరుగులు చేయాల్సిన స్థితిలో సింగిల్ తీసే అవకాశమున్నా తీయక.. ఆఖరి బంతికి రనౌటై జట్టు ఓటమికి కారణమై విమర్శలు ఎదుర్కొన్న మిల్లర్.. ఈసారి దిల్లీ క్యాపిటల్స్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో 4 బంతుల్లో 13 పరుగులు చేయాల్సిన స్థితిలో చెలరేగి ఆడిన అతడు మూడు బంతుల్లోనే మ్యాచ్‌ను ముగించాడు. వరుసగా 6, 6, 4తో దిల్లీని విజయ తీరాలకు చేర్చాడు. కెప్టెన్ అక్షర్ బంతితో, బ్యాటుతో రాణించగా.. రాహుల్, స్టబ్స్ అదిరే బ్యాటింగ్‌తో విజయంలో కీలకమయ్యారు.. ఈ సీజన్‌లో జోరు మీదున్న ఆర్సీబీకి చిన్నస్వామిలో ఇదే తొలి ఓటమి.బెంగళూరుడేవిడ్ మిల్లర్ 22 నాటౌట్‌రెండు ఓటముల తర్వాత దిల్లీ క్యాపిటల్స్ విజయాన్నందుకుంది. శనివారం రసవత్తరంగా సాగిన పోరులో వికెట్లు కోల్పోయి ఛేదించింది. డేవిడ్ మిల్లర్ (22 నాటౌట్; 10 బంతుల్లో 1×4, 2×6) విలువైన ఇన్నింగ్స్ ఆడాడు .భువనేశ్వర్ (3/26), కృనాల్ పాండ్య (1/24) మెరుగ్గా బౌలింగ్ చేసినా ఫలితం లేకపోయింది.రాహుల్ 57తడబడి.. నిలబడి..: పిచ్ మందకొడితనం, ఆర్సీబీ బౌలింగ్ నాణ్యత దృష్ట్యా 176 పరుగుల ఛేదన దిల్లీకి తేలికైందేమీ కాదు.

## బ్యాటింగే కాదు.. బౌలింగూ బలమే.. సన్‌రైజర్స్‌లో జోష్!



మేం 230 పరుగులు చేస్తేనే.. మా బౌలర్లు ప్రత్యర్థిని అడ్డుకొని గెలిపించేందుకు అవకాశం ఉంది.. ఈ సీజన్ ఆరంభంలో సన్‌రైజర్స్ బౌలింగ్ యూనిట్‌పై ఆ జట్టు బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ చేసిన వ్యాఖ్యలు..మీరు 230 కాదు.. స్కోరు బోర్డుపై 250కిపైగా ఉంచినా ఈ బౌలింగ్‌తో గెలవడం చాలా కష్టం..ఇదీ తొలి మ్యాచ్ చూశాక ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్ చేసిన కామెంట్. కానీ, కోల్‌కతాతో ఈడెన్ గార్డెన్స్‌లో 226 పరుగులను కాపాడుకొని గెలవడం.. లఖ్‌నవూతో ఓడినా సరే 157 పరుగుల టార్గెట్ ఇచ్చి చివరి బంతి వరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లడం చూశాక.. అరే అనవసరంగా సన్‌రైజర్స్ బౌలింగ్‌ను తక్కువగా అంచనా వేశామా? అనిపించి ఉంటుంది కొందరికి.అదేం కాదు.. అవన్నీ పైపై మెరుపులే అని పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో 220 టార్గెట్‌ను కాపాడుకోలేకపోయిన ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్‌పై మళ్లీ విమర్శలు రేగాయి. పది రోజులు పట్టే అవకాశం ఉందని ఎస్ఆర్‌హెచ్ వర్గాలే తెలిపాయి. అతడు లేని లోటును తీరుస్తారని హర్షల్ పటేల్, జయ్‌దేవ్ ఉనద్కత్‌పై అంతా ఆశలు పెట్టుకొన్నారు. కానీ, ఏమాత్రం ప్రభావం చూపకపోగా.. విఫలమైన విమర్శలెదుర్కొన్నారు. ఇలా కాదు.. కొత్త కుర్రాళ్లతో ప్రయోగం చేద్దామని భావించిన మేనేజ్‌మెంట్ నిర్ణయానికి మంచి ఫలితం వచ్చింది. ప్రఫుల్ హింగే, సకిబ్ హుస్సేన్ రూపంలో నాణ్యమైన పేసర్లు దొరికారు. వారితోపాటు విదేశీ ఫాస్ట్ బౌలర్ ఇషాన్ మలింగ కూడా రాణించడం మొదలుపెట్టాడు. అతడు కూడా మొదట్లో ఇబ్బంది పడినా.. ఇప్పుడు పేస్ దళాన్ని ముందుండి నడిపిస్తున్నాడు. సీఎస్‌కేపై 3 కీలక వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అంతకుముందు రాజస్థాన్‌పై సంచలన ప్రదర్శనతో హింగే, సకిబ్ సత్తా చాటారు. చెరో 4 వికెట్లు చొప్పున పడగొట్టారు. ఇక ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా గాయం నుంచి కోలుకుని ఫామ్‌ను అందుకొన్నాడు. ఇటు బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ మెరుపులు మెరిపిస్తూ సన్‌రైజర్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో రెగ్యులర్ పేసర్‌గానే తక్కువగా పరుగులు ఇస్తూ ప్రత్యర్థిని కట్టడి చేశాడు.అద్భుత కెప్టెన్సీ.. సూపర్ కోచింగ్‌సన్‌రైజర్స్ బౌలింగ్‌లో పెను మార్పులకు కారణం ఎంతలేదన్నా కెప్టెన్ ఇషాన్ కిషన్ నాయకత్వం. ఏ బౌలర్‌ను ఎలా వినియోగించుకోవాలనేది దగ్గరుండి మరీ చూసుకుంటున్నాడు. అందుకోసం కీపింగ్ బాధ్యతలను కూడా పక్కన పెట్టేశాడు. ఇదే విషయాన్ని రాజస్థాన్‌పై విజయం అనంతరం ఇషాన్ వెల్లడించాడు. ఫీల్డింగ్ సెటప్, ఏ బ్యాటర్‌కు ఎలాంటి బంతిని వేయాలనే విషయాలను బౌలర్లతో చర్చించడం కూడా కలిసొచ్చింది. కుర్రాళ్లపై నమ్మకం ఉంచి చేతికి బంతినిచ్చాడు. తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన ప్రఫుల్.. సీఎస్‌కేతో పోరులో తొలి మూడు ఓవర్లలో ఇబ్బంది పడ్డాడు. అలాంటి ఆటగాడికి మద్దతుగా నిలిచి.. కీలకమైన చివరి ఓవర్‌ను వేయించాడంటే ఇషాన్ తన యువ బౌలర్లను ఎంత నమ్మాడో అర్థం చేసుకోవచ్చు. ఇక టీమ్ఇండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ బౌలింగ్ కోచ్‌గా మెరుగైన పనితీరు ప్రదర్శిస్తున్నాడు. మరీ ముఖ్యంగా యువ పేసర్లలోని అద్భుత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాడు.

అలా షైన్ అయినవాళ్లే ప్రఫుల్, సకిబ్. వీరే కాకుండా శివాంగ్ కుమార్‌తో ధైర్యంగా స్పిన్ వేయించడంలో సఫలీకృతమయ్యాడు. మున్ముందూ ఇదే కొనసాగితే.. ఇటు బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ సన్‌రైజర్స్‌ను ఆపడం ప్రత్యర్థులకు సవాలే.

## ఆ 2 ఓవర్లలో 4 పరుగులే చేశాం: రుతురాజ్ గైక్వాడ్



సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 195 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ 184/8 స్కోరుకే పరిమితమైంది. పది ఓవర్లకే 100కిపైగా పరుగులు చేసిన సీఎస్‌కే.. టార్గెట్‌ను అందుకోలేకపోవడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సర్ఫరాజ్, డెవాల్డ్ బ్రెవిస్, షార్ట్, దూబె స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరడంతో ఓటమి తప్పలేదు. ఇటు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, సంజు శాంసన్ కూడా ఎక్కువసేపు నిలవలేదు. అయితే, తమ ఓటమికి ఆ రెండు ఓవర్లే నష్టం చేశాయని రుతురాజ్ గైక్వాడ్ వెల్లడించాడు. అజిత్ అగార్కర్ భవితవ్యంపై బీసీసీఐ బిగ్ డెసిషన్!"195 రన్స్ టార్గెట్ అంటే పెద్ద కష్టమేం కాదు. ఎప్పుడైనా ఛేదించే లక్ష్యమే. సన్‌రైజర్స్ పవర్ ప్లే చూశాక.. వారి స్కోరు కనీసం 230 వరకు వెళ్తుందని అనుకున్నా. కానీ, మా బౌలర్లు రాణించిన తీరు అద్భుతం. 200లోపు టార్గెట్‌ను ఛేదిస్తామని భావించా. ఒక దశలో చివరి పది ఓవర్లలో కేవలం 80 పరుగులు మాత్రమే చేయాల్సి ఉంది. అయితే, అక్కడే వరుసగా రెండు ఓవర్లలో మేం నాలుగు పరుగులే రాబట్టగలిగాం. భాగస్వామ్యాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడే దెబ్బ తిన్నాం. మ్యాచ్ వారి వైపు మొగ్గింది. డెత్ ఓవర్లలో 12 రన్‌రేట్‌తో పరుగులు చేయడం సులువేం కాదని తెలుసు. ఈ క్రెడిట్ సన్‌రైజర్స్ బౌలర్లకు ఇస్తా" అని రుతురాజ్ వెల్లడించాడు. సీఎస్‌కే ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ వేసిన ఇషాన్ మలింగ ఒక్క పరుగు, 12వ ఓవర్‌లో శివాంగ్ మూడు పరుగులు ఇచ్చారు. ఆ తర్వాత రన్‌రేట్ పెరిగిపోయింది. చివర్లోనూ నాణ్యమైన బౌలింగ్‌తో సీఎస్‌కేను సన్‌రైజర్స్ కట్టడి చేసింది.బౌలింగ్‌కు ఇబ్బందిలేదు.."వరుసగా మూడు మ్యాచుల్లోనూ మా బౌలర్లు చక్కగా రాణించారు. అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడు. మేం ఎక్కడా చెత్త బంతులు వేయలేదు. పవర్ ప్లేలోనూ నాణ్యమైన బౌలింగ్ వేశాం. మా బౌలర్లకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. జేమీ, గుర్జన్‌ప్రీత్, నూర్, అన్షుల్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. అన్షుల్ డెత్ ఓవర్లలో కీలకంగా మారాడు. తన ప్రణాళికలను స్పష్టంగా చెప్పే బౌలర్. రోజురోజుకీ మెరుగ్గా మారుతున్నాడు" అని రుతురాజ్ తెలిపాడు.

## రాయల్స్‌పై కోల్ 'ఖాతా' తెరిచేనా..? లఖ్‌నవూపై 'పంజా'బ్ విసిరేనా?



ఐపీఎల్ 2026 సీజన్‌లో సండే డబుల్ బొనాంజా డే. నిన్నటి మాదిరిగా నేడు కూడా రెండు మ్యాచులతో అభిమానులను అలరించేందుకు ఐపీఎల్ సిద్ధమైంది. ఇప్పటి వరకూ విజయాల ఖాతా తెరవని కోల్‌కతా రాజస్థాన్‌ను ఢీకొట్టనుంది. ఇక అగ్రస్థానంపై కన్నేసిన పంజాబ్ రెండో మ్యాచ్‌లో లఖ్‌నవూతో తలపడనుంది. ఈ రెండు మ్యాచుల్లో ఆయా జట్ల మధ్య ముఖాముఖి ఎలా ఉందో ఓ లుక్కేద్దాం.. కోల్‌కతాపై వైభవ్ దూకుడు ఎలా ఉంటుందో?సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఇప్పుడసలే ఓటమి ప్రతీకారంతో రగులుతోన్న రాజస్థాన్ రాయల్స్‌ను ఇంకా విజయాల ఖాతా తెరవని కోల్‌కతా నైట్‌రైడర్స్ ఎలా ఎదుర్కొంటుందో చూడాలి. గత మ్యాచ్‌లో విఫలమైన వైభవ్ నుంచి ఈసారి భారీ ఇన్నింగ్స్ వస్తుందని ఆర్ఆర్ అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇరు జట్ల మధ్య 30 మ్యాచులు జరగగా.. కేకేఆర్ 1614 ఆధిక్యంలో ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లోనూ కోల్‌కతాదే లీడ్. ఇక్కడ 11 మ్యాచుల్లో 74తో ముందంజలో ఉంది. అగ్రస్థానం సుస్థిరం చేసుకొనేలా..ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ అగ్రస్థానంలో ఉంది.

ఐదు మ్యాచుల్లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. నాలుగు విజయాలు సాధించింది. మరొక మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది.

మరోవైపు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరిస్థితి రెండు అడుగులు ముందుకు.. మూడు అడుగు వెనక్కి అనేలా ఉంది.

ప్రస్తుతం 4 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉన్న లఖ్‌నవూ ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించాల్సిందే. ఇరు జట్లూ ఐపీఎల్‌లో 6 సార్లు తలపడగా.. చెరో మూడేసి మ్యాచుల్లో విజయం సాధించాయి.

ఈసారి ఎవరు ఆధిపత్యం ప్రదర్శిస్తారనేది చూడాలి.

## సొంత రికార్డునే బద్దలుకొట్టిన అభిషేక్.. కేకేఆర్‌కు గుడ్‌న్యూస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వీకెండ్ సందడి మొదలైంది. శనివారం రెండు మ్యాచులు అభిమానులను అలరించాయి. చివరి ఓవర్‌కూ ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ క్రమంలో అభిషేక్ తన సొంత రికార్డునే బద్దలు కొట్టాడు..టిమ్ డేవిడ్ తొలి క్రికెటర్‌గా ఘనత సాధించాడు. ఇక కేకేఆర్ అభిమానులకు గుడ్‌న్యూస్ వచ్చేసింది.. ఇలాంటి ఐపీఎల్ విశేషాలు మీ కోసం..15 బంతుల్లో హాఫ్ సెంచరీ చెన్నై సూపర్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించడంలో బ్యాటర్‌గా అభిషేక్ శర్మ కీలక పాత్ర పోషించాడు. 22 బంతుల్లో 59 పరుగులు చేసి అదరగొట్టాడు. అయితే, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును సాధించడం విశేషం. ఈ క్రమంలో తన పాత రికార్డును మళ్లీ అధిగమించాడు. 2024 సీజన్‌లో ముంబయిపై 16 బంతుల్లో అభిషేక్ అర్ధశతకం నమోదు చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో ఇది మూడో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ. యశస్వి జైస్వాల్ (13 బంతుల్లో), క్రికెఎదురైంది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో దిల్లీ క్యాపిటబౌలింగ్‌లో తీవ్ర ఇబ్బంది పడుతూ.. ఇప్పటి వరకు ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా గెలవని కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు గుడ్‌న్యూస్. ఆ జట్టు యువ పేసర్ మతీశా పతిరన వచ్చేశాడు. గాయం కారణంగా కొన్ని మ్యాచులకు దూరమైన అతడు శనివారం రాత్రి జట్టుతో చేరాడు. టీ20 ప్రపంచ కప్ సమయంలో పతిరన గాయపడ్డాడు. అతడి ఫిట్‌నెస్‌కు సంబంధించి శ్రీలంక క్రికెట్ బోర్డు ఎన్‌వోసీని జారీ చేసింది. ఇవాళ రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడని కేకేఆర్ వర్గాలు తెలిపాయి. గత వేలంలో పతిరనను రూ. 18 కోట్లకు తీసుకున్న సంగతి తెలిసిందే. గత సీజన్ వరకూ చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## ఆయుష్ మాత్రేకు గాయం.. మేనేజ్‌మెంట్ తీరుతో షాక్‌కు గురయ్యా: అశ్విన్



ఇంజూరీ మేనేజ్‌మెంట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఇంకా మెరుగు పడాల్సిన అవసరం ఉందని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. తాజాగా సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో సీఎస్‌కే యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయంతో ఇబ్బంది పడ్డాడు. అంతకుముందే కాలుకు పట్టీ వేసుకుని ఉన్నాడు. తొలుత తిమ్మిర్లు అని అనుకున్నా.. అతడి పరిస్థితిని చూస్తే గాయం కావొచ్చని అశ్విన్ అంచనా వేశాడు. మరోవైపు మైక్ హస్సీ మాత్రం ఆయుష్ గాయం తీవ్రత ఏంటనేది ఇప్పుడే చెప్పలేమన్నాడు. స్కానింగ్ తీసిన తర్వాతనే ఓ నిర్ణయానికి వస్తామని వెల్లడించాడు. అవును 40 పరుగులు వెనకబడ్డాం.. బౌలర్లే గెలిపించారు: ఇషాన్ కిషన్ "ఆయుష్ మాత్రే గాయపడ్డాడు. మళ్లీ తిరిగి వస్తాడని ఆశిస్తున్నా. అయితే, అతడిని చూస్తుంటే.. కొన్ని మ్యాచులకు దూరం అవుతాడని కాస్త భయంగానూ ఉంది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు వచ్చే సమయానికే మోకాలికి పట్టీలు ఉన్నాయి. గత రెండు మూడు మ్యాచుల నుంచి ఇంపాక్ట్ సబ్‌గా బరిలోకి దిగాడు. ఎందుకు అలా వస్తున్నాడు? మంచి ఫీల్డర్ కాదా? అని అభిమానుల్లో ప్రశ్నలు తలెత్తాయి. అతడి గాయం ఆందోళనకరమే. నొప్పిగా ఉన్నప్పుడే మైదానం వీడాల్సింది. కానీ, అతడు మరొక బంతిని ఎదుర్కొని ఔటయ్యాడు. ఫిజియో వచ్చి సపర్యలు చేసినా ఫలితం లేదు. అతడిని రిటైర్డ్ ఔట్‌గా ఎందుకు పంపించలేదో అర్థం కాలేదు. ఆయుష్ మాత్రే ఇప్పుడున్న సీఎస్‌కేలో మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్. అతడిని హ్యాండిల్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నట్లు అనిపిస్తోంది. సీఎస్‌కేలో ఇంజూరీ మేనేజ్‌మెంట్ సరిగా లేదు. గతంలోనూ దీపక్ చాహర్ కూడా ఇలాగే ఇబ్బంది పడ్డాడు. అతడు సీఎస్‌కేకు మూడేళ్లు ఆడాడు. మొత్తం 16 మ్యాచుల్లోనే బరిలోకి దిగాడు. కానీ, ముంబయి తరఫున ఒకే సీజన్‌లో 14 మ్యాచులు ఆడేశాడు. సీజన్ మొదలుకాకముందే ఇంజూరీ మేనేజ్‌మెంట్ యాక్టివ్‌గా ఉండాల్సిన అవసరం ఉంది" అని అశ్విన్ తెలిపాడు.సంజు నాయకత్వం తీసుకొంటాడు.."కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ చాలా ఒత్తిడికి గురవుతున్నాడు. ఇటు వ్యక్తిగత ఆట కూడా బాగోలేదు. నాయకత్వ పటిమ కూడా ప్రభావంతంగా లేదు. దీంతో సంజు శాంసన్ సీఎస్‌కే జట్టు పగ్గాలను తీసుకోవడం ఖాయం. జోతిష్యుడిని కాదు కానీ.. నా అంచనా ప్రకారం ఇది ఎప్పుడైనా జరగొచ్చు. సంజు విషయంలో నేనొక్కటే ఆశిస్తున్నా.. అతడు ఎవరిమాదిరిగానో ప్రయత్నించకూడదు. ఎవరి వారసత్వాన్ని భుజాన వేసుకోవాల్సిన అవసరం లేదు. సంజు శాంసన్ స్వతహాగా పనిచేస్తే చాలు" అని అశ్విన్ విశ్లేషించాడు.

# వుదయం సినిమా

MOVIE TIME!

## 'రేజర్' ఇంటెన్స్ & వైల్డ్ థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్



ఫార్ములా కథలకు దూరంగా, కొత్త ప్రయోగాలతో సినిమాలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన రవి బాబు, తన తాజా చిత్రం 'రేజర్'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సురేష్ బాబు సమర్పణలో సురేష్ ప్రొడక్షన్స్, ఫ్లైయింగ్ ఫ్రాగ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో మేకర్స్ ఈ రోజు థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.కరుణ మాయమైతే మిగిలేది కేవలం ఆగ్రహం మాత్రమే. తనకు కావాల్సిన వారిని కాపాడేందుకు కోపం, క్రోధం, కలహం, విధ్వంసం.. అన్నీ కలిసి 'రేజర్'గా మారుతుందిరచయిత, దర్శకుడిగా రవి బాబు తన ప్రత్యేక స్టయిల్ ని కొనసాగిస్తూ, ఈసారి మరింత అందరికీ చేరువయ్యే కథనంతో ముందుకొచ్చారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం బలంగా ఉంది. చరణ్ మాధవనేని సినిమాటోగ్రఫీ, ఎస్ఎస్ రాజేష్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సతీష్ పొలుజు యాక్షన్ కొరియోగ్రఫీ అన్నీ కలిసి సినిమాకు మరింత బలం చేకూర్చాయి. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.ట్రైలర్ ఆసక్తిని పెంచుతూ 'రేజర్'ను ఒక హైవోల్టేజ్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుందని ప్రామిస్ చేస్తోంది. మే 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రాజేంద్ర ప్రసాద్గారు రిలీజ్ చేసిన ఆగాదం అనుకూలం ట్రైలర్




ఐటీ కంపెనీ లో జాబ్ చేసుకుంటూ సినిమా మీద వున్న ప్యాషన్ తో అందరు కొత్త నటి నటులతో చేసిన ప్రయత్నం ఈ ఆగాదం అనుకూలం మూవీ, ఈ మూవీ ట్రైలర్ ని పద్మ శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారు చూసి మూవీ టీమ్ కి తన శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తు లో మరిన్ని సినిమాలు తీయాలని మూవీ టీమ్ ని అభినందించారు. ఈ మూవీ త్వరలో ప్రముఖ ఓ టి టి అమెజాన్ ప్లాట్ ఫామ్ లో రిలీజ్ కాబోతుంది అని మూవీ టీమ్ తెలిపింది అలాగే తెలుగు ప్రేక్షకులు మా మూవీ ని త్వరలో చూసి మా ప్రయాతన్ని సపోర్ట్ చేయవలిసింది గా కోరారు.

**తారాగణం:**
కియాన్,ప్రవీణ్,వినయ్,తిలక్,సౌందర్య లహరి,మధు వర్షిత,మధు వుడుగు,గణేష్ యాదవ్,గణేష్ తోట ,సంజీవ్,మనోభిరామ్,అభి వర్ధన్,ఉదయ్ క్రోవ్విడి,వల్లభ నీల కాంత్,గొడ్డెన్ల వినయ్,రాజు,రాథోడ్ ,దేవరుషి కొత్వాల్,అజయ్,వెంకట్

**టెక్నిసియన్స్ :**
అసిస్టెంట్ డైరెక్టర్ సోహన్
అసిస్టెంట్ డైరెక్టర్ దేవరుషి కొత్వాల్DOP అబ్బూరి ఆదర్శ్
కలర్ గ్రేడింగ్ మిథున్ కుమార్ జానాటైటిల్ డిజైన్ లక్ష్మణ్ రాజ్
ఎడిటింగ్ కెసి (కాశియా చారి)
సంగీత దర్శకుడు జగదీష్
SFX వినీత్కథ విష్ణు తేజ సల్లా
దర్శకులు విష్ణు తేజ సల్లా, సంజీవ్ ధరణిసమర్పణ :ఈస్ట్ వెస్ట్ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ :సావి ప్రొడక్షన్స్

## "I Am Game" షూటింగ్ పూర్తి- 2026 ఆగస్టులో రిలీజ్

## దుల్కర్ సల్మాన్ పాన్ ఇండియా మూవీ




దుల్కర్ సల్మాన్ "I Am Game" చిత్ర షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రం షూటింగ్ 11 నెలల పాటు, సుమారు 156 రోజుల పాటు సాగింది. దక్షిణ భారతదేశంలోని 100కి పైగా ప్రదేశాలలో చిత్రీకరించారు. నహాస్ హిదాయత్ దర్శకత్వం వహించిన ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్, ఆగస్టు 2026లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావడానికి సిద్ధంగా ఉంది."I Am Game" చిత్రం దుల్కర్ సల్మాన్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. గత ఏడాది "Lokah" సాధించిన భారీ విజయం తర్వాత, Wayfarer Films సంస్థ నుండి వస్తున్న మరో ప్రతిష్ఠాత్మక చిత్రంగా ఇది నిలుస్తుంది. Wayfarer Films బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్ర కథను షాబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ సంయుక్తంగా రచించారు.

ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్, స్టైలిష్ మరియు 'మాస్' అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రం "RDX" తర్వాత నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ చిత్రంగా నిలుస్తుంది.ఈ చిత్రం మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషలలో 'పాన్‌ఇండియా' స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.ప్రొడక్షన్ డిజైనర్: అజయన్ చలిసేరి,
మేకప్: రోనెక్స్ జేవియర్,
కాస్ట్యూమ్: మషార్ హంస,
ప్రొడక్షన్ కంట్రోలర్: దీపక్ పరమేశ్వరన్,
అసోసియేట్ డైరెక్టర్: రోహిత్ చంద్రశేఖర్,
సాహిత్యం: మను మంజిత్, వినాయక్ శశికుమార్,
VFX: తౌఫీక్ (ఎగ్ వైట్),
పోస్టర్ డిజైన్: టెన్ పాయింట్,
సౌండ్ డిజైన్: సింక్ సినిమా,
సౌండ్ మిక్స్: కన్నన్ గణపతి,
స్టిల్స్: SBK,
మార్కెటింగ్ హెడ్: విజిత్ విశ్వనాథన్.

## 'జింగాలా' సాంగ్ రిలీజ్



తరుణ్ భాస్కర్ ' గాయపడ్డ సింహం'నుంచి ఎలక్ట్రిఫైయింగ్ వైబ్ 'జింగాలా' సాంగ్ రిలీజ్

తాజాగా మేకర్స్ జింగాలా సాంగ్ రిలీజ్ చేశారు. గాయపడ్డ సింహం (తరుణ్ భాస్కర్ ) మనసులో దాగి ఉన్న బాధను, ఆవేశాన్ని, తిరిగి లేచే శక్తిని అద్భుతంగా ఆవిష్కరించే పాట 'జింగాలా'.

గాయపడ్డ సింహం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: తరుణ్ భాస్కర్, ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి, విష్ణు ఓయి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, తదితరులు

**సాంకేతిక సిబ్బంది:**
రచన, దర్శకత్వం: కాశ్యప్ శ్రీనివాస్
సమర్పణ: పవన్ సాదినేని
నిర్మాతలు: కళ్యాణ చక్రవర్తి మంతిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్
బ్యానర్లు: సప్తస్వ మీడియా వర్క్స్, POV స్టోరీస్, జీ స్టూడియోస్
DoP: విద్యా సాగర్ చింత
సంగీతం: స్వీకర్ అగస్తీ
ఎడిటర్: విప్లవ్ నిషాదం
ప్రొడక్షన్ డిజైనర్: చంద్రిక గొర్రెపాటి
కథ: సూర్య ప్రకాష్ జోస్యుల
కాస్ట్యూమ్ డిజైనర్: అపూర్వ రెడ్డి
క్రియేటివ్ ప్రొడ్యూసర్: శ్రీని జోస్యుల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పెన్మత్స అజయ్ వర్మ
డిజిటల్ మీడియా: హ్యాష్‌ట్యాగ్ మీడియా
సౌండ్ డిజైన్: సింక్ సినిమాస్
Vfx & టైటిల్ యానిమేషన్: ఎగ్ వైట్
పబ్లిసిటీ డిజైన్: ఎల్లోటూత్స్

## ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'మహావతార్ పరశురామ్' అనౌన్స్ చేసిన హోంబలే ఫిల్మ్స్ - గూస్‌బంప్స్



భారతదేశంలోని ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన హోంబలే ఫిల్మ్స్, 'రాజకుమార', 'కేజీఎఫ్', 'కాంతారా', 'సలార్', ఇటీవల వచ్చిన 'మహావతార్ నరసింహ' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో సినిమా స్థాయి, స్టోరీ టెల్లింగ్ ని రీడిఫైన్ చేసింది. అదే లెగసీని కంటిన్యూ చేస్తూ ఇప్పుడు మరో శక్తివంతమైన అధ్యాయంగా 'మహావతార్ పరశురామ్'ను తీసుకువస్తోంది.

భక్తి, యాక్షన్‌తో ఆకట్టుకున్న 'మహావతార్' విజయానంతరం, ఈ కొత్త భాగంతో నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది.

పరశురామ జయంతి సందర్భంగా విడుదలైన అనౌన్స్‌మెంట్, 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో, క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం, పరశురాముడి శక్తివంతమైన వ్యక్తిత్వాన్ని మరింత లోతుగా ఆవిష్కరించనుంది. పురాణ గాథలతో పాటు ఆధునిక విజువల్ టెక్నాలజీని కలిపి ఒక కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోంది.

టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. పరశురాముడి ముఖాన్ని చూపించకుండా, ఆయన చేతిలో రక్తంతో తడిసిన పరశును (గొడ్డలి) యుద్ధభూమి మధ్యలో చూపించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. పడిపోయిన యోధులు, ధూళితో నిండిన వాతావరణం, దూరంలో కనిపించే యుద్ధ దృశ్యాలు.. భారీ విధ్వంసం, డివైన్ జస్టిస్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. 'When Dharma Falls, the Parshu Rises,“ ట్యాగ్‌లైన్ ఈ చిత్ర సారాంశాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది.

గ్లింప్స్ కూడా అంచనాలను మరింత పెంచుతోంది. విజువల్స్ అద్భుతంగా ఉంది. సామ్ సిఎస్ అందించిన పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విజువల్స్ ను మరింత ఎలివేట్ చేసింది. భారీ యానిమేటెడ్ స్పెక్టాకిల్‌గా రూపొందుతున్న ఈ చిత్రం, ఆధునిక టెక్నాలజీతో భారతీయ సంస్కృతి, పురాణాలను మిళితం చేస్తూ గొప్ప విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతుంది. విష్ణువు అవతారాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కథ మోడ్రన్ విజువల్ వండర్ గా అలరించబోతుంది.

2027లో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న 'మహావతార్ పరశురామ్', ఈ ఫ్రాంచైజ్‌ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లనుంది. విజువల్ గా ఎమోషన్స్ పరంగా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది.

## 'సుర సుర' సాంగ్ రిలీజ్



విరాట్ కర్ణా, అభిషేక్ నామా, నిక్ స్టూడియోస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'నాగబంధం' నుంచి విజువల్ స్పెక్టకిల్ గ్రాండ్ వెడ్డింగ్ సెలబ్రేషన్ సాంగ్ అభిషేక్ నామా దర్శకత్వంలో, విరాట్ కర్ణా నటించిన 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' చిత్రం జూలై 3న థియేటర్లలో ఘనంగా విడుదల కాబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ప్రతీ అప్‌డేట్‌తో ఈ చిత్రంపై బజ్ నెక్స్ట్ లెవల్ కి చేరుతోంది. ఈ సినిమా సెకండ్ సింగిల్ 'సుర సుర' రిలీజ్ తో ఎక్సయిట్మెంట్ మరింత పెరిగింది.

'సుర సుర' సంప్రదాయ పెళ్లి వేడుకల ఆనందాన్ని ప్రజెంట్ చేసే ఒక ఫుల్‌ఫ్లెడ్జ్ సెలబ్రేషన్ సాంగ్‌గా అలరించింది. ఈ పాట అదిరిపోయే బీట్‌తో పాటు కలర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. భారీ స్థాయిలో చిత్రీకరించిన ఈ పాట, చిత్రంలోని సాంస్కృతిక నేపథ్యాన్ని, వైభవాన్ని ప్రజెంట్ చేస్తోంది. జునైద్ కుమార్, అభే అందించిన సంగీతం ట్రైబల్ సౌండ్స్, ఫోక్ ఎలిమెంట్స్‌ను పవర్ ఫుల్ ఆర్కెస్ట్రేషన్‌తో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ పాటలోని రిథమ్ సినిమాటిక్ గ్రాండియర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తోంది. అనురాగ్ కులకర్ణి, కాలభైరవ, మంగ్లీ, సాహితి చాగంటి, కనకవ్వ, నల్గొండ గద్దర్ వంటి గాయకులు తమ తమ ప్రత్యేక వోకల్స్ పాటకు మరింత ఎనర్జీ అందించారు. ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో వస్తున్న 'నాగబంధం' పౌరాణికం, చరిత్ర, యాక్షన్ అంశాల కలయికగా రూపొందుతోంది. 'నమో రే' పాట విజయానంతరం 'సుర సుర' పాట మరింత అంచనాలు పెంచింది. గ్రాండ్ విజువల్స్, ఎనర్జీతో నిండిన పెర్ఫార్మెన్స్, సెలబ్రేషన్ మూడ్‌తో 'సుర సుర' పాట సినిమా ఆల్బమ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, ప్రేక్షకులకు థియేటర్‌లో ఒక గ్రాండ్ ఎక్స్ పీరియన్స్ అందించేందుకు వేదిక సిద్ధం చేసింది. 'నాగబంధం' ఒక విజువల్ రిచ్, కల్చరల్ స్పెక్టకిల్‌గా రూపుదిద్దుకుంటోంది.

## నూతన చిత్రం 'రెటీనా' ప్రారంభం



అల్లం రాజు దర్శకత్వంలో మనీష్, సోనియా నాయుడు, ప్రీతీ హెస్సోనా హీరో హీరోయిన్లుగా పార్వతి సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1 చిత్రం ఆదివారం రామానాయుడు స్టూడియోలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవంలో ప్రముఖ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మూహూర్తం షాట్ పై క్లాప్ నివ్వగా, 'రజాకార్' దర్శకుడు యాట సత్యనారాయణ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సినిమా కథ నేను విన్నాను. చాలా బావుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ సినిమా కథతో ప్రయాణం చేస్తారు. సినిమా దర్శకుడు అల్లం రాజుఎంతో చక్కగా ఈ సినిమాని తెరకెక్కిస్తాడన్న నమ్మకం నాకుంది'' అన్నారు. దర్శకుడు అల్లం రాజు మాట్లాడుతూ.. '' రెటీనా చిత్ర ప్రారంభోత్సవానికి హాజరైన సినీ ప్రముఖులందరికీ కృతజ్ఞతలు. హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది. అలాంటి సక్సెస్ రావాలంటే సినిమా అన్ని వర్గాల వారికి నచ్చేలా ఉండాలి. మా పార్వతి సినిమాస్ ప్రొడక్షన్ నెం.1గా ప్రేక్షకుల ముందుకొచ్చే ఈ నూతన చిత్రం 'రెటీనా' అందరూ మెచ్చేలానే ఉంటుంది. ప్రతీ ఒక్కరికీ సంతృప్తిని కలిగించేలా ఈ సినిమాను తెరకెక్కిస్తాం. 'రెటీనా' అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యం. ప్రేక్షకులకు రియల్ అనుభూతి ఇవ్వాలని సినిమాని అందంగా రూపొందిస్తాం. టెక్నికల్ బ్రిలియన్స్ తో పాటు భావోద్వేగాలు, సహజమైన పరిస్థితులు అన్నీ ఈ సినిమాలో మిళితమై ఉంటాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో సినిమాను రూపొందిస్తాం'' అని అన్నారు. 'కమిటీ కుర్రోళ్ళు'ఫేమ్ యశ్వంత్ పెండ్యాల మాట్లాడుతూ.. యువతరం అందరికీ నచ్చే కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రతీ యువకుడు తనని తానూ ఈ చిత్రంలో చూసుకుంటాడు . అన్ని వర్గాల వారు కనెక్టయ్యే కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది అన్నారు. యోగికత్రి, సతీష్, పూజితా, విజయలక్ష్మి, కె.వి.ఎల్. నరసింహారావు(హై కోర్ట్ అడ్వకేట్ ) తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : పి. కె. రవికుమార్, డైరక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : రవి.కె.రెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్: రాకేష్, ప్రొడక్షన్ డిజైనర్ : ఏ.వాసు, పి.ఆర్.ఓ : బాబు నాయక్.

## "రేలంగి అవార్డు" గెలుచుకున్న నటుడు బాబు మోహన్ గారు

**బాబు మోహన్ గారికి "రేలంగి అవార్డు" వచ్చిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు రావాలి : సినీ ప్రముఖులు**



తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నటుడు, మాజీ మంత్రి, విశ్వ నట సామ్రాట్ డాక్టర్ బాబు మోహన్ గారికి తెలుగు ఫిలిం టెలివిజన్ వెల్ఫేర్ ఫార్మ్ & భారత్ కల్చరల్ అకాడమీ వారిచే ప్రఖ్యాత రేలంగి అవార్డు వచ్చిన సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది. సుమారు 2000 చిత్రాలలో నటించి ఆయనకు ఉన్న సామాజిక స్పృహతో రాజకీయాలలో అడుగు పెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా కేబినెట్ లో సేవలు అందించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు, శ్రీ నాగ బాల సురేష్, హీరో రాంకీ, నటుడు 30 ఇయర్స్ పృథ్వి రాజ్, సినీ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాగ బాల సురేష్ గారు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేడు మన అందరి వ్యక్తి, మంచి వ్యక్తిత్వం, గొప్ప గుణం గల బాబు మోహన్ గారు ఇప్పటికి తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టి 41 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. 2000కు పైగా సినిమాలలో నటించిన ఆయనకు రేలంగి అవార్డు రావడం చాలా సంతోషించదగిన విషయం. ఆయన నటనా రంగంలో, రాజకీయ రంగంలో ఇప్పటికీ ఎన్నో చూసేసారు. ఆయన మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాను" అన్నారు.

తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ... "నాకు ధర్మయుద్ధం చిత్ర సమయంలో పరిచయం అయిన బాబు మోహన్ గారు ఆ తర్వాత ఎంత ఎత్తుకు ఎదిగినా, మంత్రిగా పని చేసినా అదే సామాన్య వ్యక్తిత్వంతో ఉన్న వ్యతి. సాధారణంగా రామారావు గారితో కలిసి నటించడమే ఎంతో మందికి కలగా ఉండేది కాని ఆయతో కలిసి కేబినెట్ లో మంత్రిగా లంచాన్ని అరిగట్టే విధంగా పని చేసే అదృష్టం ఆయనకే కలిగింది. కేలవం సేవ మాత్రమే చేసే గొప్ప వ్యక్తిత్వంతో ఆయన రాజకీయాలలో మంచి సేవ చేశారు. మానసిక పరిస్థితుల వల్ల కడిసిపోయిన వారు ఒక డాక్టర్ లా ఆయన హాస్యాన్ని చూసేవారు. అంతటి గొప్ప వ్యక్తి మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరుకుంటున్నాను" అన్నారు. 2000 పైగా సినిమాలలో నటించినా ఆయనకు మరిన్ని అవార్డులు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు. బాబు మోహన్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చేసిన ముఖ్య వ్యక్తులకు, మీడియా మిత్రులకు అందరికీ నా నమస్కారం. ప్రజాస్వామ్యం పుట్టిన తరువాత లేబర్ యాజమాన్య మంత్రిగా చాలా అరుదుగా చేశారు. అటువంటి మంత్రిగా చేయడం నాకు చాలా గర్వంగా ఉంది. నేను మొత్తం ఆ వ్యవస్థ అంతా కాపాడుకోవాలి, చాలా కఠినంగా పని చేసేవాడిని. అప్పటికే రెవెన్యూ డిపార్ట్మెంట్ లో పని చేయడం వల్ల నాకు సులభం అయిపోయేది. నాకు ఎందుకో తొలిసారి ఛాంబర్ లో ఒక ప్రెస్ మీట్ పెట్టి అందరికీ ధన్యవాదాలు తెలియచేయాలి అనిపించింది. నాటి మాయాబజార్ చిత్రంలో రేలంగి గారి పాత్ర వేయడం చాలా అద్భుతంగా అనిపించింది. నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా అనిపించింది. ఇప్పుడు కూడా కొన్ని సినిమాలలో నటిస్తున్నాను. ఆ చిత్రాలలో నా పాత్రలు ఎంతో అద్భుతంగా ఉండబోతున్నాయి. నా తొలి చిత్రాలలో నా నటన చూసి అందరూ నన్ను మరింత ప్రోత్సహించారు. నాకు వివిధ చిత్రాలలో వివిధ పాత్రలు ఇచ్చి, నన్ను నా దర్శకులు మంచి నటుడుని చేశారు. ఎంతో మందికి సేవలు చేశాను, చదివించాను, పెళ్ళిళ్ళు చేశాను. రాజకీయాలకు దూరం అయిన తర్వాత ఒక ట్రస్ట్ పెట్టి, సేవా కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టాను. ఇలా చేస్తున్నందుకు, మీ అందరితో కలిసి ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు రేలంగి అవార్డు వచ్చిన సందర్భంగా రేలంగి గారి ఇంటి వద్ద బాణసంచాలు పేలాయి అనే విషయం తెలిసిన సంతోషం. నాకు ఇప్పటికే ఎన్నో అవార్డులు వచ్చాయి, అంతకంటే ప్రజల ఆశీస్సులే నాకు గొప్ప దీవెనగా తీసుకుంటాను. ఇక పద్మ అవార్డు వస్తే సంతోషం, రాకపోయినా పర్వాలేదు" అన్నారు.

అయితే 2000 చిత్రాలకు పైగా నటించిన వ్యక్తికి మన తెలుగు రాష్ట్రాల తరపున పద్మశ్రీ అవార్డు ఇప్పటి వరకు ఎందుకు రాలేదు అని ప్రశ్నిస్తూ రానున్న అవార్డు సమయంలో ప్రభుత్వాలు, సంస్థలు డిమాండ్ చేయవలసిందిగా మనం కోరుకుందాం అంటూ ప్రముఖులు ముగించారు.

## అక్షరాలకు ఆత్మ నింపిన కళాకారుడు

**వివ రెడ్డి కి చార్లీ చాప్లిన్ అవార్డు**



హైదరాబాద్: సినిమా తెరపై కనిపించే ప్రతి అక్షరానికి ఒక జీవం ఉంటే, ఆ జీవానికి రూపం ఇచ్చే కళాకారుడు వివ రెడ్డి (విష్ణువర్ధన్ రెడ్డి మావూరపు). అక్షరాలను అలంకరించే చేతి గీతల్లో భావాలను పలికించగల అరుదైన సృజనాత్మకతకు ప్రతీకగా నిలిచిన ఆయనకు, ప్రపంచ హాస్య చక్రవర్తి చార్లీ చాప్లిన్ 137వ జయంతి సందర్భంగా ప్రతిష్ఠాత్మక చార్లీ చాప్లిన్ అవార్డు లభించింది. రవీంద్రభారతీ వేదికగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో, తెలంగాణ శాసనమండలి ఉపాధ్యక్షులు డా. బండ ప్రకాష్, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శివా రెడ్డి చేతుల మీదుగా ఈ గౌరవం వివ రెడ్డి కి అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా సాగుతున్న సృజనాత్మక ప్రయాణంలో అక్షరాలకు అందం, సినిమాకు ఆత్మ, ప్రేక్షకుడికి అనుభూతి ఇచ్చిన కళాకారుడిగా వివ రెడ్డి నిలిచారని కొనియాడారు. ప్రపంచ హాస్య చక్రవర్తి చార్లీ చాప్లిన్ జయంతి సందర్భంగా అందుకున్న ఈ గౌరవం, తెలుగు సినీ అక్షర రూపకల్పన కళకు లభించిన గుర్తింపుగా నిలిచిందని అన్నారు. వివ రెడ్డి కళా కాంతి మరింత విస్తరించి, ఆయన సృజనాత్మక ప్రయాణం కొత్త శిఖరాలను అధిరోహించాలని రోజా క్రియేషన్స్ నిర్వహాకులు ఆకాంక్షించారు. వివ రెడ్డి చేతుల్లో పుట్టిన ప్రతి అక్షరం ఒక కథ. ప్రతి సినిమా ప్రేక్షకుడి మనసును తాకే తొలి అనుభూతి.

**నాలుగు రంగాల్లో ప్రతిభా వైవిధ్యం**

చిత్రలేఖనం, లోగో రూపకల్పన, పబ్లిసిటీ రూపకల్పన, నటన.. ఈ నాలుగు రంగాల్లోనూ ఆయన చూపిన ప్రతిభ కళా వైవిధ్యానికి ప్రతీకగా నిలిచింది. ఫైన్ ఆర్ట్స్ విద్యతో పదును పెట్టుకున్న నైపుణ్యం, కృషి, పట్టుదలతో అవకాశాలను ఆహ్వానించుకుని ఆయన సాగించిన ప్రయాణం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.